# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
# OFFICIAL REPORT

Twentyeighth Day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 9th March, 1976.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### RAIDS ON IRON AND STEEL COMPANIES IN TWIN CITIES DURING THE MONTH OF APRIL 1975.

406—

*7056 Q.—Smt J. Eshwari Bai (Yellareddy) :—Will the Chief Minister be pleased to state:

(a) whether there were raids on certain Iron and Steel Companies in twin cities during the Month of April, 1975 and whether the President of the Iron and Steel Merchants' Association was arrested; and

(b) if so, what were the reasons?

The Chief Minister(Sri J. Vengala Rao):—(a) Certain raids were conducted in October 1974 but not in Aril 1975. The President of the Iron and Steel Merchants' Association was arrested on 23-4-1975 along with his two sons and four other Steel Traders of Hyderabad and Secunderabad.

(b) The evidence collected disclosed that the President of the Iron Steel Merchants' Association, his sons and others owners of:—(1) Iron Depot, Ranigunj, Secunderabad. (2) Bharat Steel Industries, Moulali, Secunderabad. (3) Nava Bharat Steel Co., Moulali, Secunderabad; (4) Chandrakanth Rathilal, Iron Depot, Secunderabad purchased about Rs. four lakhs worth of Iron and Steel meant for the Singareni Collieries Company Limited through the proprietor and Clerks of M/s Chennupathi Transport Company, Siddiambar Bazar, Hyderabad, during the years 1972, 1973 and 1974.

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు—2) :— ప్రెసిడెంటును అరెస్టు చేశామన్నారు. వారందరి మీదా కేసెసు పెట్టారా? పెడితే ఏ దశలో వుంది? వాటిలో ఏమైనా కన్విక్షన్స్ అయ్యాయా?

Sri J. Vengal Rao :—The charge sheet was submitted in the 3rd Metropolitan Magistrate's Court on 20-9-1975. The Magistrate examined and committed both the cases to Chief Metropolitan Magistrate on 3-3-1976 and both the cases are posted on 17-3-1976 for further proceedings.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—పట్టుకున్నవారిలో ఎంతమంది మీద కేసులు పెట్టారు? కన్సర్న్డు ఆఫీసర్స్ కుమ్మక్కుతో చేయడం జరిగింది. ఆ ఆఫీసర్సుపై చర్య తీసుకున్నారా?

శ్రీ జె. వెంగళరావు :— 7 మంది మీద కేసు పెట్టారు. ఆఫీసర్సు మీద ఏమి చర్య తీసుకున్నారో తెలుసుకోవాలి. వారి కుమ్మక్కు వుండి తీరాలి. వారి మీద యాక్షన్ తీసుకోవాలి. ఏమి చర్య తీసుకున్నారో ఇక్కడ ఇన్ఫర్మేషన్ లేదు. అది ఎగ్జామిన్ చేయిస్తాను.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— స్టాక్సు పెట్టుకోవడం, బ్లాక్ మార్కెట్ లో అమ్ముకోవడం, ఏవో పట్టుకోవడం, కేసులు పెట్టడం, అవేవి కాకుండా ఇటువంటి విషయాల్లో గట్టిగా శిక్షిస్తారా?

శ్రీ జె. వెంగళరావు :— ఎవరూ ఫిర్యాదు చేయకుండానే పోలీసులు సర్ప్రైజ్ రెయిడ్ చేసి పట్టుకున్నారు. ఛార్జిషీటు ఫైల్ అయింది. కోర్టులో కేసు నడుస్తున్నది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— ఆ సంస్థ తాలూకా అధికారులను అరెస్టు చేశారా? అరెస్టు చేసినవారిలో ప్యూన్స్, గుమాస్తాలు వున్నారా లేక యజమానులను కూడా అరెస్టు చేశారా?

శ్రీ జె. వెంగళరావు :— యజమానులను అరెస్టు చేశాము. గుమాస్తాలను అరెస్టు చేయలేదు. సింగరేణి కాలరీసుకు వెళ్ళే ఐరన్ అండ్ స్టీల్ ఇది. బెల్లంపల్లి, కొత్తగూడెం, రామగుండం వెళ్ళి, అక్కడ లోడ్ చేసి, అక్కడకు వెళ్ళకుండా వెళ్ళినట్లు వ్రాసుకున్నట్లు కన్పిస్తున్నది. ఇందులో సింగరేణి ఆఫీసర్స్ బాధ్యత వున్నట్లు కన్పిస్తున్నది. వారిమీద యాక్షన్ తీసుకోవలసి వస్తుంది. కాని తీసుకున్నట్లు ఇన్ఫర్మేషన్ లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :— బెల్లంపల్లి, రామగుండం వెళ్ళవలసింది వెళ్ళకుండా, మధ్యలోనే బ్లాక్ మార్కెట్ లో అమ్ముకోవడం జరిగింది. ఇందులో చాలా కుంభకోణం వుంది. ముఖ్యమంత్రిగారు కన్సర్న్డు ఆఫీసర్స్ మీద చర్య తీసుకోవటానికి క్రైమ్ శిక్ష చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :— ఈ రిపోర్టులో వ్రాయలేదు. కాని ఆఫీసర్ల కుమ్మక్కు లేకుండా జరిగి వుండదు. ఆ సంబంధిత ఆఫీసర్లకు సంబంధం వుండి తీరాలి. 3 సంవత్సరాల స్టేట్ లాకలోకే ఎకౌంట్ ఎలా వ్రాసుకుని వుంటారు. తప్పక యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ అనంత వెంకటరెడ్డి (ఇబ్రహీం పట్టణం) :— ఏ ఏ సెక్షన్స్ పై ఛార్జిషీటు పెట్టారు ?

Sri J. Vengal Rao :— 120 (b) and 408 sections of I. P. C.

### ARREST OF S.I. OF POLICE IN BODHAN TOWN

407—

*6865 Q.—Sri M. Narayan Reddy (Bhodan) :—Will the Chief Minister be pleased to state :

(a) whether any Sub-Inspector of Police in Bodhan town, Nizamabad district has been caught red-handed by ACB few months ago and the circumstances under which he was arrested ; and

(b) the nature of action taken against him?

Sri J. Vengala Rao:—(a) and (b) : Yes, Sir.

It is not in the public interest to disclose any details, as the matter is under investigation.

Sri M. Narayan Reddy :—What is the nature of action taken against him.

Mr. Speaker :—It is still under investigation. It is not in the public interest to disclose any details.

శ్రీ జె. వెంగళరావు :— పేరు చెప్పలేను కాని ప్రాసిక్యూట్ చేయాలని చెప్పాను. ప్రాసిక్యూట్ చేస్తున్నారు.

### Diversion of Waters of Tungabhadra High Level Canal Into Zurreru Project

408—

*6430 Q.-Sri Gamago (Koilkuntla):—Will the Chief Minister be pleased to state :

(a) whether the Government had received any representation requesting to divert the waters of Tungabhadra High Level Canal into the Zurreru Project in Banganapalli taluk via Gooty and Pyapali, for irrigating the lands in Meerapuram village;

(b) if so, whether any steps have been taken to investigate into its feasibility?

The Minister for Medium Irrigation (Sri V. Krishna Murthi Naidu) :—(a) Yes Sir.

(b) There is no surplus water under T.B.P.H.L.C. for diversion to Zurreru Project.

శ్రీ గామాగో :— ఇది ప్రికేరియస్ పొజిషన్. ఆ ప్రాంతం అనంతపురం కె. సి. కెనాల్, లాంటి ఫస్టుక్లాస్ సోర్స్ మారిపోయి బెడ్‌మెంట్ టాక్సు పెడుతూ వేస్తున్నారు. ఇది డైవర్టు చేస్తేనే ప్రికేరియస్ పొజిషన్ అధిగమించటానికి వీలవుతుంది. ఒండు సార్లు, పిటి పారుదల లేకపోయినా భూములు కాబట్టి ఈ రెండు గ్రామాలకు తుంగభద్ర హై లెవెల్ కెనాల్‌ను డైవర్టు చేయటానికి పూనుకుంటారా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— దాని క్రింద వున్న ఆయకట్టు ఫస్టు క్రాప్‌కు 18,000 ఎకరాలు. సెకండ్ క్రాప్‌కు 500 ఎకరాలు. 100 మైళ్ళ పైన నుండి తీసుకుంటే కాస్టు రూ. 1.2 కోట్లు అవుతుంది.

In view of the high cost, it is not possible to take up the scheme.

Procurement Price of Paddy in 1975-76

409—

*7640 Q.—Sri Nissankararao Venkataratnam :—Will the Chief Minister be pleased to state:

8-40 a. m. (a) whether the prices of paddy in the open market have fallen below the procurement price in 1975-76:

(b) if so, the reasons therefor: and

(c) the number of centres opened to purchase paddy at procurement rate and the quantum procured so far in 1975-76?

The Minister for Municipal Administration (Sri Ch. Subba Rayudu) —(a) No, Sir.

(b) Does not arise.

c) The Food Corporation of India has opened 156 purchase Centres in addition to 61 Permanent godowns which have also been declared as purchase centres.

The paddy offered by the cultivators at these centres is 5,173 tonnes.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— 1975-76 లో బహిరంగ మార్కెటులో వరి ధాన్యపు సేకరణ ధర తగ్గిందా అని అడిగితే నో అని సమాధానం చెప్పారు. ఇది అందరకు తెలిసిన సంగతే. మార్కెటు ధర పడిపోవడం, దాని మీద ఆందోళన జరగడం ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా కేంద్రాలు పెట్టి పర్చేజ్ చేస్తామని హామీ ఇవ్వడం, ధర తగ్గిందనే హామీ కూడా ఇచ్చారు. ఇప్పుడు మంత్రిగారు నో అని సమాధానం ఇచ్చారు.

శ్రీ జె. వెంగళరావు :— ధర అంటే క్రిందటి ఓపెన్ మార్కెట్ రేట్ కంటే తగ్గింది. అంతేకాని గవర్నమెంటు సపోర్టింగ్ ప్రైయిస్ కంటే తగ్గలేదు.

శ్రీ తుమ్మలపూడి ప్రభాకరరావు :— గవర్నమెంటు సపోర్టింగ్ ప్రైయిస్ కంటే తగ్గలేదని చెప్పడంలో సెల్ఫ్ కాంట్రడిక్టరిగా వుంది? మేమంతా వచ్చి గోల పెడుతుంటేనే డిపోలు పెడతామని చెప్పారు. రేపు రాబోయే రబీ క్రాప్ విషయంలో ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? వెస్టుగోదావరి జిల్లాలోని నర్సాపురంలో ధాన్యం 43 రూపాయలకు కొంటున్నారు. రైతులు ఆందోళన చెందుతున్నారు.

శ్రీ జె. వెంగళరావు :— ఎంత పండితే అంత కొనటానికి సిద్ధంగా వున్నాము. నేను నర్సాపురం, భీమవరం తాలూకాలు వెళ్ళి చూశాను, ఇంకా అక్కడ కోతలు కాలేదు. ఒక వెరైటి మాత్రమే వచ్చింది. ఈ నెలాఖరుకు కోతలు అవుతాయి. భీమవరం వెళ్ళినప్పుడు కలెక్టరుతో మాట్లాడాను. ఫుడ్ కార్పొరేషన్ రీజనల్ మేనేజింగ్ డైరక్టరును, కమీషనర్‌ను పంపించాము. ఎక్కడ ఎంత పండితే అంతా కొనటానికి సిద్ధంగా వున్నాము.

శ్రీ ఎన్. పి. నాగిరెడ్డి (మైదుకూరు) :— ఫుడ్ కార్పొరేషన్ తరపున ఏజెంట్లను పెట్టారు. వాళ్ళ ధరలు బాగా తగ్గడం వల్ల గింజలు బాగాలేవని బస్తాకు

5, 6 రూపాయలు తగ్గించి ఇస్తున్నారు. కంట్రోలు రేటుకు ధరలు తగ్గకుండా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ సి.హెచ్. సుబ్బారాయుడు :— ప్రొక్యూర్ చేసేటప్పుడు స్పెసిఫికేషన్స్ వున్నాయి. వాటికి భిన్నంగా వుంటే ఆ క్వాలిటికి కట్ ఇంపోజ్ చేసే విధానం వుంది. అది మన రాష్ట్రంలోనేకాదు, దేశం మొత్తంమీద వుంది. కాకపోతే స్థానికంగా అఫిషియల్స్ మిస్‌బిహేవ్ చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాము.

శ్రీ వంకా సత్యనారాయణ :— రైతులు పండించిన దానిని తక్కువ రేటుకు ప్రభుత్వం పెట్టిన సెంటర్సులో కొంటున్నారని, మిల్లర్స్‌కొనటానికి రిఫ్యూజు చేస్తున్నారని రైతులు వచ్చి మంత్రిగారికి చెప్పుకున్నారు. పండితవిల్లి అనే గ్రామంలో తెల్ల హంస పండింది. ఈ నెలాఖరుకు పూర్తిగా మార్కెటులోకి వస్తుంది. పెనుగొండ, పాలకొల్లులలో 42 రూపాయలు అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా కొన్ని సెంటర్స్ పెట్టి కనీసం సపోర్టింగ్ ప్రైయిస్‌కు అయినా ఈ సూపర్‌ఫైన్ రైస్ కొనడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ జె. వెంగళరావు :— సపోర్టింగ్ ప్రయిస్ ఇచ్చి కొనవలసిందని ఇవాళే చెబుతాను.

శ్రీ సి. వి. కె. రావు :— ధరలు పెరగడం, తరగడం అనేది ఎందుకు జరుగుతున్నది ? ప్రజల జీవితం సుఖంగా గడవటానికి అందుబాటులో ధరలు వుంచటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

శ్రీ జె. వెంగళరావు :— ధరలు పెరగడం, తరగడం సహజం,

Sri M. Narayana Reddy :— In Nizamabad district paddy procured by I. C. M. S. and D. C. M. S. was not paid for the last 3 months. More than Rs 20. lakhs have to be paid to producers who have given their levy during the last 3 months. What action has been taken to make the payment ?

శ్రీ జె. వెంగళరావు :— స్టేట్ మార్కెటింగ్ ఫెడరేషన్‌కు డబ్బు కావాలంటే గవర్నమెంటు గ్యారంటీ ఇచ్చింది, డబ్బు రిలీజు అయింది. ఆలస్యం కాకుండా పేమెంట్ అవుతుంది.

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :—ధాన్యం కొనుగోలు ఏజంట్స్‌గా మిల్లర్స్‌ను పెట్టడం వల్ల నాణ్యత వున్నప్పటికీ 4, 5 రూపాయలు తగ్గించి కొంటున్నారు. కాబట్టి మిల్లర్స్‌ను పెట్టకుండా నేరుగా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు కొనటానికి వారిమనుష్యులనే ఏర్పాటుచేయటానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ జె. వెంగళరావు:—అందులో మాత్రం అంతా మంచివారు వున్నారా ? వారు కూడా అదే బాపతు.

శ్రీ బి. రామశర్మ :— అది గవర్నమెంటు సంస్థ కదా.

శ్రీ జె. వెంగళరావు :— వారు మనుష్యులే. ఎక్కడకు పోయినా ఒకటే మనుష్యులు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఈ సంవత్సరం 61 సెంటర్స్ పెట్టబోతున్నామన్నారు. ధాన్యం మార్కెటులోకి రాబోతున్నది. రైతులకు అందుబాటులో

వుండేటట్లు సెంటర్స్ పెట్టబోతున్నారా, ఈ సెంటర్స్ సంఖ్య ఇంకా పెంచ-బోతున్నారా ?

శ్రీ జె. వెంగళరావు :— ఎన్ని అవసరం అయితే అన్ని పెడతాము. ఎక్కువ పెట్టవలసిన అవసరం వెస్ట్, ఈస్ట్ గోదావరి జిల్లాలలో వుంది. గుంటూరుకు తక్కువగా వుంది. నిన్ననే గుంటూరు కలెక్టరుతో మాటాడాను. గుంటూరులో మార్కెటు రేటుకన్నా 4 రూపాయలు ఎక్కువగా వుంది. గుంటూరువారు ప్రకాశం జిల్లాకు, మిరియాలగూడెం దగ్గర కోదాడుకు పోయి ధాన్యం కొంటున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):— మిల్లర్సను ఏజంట్సుగా పెట్టటంవల్ల వారు తక్కువ ధర అడుగుతున్నారు. కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇంటర్‌వీన్ కావాలి. దొంగలు వుంటే మార్చవచ్చు కాని కో ఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్సుకు ఎక్కువ స్టాక్ ఇస్తారా ?

శ్రీ జె. వెంగళరావు .— వారికి ఇస్తున్నాము. వాటిచేత కాకపోతే మన స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ప్రవేశిస్తుంది. మిల్లర్స దగ్గర స్టాక్ ఎక్కువ అయింది. వారి దగ్గర వున్న బియ్యం విడుదల అయ్యే పరిస్థితి లేదు. ఫుడ్ కార్పొరేషన్ ఆవ్ ఇండియాకు వ్రాశాము. 10 కోట్ల రూపాయలు ఏజంట్సుకుకాని, మిల్లర్సుకుకాని, అప్పుగా ఇవ్వకపోతే రెండో పంట ధాన్యం కొనే శక్తి వారికి లేదని, ఆ విషయం వారికి నచ్చజెప్పి వారిద్వారా అప్పు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాము.

## Illegal Seizure of Five Carts Laden with Paddy by the S. I., Vigilance Cell, Navipet

410—

* 7125 Q- Sri M. Nafayan Reddy:— Will the Chief Minister be pleased to state :

(a) whether a representation was received on 16-6-75 by the D.R.O., Nizamabad from Gonti Sayanna, Gaini Raja and three others of Kalyapur village in Bodhan taluk complaining against the illegal seizure of their five carts laden with Paddy on 14-6-75 by the S. I. Vigilance Cell, Navipet, if so, the nature of allegations in the complaint;

(b) whether any action has been taken against the officials guilty of illegal seizure and high-handed conduct; and

(c) whether any compensation has been paid to the above five persons who suffered great hardship and agony due to illegal seizure, detention and beatings by the Vigilance Cell officials on 14-6-75 ?

Sri Ch. Subbarayud :—(a) Yes, Sir, The nature of the allegations is that the seizure of paddy is illegal.

(b) The seized paddy was released by the Districts; and

(c) Revenue Officer giving benefit of doubt to the accused. Thff question of taking any action against the Vigilance Cell stae or compensating the accused does not, therefore, arise,

* Sri M. Narayan Reddy :— Sir, when the paddy was being carried from the fields to their houses within the same village it was siezed. The allegation was that there was illegal siezure and that was upheld by the D. R. O. and the carts were restored. After that, was it not desirable to take action against the officials who were responsible for such illegal siezure? Otherwise innocent ryots will be unnecessarily persecuted.

శ్రీ సి.హెచ్. సుబ్బారాయుడు:—డి. ఆర్. ఓ. గారి ఎంక్వయిరి రిపోర్టులో నారాయణ రెడ్డిగారు చెప్పినట్లులేదు. కాకపోతే బెనిఫిట్ ఆఫ్ డౌట్ ఎవిడెన్సు క్రింద పరిశీలన చేశారు కాని మాలఫైడీస్ అంత ఎస్టాబ్లిష్ కాలేదు. as such we cannot take any action against the concerned officials.

Sri C. V. K. Rao:—I would like to know from the hon. Minister whether the Government examined this particular case impartially or is the Government influenced by the land lord class and thereby let the matter go? The hon. Minister himself says that there is no need to take action. If the siezure was illegal and against law why should not action be taken and how is it that the particular matter has become so simple as all that ?

Mr. Speaker :— The Minister's answer is clear. He said that the allegation was that it was illegal but the finding of the D.R.O. was that the benefit of doubt should be allowed. Therefore no further action could be taken.

Sri C. V. K. Rao:— It is a very wonderful word, Sir 'benefit of doubt'. Under that word nothing could be done. It was illegal. I would like that the hon. Minister should make matters very clear. The land-lord also....

శ్రీ సి.హెచ్. సుబ్బారాయుడు:-ఇక్కడ లాండ్ లార్డ్సు, ఇంకోరు అనే ప్రశ్న లేదు. As per jurisprudence crime should be established. దానిపై నిర్దాక్షిణ్యంగా చర్య తీసుకోబడుతుంది.

Sri M. Narayana Reddy:—I want the Minister to kindly note when the paddy is harvested and transported within the limits of the same village, there is neither any violation of law nor any action can be taken. This is a case where a detailed representation was made by public representatives and also the People of that village that they were illegally arrested and their paddy was seized when it was being transported from their own field. These people are Harijans and people belonging to backward classes. Apart from the entire villagers, Patwari gave a certificate that it is their own paddy. Will the Government institute an enquiry to see whether there was any such illegal seizure? 8-50 a. m.

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—అద్యతా డి. ఆర్. ఓ. జ్యుడిషియల్ ఫంక్షన్ కూడా చేస్తారు. He is the competent authority to dispose of cases which were booked by the vigilance cell and confiscation of

the property. వారి రిపోర్టు అంతా కూడా గౌరవ సభ్యులు చూసారు. దండిగుట్ట అనే విలేజ్ నుంచి దొంగతనముగా డైరెక్టు రూటు లేకుండా సర్క్యులర్ రూటునుండి తీసుకురావడము జరిగింది.

There is no need and necessity to take a circuitous route where this paddy was seized; the Harijans have represented. Out of the 5 persons, 4 only have got land. గౌరవ సభ్యులు చెప్పినట్లు అక్కడ సర్‌పంచ్ మిగతావాళ్లు కూడా యీ విషయములో రిప్రజెంటు చేసారు. ఈ కేసులో అహమ్మద్ పటేల్ అనే ప్రముఖ స్మగ్లర్ ఉన్నారు.

The report of the D. R. O. and his findings are there, One Ahmed Patel, a known smuggler had to intervene in the case. This is the information from the report of the D,R.O. As such we do not find any need for further probe.

శ్రీ ఎస్. వెంకటరత్నము :— అధ్యక్షా యిందులో జరిగింది డిపార్టుమెంటు వారి ఎంక్వయిరీ మాత్రమే. బెనిఫిట్ అఫ్ డౌట్ అంటున్నారు. అక్కడ ఎవరూ కోర్టుకు వెళ్లలేదు. కేసు పెట్టలేదు. విచారణ జరగలేదు. అంటే ప్రయిమా ఫేసీ కేసు ఉన్నదా లేదా అనేది చూసారా ?

శ్రీ జె. వెంగళరావు :— ఒకసారి కాన్‌ఫిస్ కేషన్ జరిగిన తరువాత రూల్సు ప్రకారము ఎంక్వయిరీ చేసేది డి. ఆర్. ఓ. యే. అవుతాడు.

శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా కేసు పూర్తి కాకుండానే బెనిఫిట్ ఆఫ్ డవుట్ చెప్పారు. జూరిస్ ప్రుడెన్స్ కూడా పూర్తి చేసారు మినిష్టరుగారు ఎడ్వకేటు కాబోలనండి. ప్రయిమా ఫేసీ కేసు ఉన్నదో లేదో కూడా చూడకుండా రంగంలోకి వచ్చి బెనిఫిట్ ఆఫ్ డవుట్ యిస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :- ప్రయిమా ఫేసీ కేసు కూడా ఉంది. డి. అర్. ఓ. పెక్రటరీ కేసును ఏడ్వకోట్ చేసి కేసు పెట్టడము జరిగింది. రాత్రి 10 గంటలకు జరిగిన ఇన్సిడెన్స్ యిది అయి తేవాళ్లు డిఫెన్స్ విట్‌నెసెస్ తెచ్చుకొని 5 గంటలకు అనే దానిని ఆ సరౌండింగ్ విలేజెస్ మనుష్యుల దగ్గరనుండి ఎవిడెన్స్ గేదర్ చేసి ప్రొడ్యూస్ చేసిన తరువాత డి. అర్. ఓ. యీ ఫయిండింగ్స్ యిచ్చినారు.

MALPRACTICES IN FERTILISERS DISTRIBUTION IN REVANURU VILLAGE

411—

*6293 Q. — Sri A. Sreeramulu (Eluru) :—Will the Minister for Agriculture be pleased to state ;

(a) whether a representation dated 21-11-74 from the ryots of Revanuru village of Koilkuntla taluk of Kurnool district alleging malpractices in fertilizers distribution was received ; and

(b) if so, whether any enquiry has been conducted and the action taken in the matter ?

The Minister for Agriculture (Sri J. Chokka Rao) :—
(a) Yes, Sir.

(b) The complaint has been got enquired into by the Deputy Director of Agriculture (Farmers Training Centre), Nandyal. The enquiry revealed that there is no need for further action in the matter against the officials,

(ఎ) అందింది.

(బి) నంద్యాల రైతు శిక్షణ కేంద్రములోని డిప్యూటీ డైరెక్టరు దర్యాప్తు చేసారు, ఆ అధికారులపై తదుపరి చర్యలు తీసుకోవడము అనవసరమని నిర్ణయించబడింది.

శ్రీ ఎ. శ్రీరాములు :— అధ్యక్షా దర్యాప్తు చేసారు. చర్యలు తీసుకోవడము అనవసరమని ఏ కారణాల వల్ల నిర్ణయించారు ?

శ్రీ జె. చొక్కారావు :— 21-11-1974లో జిల్లా కలెక్టరుకు ఒక పిటిషను యివ్వడము జరిగింది. వెంటనే దర్యాప్తు డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చరల్ గారు చేసారు. 23-11-74న డిప్యూటీ డైరెక్టరు అసిస్టెంటు డైరెక్టరు విచారణ చేయడము జరిగింది. ఎక్కువ రాళ్ళు ఉన్నాయని నిర్ణయించడము జరిగింది. అక్కడ కూడా విచారించిన తరువాత అటువంటిది ఏమీ లేదని విచారణ చేసిన తరువాత తెలిసినది. తరువాత డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ ఫార్మర్స్ ట్రయినింగు ఎంక్వయిరీకి నిర్ణయించడము ఆయన ఒక డేట్‌ను కూడా పెట్టి వారందరి సమక్షములోను విచారణ చేసిన తరువాత వారు ఎటువంటి తప్పులేదని చెప్పిన మీదట కలెక్టరు ఏక్షన్ పూర్తి చేయడము జరిగింది. క్లోజ్ చేయడము జరిగింది.

శ్రీ వి. శ్రీ కృష్ణ :— ఆ గ్రామ రైతులనుంచి పిటిషన్లు వచ్చినవి కదా ? సహజముగా యీ ఎంక్వయిరీ విషయములో వారికి కూడా చెప్పుకునే అవకాశము యివ్వాలి కదా ? కాబట్టి యీ ఎంక్వయిరీకి వెళ్ళినాయన యీ రైతులను కూడా పిలిపించారా ? తరువాత కాంపెన్‌సేషన్ విషయం ఏట్లా చేసారు? డైరెక్టుగా నోటీసులు యిచ్చి విచారణ చేసినారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— అక్కడ మెంబర్లందరికీ కూడా విచారణ నోటీసులు జారీ చేయడము జరిగింది. మెంబర్ల ముందు విచారణ చేసినారు. కొంత డి. ఆర్. ఒ. తో తగాదాలు ఉన్నాయన్న మాట కూడా దీనికి కారణము అన్నది కూడా సూచించడము జరిగింది.

శ్రీ కూడిపూడి ప్రభాకరరావు :— అధ్యక్షా, ఎంక్వయిరీ ప్రొసీజరు విషయంలో యీ ఎంక్వయిరీ చేసేది డిపార్టుమెంటు ఆఫీసర్లచేత కాక వేరొక డిపార్టుమెంటు ఆఫీసరు చేత చేయించడము మరల అక్కడ ఉండే స్థానిక ఆఫీసర్లచేత కాక ప్రక్క జిల్లాలలోని ఆఫీసర్లతో ఎంక్వయిరీ చేయిస్తే యీ ఎంక్వయిరీ నిష్పక్షపాతముగా ఉంటుంది కదా ? ఆ విషయమును ఆలోచిస్తారా ? లేకపోతే అటువంటిది ఏదయినా కొల్యూజన్ ఆఫ్ ఆఫీసర్స్ మరియు పార్టీలు జరగకుండా యీ ఎంక్వయిరీ ప్రొసీజరును మార్చడానికి మంత్రిగారు ప్రయత్నాలు చేస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు:— కేసులు పెట్టినప్పుడు కొందరు ఇండిపెండెంటుగా వచ్చారు. ఇండివిద్యుయల్ కేసెస్ యొక్క తీరునుబట్టి ఏదయినా ఉంటే యీ విషయములో ఏదయినా ఆలోచన చేయడము జరుగుతుంది.

### MODIFICATION OF PROCEDURE FOR FERTILISERS DISTRIBUTION

412—

*6688 Q.—Sri M. Nagi Reddy (Gurajala);— Will the Minister for Agriculture be pleased to state ;

(a) whether the Government have modified the procedure for fertiiiser distribution for the year 1975-76 ;

(b) if so, whether a copy of the modified procedure be placed on the Table of the House ; and

(c) whether there is any improvement in the availability of fertilisers in 1975-76; and

(d) if so, whether the dosage will be increased ?

Sri J. Chokka Rao :— Answer placed on the Table of the House.

Answer to L. A. Q. No. 6688(S)

There is no modification in the procedure for the fertiliser distribution during 1975-76. Government have however communicated certain liberalisations for the better implementation of fertiliser distribution order of 1974, during 1975-76, in view of the improved supply position of fertilisers. The salient features of the orders issued by Government during 1975-76 are the following:

(i) Memo No. 167/F. P. I/75-1, dt. 31—3—75.

(a) The cards already distributed during 1974 will be utilised during 1975-76 also.

(b) Additional paper will be attached in the form of a flyleaf to the cards, if necessary for making further entries.

(c) Areas cultivated during Kharif 1975 will be obtained and posted in the cards in course of time. Pending this the existing areas already noted in the cards for Khariff, 1974 will be made use of for working out the eligibility till such time the areas cultivated in 1975-76 are obtained.

(d) Cards already issued during the year 1974 will be renewed for 1975-76 under the seal and signature of Assistant Agricultural Officer.

(e) No permits from Assistant Agricultural Officers are required for drawal of fertilisers by farmers. They can present the cards and take delivery of 50% of Kharif, 1975 eligibility immediately from Departmental Depots, Co-operative Societies and private dealers in the Samithi.

(ii) Govt. Memo No. 1671/F.P.I/75-6, dt. 21—5—75.

The farmers can draw 100% of their eligibility on cards.

(iii) Govt. Memo No. 3780/F. P. I/75-1, dt. 4—8—75.

The Assistant Agricultural Officers may issue special permits to farmers who have drawn their full eligibility on cards for drawal of additional fertilisers over and above their card eligibility upto the maximisation dose.

(iv) Govt. Memo No. 3781/F. P. I/75-2. dt. 18—8—75.

The farmers can purchase fertilisers on cards from any dealer in the taluk. The Collectors may however attach any card holder to a dealer outside the taluk, provided local conditions so warrant.

(b) Copies of the Government orders mentioned in the answer above are enclosed.

(c) Yes.

(d) The dosages have been increased and communieated to the various officers in the Districts by the Director of Agriculture in his letter No. Fert. I(1)247/75, dt. 16—5—75 copy enclosed.

GOVERNMENT OF ANDHRA PRADESH

Food & Agriculture Department.

Memo No. 1671/F. P. I/75-1 Dt. 31—3—1975.

Sub: Chemical fertilisers–Distribution in the State - Certain modifications issued to the present distribution procedure.

Ref: 1. G. O. Ms. No. 548 F & A (FPI) dt. 29—5—74.

2. Memo No. 4317/FPI/73-11, dt. 30—5—74.

3. Govt. Memo No. 6268/FPI/74, dt. 9—11—74.

4. Govt. Memo No. 7044/FPI/74-5, dt. 31—12—74 and 2—1—75.

Government hereby prescribe the following modified procedure for the distribution of fertilisers to farmers. The instructions below are executive instructions for facilitating distribution to farmers of their fertiliser requirements, taking into account the present improved availability of fertilisers. and it should be noted that the orders issued by Government in G. O. Ms. 548 F & A dt. 29—5—74 invoking the powers under the Defence of India Rules, continue to be in force.

1. The fertiliser cards already in vogue may continue to be used for the kharif 1975 season and for 1975-76 Rabi. For this purpose, any blank space available in the card may be utilised. Where space is not available sufficiently, a durable sheet of paper may be pasted to the card suitably as a flyleaf for entering future transactions. A rubber stamp may be got affixed in such a way that a part of it

falls on the card and a part of it on the flyleaf, so that any possible tampering with the fly leaf may be easily detected. The rubber stamp may be affixed by an Assistant Agricultural Officer of the Samithi who may use the rubber stamp containing his designation or a suitable rubber stamp of the Samithi Office. In each case the Assistant Agricultural Officer concerned will sign his full name with date across the rubber stamp.

2. No permits will be required for drawing fertilisers by farmers. Farmers may present their cards to the Fertiliser distribution agency and draw 50% of their kharif 1975 eligibility immediately, half of this permitted to be drawn in the shape of straight fertiliser, and the other half in the shape of complexes.

3. The Director of Agriculture will be revising the eligibility of fertilisers for various crops, and it is likely that the dosages may be increased in many cases in view of the improved availability of fertiliser. Pending this and pending entry of the kharif, 1975 crop areas in the card or fiy leaf, farmers may draw their fertiliser on the basis of their past elgibility for kharif, 1974.

4. The farmers may draw their fertilisers from deprtmental depots, Co-operative Societies or private dealers in their Samithi area.

Where they are at present already linked to departmental depots, Cooperative societies or private dealers outside the Samithi, they may continue to draw their immediate requirements from such agencies, pending a long term linking of the Samithis with various distributing agencies to be ordered by the Collectors. The Collectors are requested to arrange for such linking, so that the farmers under a samithi may be able to draw their fertilisers from a group of dealers, departmental depots or Co-operative Societies indicated by the Collector,

5. The District Level Fertiliser Committees will oversee the allotment to different Samithis. The Samithi committee will arrange for regularly verifying the issues by various dealers and arrange to have verification done, and that the issues by the dealers are made to genuine card-holders. The Collectors will ensure that the Agriculture Department staff and Officers conduct regular checking of the returns by the Fertiliser dealers as already prescribed, and that the issues of fertilisers by them are made in accordance with the procedure laid down now.

6. The fertiliser dealers should maintain registers and details of the card numbers, names of farmers etc. to whom fertilisers are issued and continue to send returns as already prescribed in G. O. Ms. No, 828 F & A (FP. I) Dt, 3—9—1974.

2. Collectors are requested to ensure that this modified procedure is implemented with immediate effect.

GOVERNMENT OF ANDHRA PRADESH

Food & Agriculture Department

Memo. No. 1671/F.P.I/75-6 Dt. 21-5-1975.

Sub :—Chemical fertilisers - Distribution in the State-Certain modifications issued to the present distribution procedure-Regarding.

Ref :—(1) Govt Memo No. 1671/F.P.I/75-1. dt. 31-3-75.

(2) Secretary's D.O letter No. 1671/F.P.I/75-2. dt. 31-3-75.

(3) Govt Memo No. 1671/F.P.I/75-3, dt. 28-4-75.

In the reference first cited Government have issued instructions liberalising the procedure for distribution of fertilisers and it was ordered therein interalia that the farmers might be permitted to draw immediatety 50% of their fertiliser eligibility on cards. In the D. O letter second cited, the Collectors were requested interalia to inform the farmers that they are expected to draw the 50% eligibility by the end of April, 1975. In the Memo third cited the Government have issued certain further clarifications in the matter of fertiliser distribution.

2. In the circumstances and in view of the fact that the Kharif Season has commenced, Government direct that the Collectors may allow the farmers to draw 100% of their Kharif 1975 eligibility on their cards from now onwards as against 50% prescribed in Government Memo No. 1671/FpI/75-1, dt. 31-3-1975.

3. The Collectors are requested to take immediate action for speedy distribution of fertilisers, as per the above orders.

GOVERNMENT OF ANDHRA PRADESH

Food & Agriculture Department

Memo. No. 3780/F.P.I/75-1 Dt. 4-8-1975.

Sub : Chemical Fertilisers-Distribution in districts issue of special permits by Assistant Agricultural Officers to farmers over and above the eligibility as per the card - Instructions - Issued.

In the Southern Zonal Conference on fertilisers held recently at Hyderabad on 21-7-75 and 22-7-75, certain representations have been made by the representatives of the indigenous manufacturers that though some of the farmers are accustomed for applications of higher dosage of fertilisers than allowed on the Fertiliser cards, they are unable to secure the required quantities since their eligibility on the fertiliser cards have been worked out on average dosages prescribed by the Department, and that in view of the present easy supply

position of fertilisers, it is necessary to permit such farmers to purchase their requirement over and above the eligibility on the card, in the interest of increased Agricultural production and also to step up fertiliser consumption.

2. The Government have carefully examined the matter and issue following orders in view of the present supply position:

(i) Assistant Agricultural Officers may issue special permits to farmers who have drawn their full eligibility on cards for drawal of additional fertilisers over and above their card eligibility upto the maximisation dose to be fixed by Director of Agriculture for each crop;

(ii) Such permits may be issued for N. P or K or complexes separately, as per the request of the ryot. The Assistant Agricultural Officers should note, however, that 50% of the maximisation dosage is for complex fertilisers and 50% for straight. The special permits issue should be regulated accordingly so as not to exeed this proportion as regards only one category of Fertilisers.

(iii) In such cases a Registar of permits issued shall be maintained and Deputy Director of Agricultnre shall review such cases periodically, with a view to ensure that only genuine cases have obtained special permits.

3. The Collectors are requested to issue necessary instructions to all concerned accordingly and implement the above with immediate effect.

GOVERNMENT OF ANDHRA PRADESH

Food & Agriculture Department

Memo No. 3781/F.P.I/75-2 Dt. 18-8-1975.

Sub:—Chemical fertilisers - Distribution - Certain further relaxation in the distribution - Orders – Issued.

Ref:—Govt Memo No.3780/FPI/75-1, Dt. 4-8-1975.

In the Southern Zonal Conference on fertilisers, held at Hyderabad on 21-7-75 and 22-7–75, the representatives of Manufaturers of fertilisers have represented interalia, that in view of the present supply position of fertilisers, the District shall be made as a unit instead of taluk now allowed for purchase of fertilisers by farmers on cards and that the dealers might be permitted to move stocks from one District to another having regard to the proximity of the dealers to the adjoining areas of the neighbouring Districts.

2. Govt have carefully examined the above suggestions in consultation with Director of Agriculture and issue the following orders;

(i) the present orders permitting farmers to purchase fertilisers on cards from any dealer in the Taluk shall continue. The present policy of Govt is to encourage opening of more outlets in interior places. In view of this Government consider that the jurisdiction cannot be enlarged to a District. The Collectors may however consider enlarging the jurisdiction to a Revenue Division or large units, provided the dealers do not reduce the number of outlets existing at present.

(ii) The powers already given to the Collectors to attach any card-holder to a dealer outside his taluk, provided local conditions so warrant, may continue to be exercised.

(iii) Allotment to each District has been made after assessing the requirements of that District and the manufacturers also have their own assessment of the needs of each district. In view of this, dealer to dealer movement of fertilisers across the District cannot be permitted. Any specific cases relating to mixtures of slow moving fertilisers may be brought to the notice of Director Agriculture.

(iv) The orders already issued in the Memo cited permitting Assistant Agricultural Officers to issue special permits for additional fertilisers to farmers subject to the conditions mentioned therein, shall stand and the Assistant Agricultural Officers may issue special permits accordingly.

3. The Collectors, are requested to take action accordingly.

K. Subramanyam,
Secretary to Government.

Copy of letter No, Fert. 1 (1) 2477/75, dt. 16-5-1975 from Sri M.A. Baig, B.Sc. (Ag), PGAE (USA), Director of Agriculture, A.P., Hyderabad addressed to The District Collector.

Sir,

Sub:—Chemical fertilisers-Distribution to farmers during Kharif 1975 and Rabi 1975-76 Recommended doses of 'N' for various crops further clarification–Regarding.

Ref: This Office Lr. No. Fert. I (1) 2477/75, dt. 7-5-75.

In continuation of this office lr. cited I am to inform that the following doses of fertilisers are recommended for various crops during Kharif 1975 and Rabi 1975-76. These dosages may be adopted for distribution of fertilisers during the year 1975-76:

| S.N. | Name of the Crop | Qty. Fertiliser recommeded. |
|---|---|---|
| (1) | (2) | (3) |
| 1. | Paddy (HYV) | 66 |
| 2. | Jowar (HYV) | 53 |
| 3. | Maize (HYV) | 53 |

| (1) | (2) | | (3) |
|---|---|---|---|
| 4. | Bajra (HYV) | | 53 |
| 5. | Mashuri Paddy | | 26 |
| 6. | Traditional varieties of paddy | | 20 |
| 7. | -do- | Jowar | 13 |
| 8. | -do- | Bajra | 13 |
| 9. | -do- | Maiza | 13 |
| 10. | Rabi irrigated | | 26 |
| 11. | Rabi un-irrigated | | 13 |
| 12. | Groundnut | | 13 |
| 13. | Castor | | 13 |
| 14. | Cotton | | 20 |
| 15. | Mesto | | 20 |
| 16. | Chillies | | 13 |
| 17. | Turmeric | | 40 |
| 18. | Banana | | 53 |
| 19. | Cotton (Irri.) | | 53 |

The above doses are worked out by increasing 1/3 over the doses of fertilisers for various crops communicated in this office Letter No. Fert. I (1) 2332/74, dt. 16-4-1974.

Yours faithfully,
Sd/—
for Director of Agriculture.

శ్రీ యం. నాగిరెడ్డి:— ఇపుడు యీ ఫర్టిలైజర్స్ వాడకము ఎక్కువగా జరుగుతున్న సందర్భములో యీ వర్జీనియా పొగాకు, ప్రత్తిని వీటికి సంబంధించి అవసరమయినటువంటి అమ్మోనియం సల్ఫేటును అమ్మిన సందర్భములో సరిపోయేటంత రావడములేదు. అందుకని దీనిపైన ఆయా ప్రాంతాలలో యీ అమ్మోనియం సల్ఫేటును సరఫరా చేసేందుకు ప్రయత్నాలు చేస్తారా? 3, 4 రూపాయలు ఎక్కువకు బ్లాకులో ఈ బస్తాలను అమ్ముతుంటున్నారు? అట్లా జరగకుండా చూస్తారా?

శ్రీ జె. చొక్కారావు:— ఏవరో ఒకరు గుంటూరులో తప్పు చేసారు. దానిమీద చర్యలు తీసుకొని ఎక్కువ ధరకు అమ్మినపుడు దానిని అరికట్టడము జరిగింది. ఏదయితే కొరత ఉన్నదో దానిమీద రైతులకు ఎక్కువ మక్కువ ఉండడము జరుగుతోంది. అటువంటి అపేక్ష రైతులకు ఉండడము మంచిది కాదు. బ్లాకు మార్కెట్కు దోహదము చేసేవారు యిటువంటి పరిస్థితులు సృష్టిస్తున్నారు, డిపార్టుమెంటువారు ఎప్పటికపుడు ఏ విధమయిన యిబ్బందులు రైతులకు కలుగకుండా ప్రయత్నాలు చేస్తున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ.— ఇపుడు ఈ ఫర్టిలైజర్స్ డిస్ట్రిబ్యూషన్ విషయములో రైతులు కొన్ని యిబ్బందులు పడుతున్నారు. ట్రాన్స్పోర్టు విషయములో ఉదాహరణకు చూచుకుంటే విజయవాడలో కార్డు ఇంటర్ ఛ్యాన్ చేసారు. ట్రాన్స్పోర్టు, తగ్గేందుకు, గుంటూరునుండి తెచ్చుకునేటటువంటి రెగ్యులర్గా మార్కెటుకు పోయి తెచ్చుకోవడము అంటే వారికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ట్రాన్స్పోర్టు చార్జీలు కూడా ఎక్కువ అవుతున్నాయి. ఈ విషయములో మినిష్టరుగారికి అనేక

పిటీషన్లు వచ్చాయి. ఈ రూల్సు మాడిఫయి చేసి ఈ కార్డులు మీరే ఏ ప్రాంతములో ఉన్నవారికి ఆ ప్రాంతములో ఈ ఎరువులు సప్లయి చేసేందుకు చూస్తారా?

శ్రీ జె. చొక్కారావు :— గుంటూరు జిల్లాలో యిట్లా యిస్తే వెంటనే అవు చేయడము జరిగింది. జిల్లా కలెక్టరు ఎప్పటికప్పుడు ఈ విషయాలను పరిశీలించి ఆర్డర్స్ యివ్వడము జరుగుతోంది. గుంటూరు, బెజవాడలలో యిది అమలు జరుగుతోంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :— అధ్యక్షా, వారు ఆర్డరు యిచ్చిన రోజుననే నాకు కమ్యూ 9-00 a. m.
నికేషన్ యిచ్చి వుంటే సభ యొక్క టైము వేస్టు అయ్యేది గాదు.

శ్రీ ఎస్. పి. నాగిరెడ్డి :— అధ్యక్షా, రసాయనిక ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. 100కి 50 వంతులు ధాన్యం ధరపడిపోయింది. 50, 60 రూపాయలకు అమ్మే అమోనియం సల్ఫేటు 120 రూపాయలవరకు పెరిగింది. రైతు ఎరువులు కొని వేసే పరిస్థితిలో లేడు. ధాన్యముతో పాటు వాటి ధరలు తగ్గకపోతే రైతుకు చాలా నష్టము వస్తుంది. మామూలుగా అన్ని ధరలు పడిపోయినా ఎరువుల ధరలు మాత్రం విపరీతంగా వున్నవి. వాటిని తగ్గించడానికి మార్గాలు అన్వేషించాలి.

శ్రీ జె. చొక్కారావు :— గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎరువుల ధరలు తగ్గించాలి. ఈ మధ్యన కేంద్ర ప్రభుత్వం కొంత తగ్గించినది తగ్గించడానికి సంబంధించి పార్లమెంటులో వ్యవసాయ శాఖ మంత్రిగారు స్టేటుమెంటు యిచ్చారు. ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఏ మాత్రం ఆలస్యం లేకుండా తగ్గించాలని యింకా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తెస్తున్నది.

శ్రీ యం. నారాయణరెడ్డి :— ఈ ప్రశ్న కొంత ఔట్ ఆఫ్ డేట్ అయింది, అని అభిప్రాయపడుతున్నాను. ఈ రోజు ఫర్టిలైజర్సు కొరత లేదు, ఎక్కువ అమ్మడం లేదని సమాచారం వస్తున్నది. 50 కోట్ల వరకు ఫర్టిలైజర్సు ఎక్యుములేట్ అయినట్లు చాలా చోట్ల నుండి రిపోర్టులు వస్తున్నాయి. రైతులలో ఫర్టిలైజర్సుకు సంబంధించి రిసిస్టెన్సు డెవలప్ అయింది, వారు తీసుకోవడం లేదనేది నిజమా? నిజామాబాదు జిల్లాలో ఐ. యం. ఎస్. క్రింద ఫర్టిలైజర్సు యివ్వాలంటే దానిలో ఒక భాగంగా 30 పర్సెంటు వరకు తెల్ల హంస సీడ్ క్వింటాల్ 146 రూపాయల, కంపల్సరీగా తీసుకోవాలని నిబంధన పెట్టారా? అటువంటి ఆదేశాలు యిక్కడినుండి వెళ్ళాయా? లేకపోతే జిల్లా లెవలులో అధికారులు అలా ప్రవర్తిస్తున్నారా?

శ్రీ జె. చొక్కారావు :— ధరలు ఎక్కువగా పెరగడంవల్ల కొద్దిగా వినియోగం చేయడము లేదు. రైతుకు భారం అయిన మాట యథార్థం. కాని ఎక్కువ కంజమ్షన్ చేసే పంజాబు, హర్యానాలో వినియోగం తగ్గింది. మన రాష్ట్రములో ఎడ్వాన్సుడ్ ప్లానింగు ఖరీఫ్ రబ్బీలకు పెట్టి స్మాల్ ఫార్మర్సుకు ఎక్కువ సహాయము చేయడము వల్ల, విస్తీర్ణ కార్యక్రమము పెంచడము వల్ల ఫర్టిలైజర్సు కంజమ్షన్ పెరిగింది. దేశములో ఈనాడు అన్ని రాష్ట్రాలలో కంటె కంజమ్షన్ మన రాష్ట్రములో తృప్తికరంగా పెరిగిందని మనవి చేస్తున్నాను. పోతే వడ్లకు దీనికి లింక్ అనేటటువంటిది ఎక్కడా లేదు. అటువంటిది చేస్తే తప్పు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— మిక్చర్స్, యితరమైనటువంటివి, డిస్ట్రిక్టు మార్కెటింగు సొసైటీ వద్ద మిగిలిపోయిన ఫర్టిలైజర్సును టాగ్ ఆన్ చేసి యిస్తున్న

మాట వాస్తవము. మా తూర్పు గోదావరి జిల్లాలో ఎక్కువగా అమోనియము సల్ఫేటు డి సి. ఎం. ఎస్. లో గతములో మిగిలినది, మిక్సెస్, టాగ్ ఆన్ చేసి యిస్తున్నారు. స్పెసిఫిక్‌గా మీ దృష్టికి తెచ్చాము, ఏమి యాక్షన్ తీసుకుంటారు. అటువంటిది జరగకుండా చూస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :— కోఆపరేటివ్ సొసైటీస్‌లో అలా చేయడం తప్పు, చేయకూడదు, అని ఆదేశాలు యిచ్చాము ప్రయివేటు డీలర్సు ఒక రూపాయ తక్కువకు అమ్ముతున్నారు. రైతులకు విరివిగా దొరుకుతున్నాయి, అమాయకులైన రైతులు ఎవరైనా అలాంటిదానికి గురైవుంటే చూస్తాము. అటువంటిది ఏదైనా వుంటే చర్య తీసుకుంటాము.

శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా నారాయణరెడ్డి గారు ఎక్యూములేట్ అయిపోయింది. ఎక్సెస్ అయిపోయింది అంటున్నారు, వాస్తవం కాదు, రైతుకు కావలసిన అమోనియం సల్ఫేటు, సోనా యీనాటికి అండర్‌హ్యాండ్ మెథడ్స్‌లో వ్యాపారం జరుగుతున్నది. హిందూస్థాన్ స్టీల్స్‌వారు ప్రధానంగా డైరక్టుగా ఫర్టిలైజర్సును సప్లయి చేస్తున్నారు, బల్క్ ఆర్డర్సు మోనావలి డిస్ట్రిబ్యూటింగు సెంటర్సుకు యివ్వడం వల్ల బ్లాకు మార్కెటు వుంది, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ ఏజంట్లకు యివ్వడం ద్వారా యిది చెక్ చేయడానికి వీలవుతుంది. ముఖ్యమంత్రిగారు ముఖ్యమంత్రుల సమావేశానికి వెళ్లి వచ్చారు. ధాన్యం రేట్సు పడిపోయినవి. యిన్‌పుట్స్ రేట్సు పెరిగినవి, ఫర్టిలైజర్సు ధరలు తగ్గించడానికి ఆ సమావేశములో డిసిషను తీసుకున్నారా ? మన ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రము తరపున తీసుకున్న చర్య ఏమిటి ?

శ్రీ జె. చొక్కారావు :— సోనా కు వారు చెప్పినట్లు ధనపాటి డిస్ట్రిబ్యూటర్సు వున్నమాట వాస్తవం. హుండాతో గుంటూరులో కొన్ని కేసులు ఆడించారు, దానికి తగిన శిక్ష అనుభవించారు, అదుపులోకి తేవడం జరిగింది, సోనా కు సంబంధించినది పబ్లిక్ సెక్టరు ఫ్యాక్టరీ, అందుకని ఆ ఫ్యాక్టరీకి చెప్పాము. యిది సరైన పద్ధతిగాదు, ఎక్కువ డిస్ట్రిబ్యూటర్సును పెట్టమని చెప్పాము. పెద్ద పెద్ద డిస్ట్రిబ్యూటర్సు చేసే టటువంటి ప్రచారాన్ని బట్టి ఒకే రకమైన ఎరువుల మీద కాంక్ష చూపించడం జరుగుతుంది, ఇప్పుడు అదుపులో వుంది. ఎప్పుడైనా తప్పితే పబ్లిక్ సెక్టరులో అయినా చర్యలు తీసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదు.

శ్రీ యం. నాగిరెడ్డి :— అధ్యక్షా, మినిస్టరుగారు సోనా విషయములో జరిగిన బ్లాకు మార్కెటుకు సంబంధించి గుంటూరులో అదుపులో పెట్టడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు, అది వాస్తవం కాదు. ఎందుకంటే యీ మధ్య కాలములో కోట్ల రూపాయలు సంపాదించిన ప్రముఖ ఎరువుల వ్యాపారి, ఆరు వ్యాగన్ల సోనా వస్తే డైరక్టుగా అమ్మివేస్తే, అతనిని కలక్టరు మీసా క్రింద అరెస్టు చేస్తే ఢిల్లీ నుండి హైదరాబాదువరకు ఎర్త్ అండ్ హెవన్ మూవ్ చేసి నెల రోజులు కాకముందే విడుదల చేశారు. ఆయన మీద కేసు జరుగలేదు, ఆయన వద్ద కొన్నవారి పైన కేసులు జరుగుతున్నాయి. ఆరు వ్యాగన్లు అమ్మినా లక్షలు సంపాదించినా యాక్షన్ తీసుకోలేదు, ఎందుకు విడుదల చేశారు ? మిగతా వారిపైన ఎందుకు కేసులు పెడుతున్నారు ?

శ్రీ జె. చొక్కారావు :— జిల్లా కలక్టరుమ ఎవరు యిన్‌ఫ్లూయెన్సు చేయడం జరుగలేదు, అందులో ఏ మాత్రం సత్యం లేదు, జిల్లా కలక్టరు చాలా బాధ్యతతో

నిర్వహించారు, అందువల్ల తొందరగా అదుపులోకి రావడం జరిగింది, ఇప్పుడు ఒక్క రూపాయి ఎక్కువ అమ్మినటువంటిది లేదు

శ్రీ యం. నాగిరెడ్డి :- కలక్టరు మంచి పని చేశాడు. కాని నెల రోజుల్లో ఎందుకు విడుదల చేశారు ? ఆయన మీద కేసు ఎందుకు పెట్టలేదు ?

శ్రీ వి. శ్రీకృష్ణ :- అధ్యక్షా, ఎరువుల మోడస్ ఆపరేండి – ఏడుగురు మేన్ డీలర్సు వుంటున్నారు, ఆ ఏడుగురికి యిచ్చినటువంటి కోటాలో ప్రతిదానికి 14, 15 రూపాయలు ఎక్కువ వేసుకొని సబ్ డీలర్సుకు యిస్తారు, అతను ఒక రూపాయ ఎక్కువ వేసుకొని లోకల్ రైతులకు యిస్తాడు హోల్ సేల్ డీలర్సుకు 14 రూపాయలు వస్తాయి, సబ్ డీలరుకు ఒక రూపాయి వస్తుంది, ఆ ఏడుగురికి ఒక్కొక్కరి క్రింద పది మంది ఏజంట్లు వుంటారు, డబ్బు అంతా తినేది వారు అయితే, కేసులు వీరి మీద ఎందుకు ? ఇప్పుడు యాక్చువల్‌గా జరిగింది ఏమంటే మీరు అనుకున్న కల్ప్రిట్స్ తప్పించుకున్నాడు, అమాయకులమీద పడకుండా మీరు ఏ విధంగా రెక్టిఫై చేస్తారు ? నెలకు ఒక్కొక్క డీలరు రెండు లక్షలు కొట్టివేస్తున్నాడు. వారి మీద ఏమి చర్య తీసుకుంటున్నారు ?

శ్రీ జె. చొక్కారావు :- సమాజములో ఎక్స్‌ప్లాయిట్ చేసేవారు వున్నారు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి పబ్లిక్ సెక్టరులో మ్యానుఫ్యాక్చరర్సును అదుపులో పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని సమాధానం చెప్పాను.

## TEACHERS' REPRESENTATION IN BOARD OF MANAGMEENT IN A.P. AGRICULTURAL UNIVERSITY

413—

*6400 Q.—Sri Nallapareddi Sreenivasul Reddi (Gudur):—Will the Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that the Chancellor of Andhra Prapesh Agriculiural University has to nominate two teachers' representatives to the Board of Management:

(b) whether the Chancellor has nominated two representatives accordingly from the teachers of the said University, if not. the reason therefor:

(c) whether it is also a fact that Smt. Rajammal Devadoss, Asst. Director-General. Indian Council of Agricultural Researeh. New Delhi has been nominated as a Member of the Board in the place of teachers' representatives;

(d) if so, the reasons therefor; and

(e) whether Indian Council of Agricultural Research has agreed for the nomination?

Sri J. Chokkarao:—(a) Yes Sir.

(b) Two representatives from Teachers have been nominated. They need not necessarily be from A.P. Agricultural University.

(c) Yes Sir.

(d) Considering her experience as teacher, Professor and Principal, Avinasilingam Chettiar College, Coimbatore which is acclaimed as one of the foremost Home Science Colleges in India, she was nomiated. But after reviewing the matter further, she has since been replaced.

(e) Yes Sir.

ఎ. అవునండి.

బి. అధ్యాపకుల నుండి ఇద్దరు ప్రతినిధులు నియమింపబడ్డారు. వారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వారే ఉండవలసిన అవసరం లేదు.

సి. అవునండి.

డి. కోయంబత్తూరులోని అవినాశ లింగశెట్టియార్ కళాశాలలో అధ్యాపకురాలుగా, ప్రధానోపాధ్యాయునిగా, వారికి గల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని నియమించారు. దేశంలో ప్రముఖ గృహ విజ్ఞాన కళాశాలలో ఇదొకటి. ఈ విషయం పునరాలోచించిన మీదట వీరు రీప్లేస్ చేయబడ్డారు

ఇ. అవునండి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఈ రాజమ్మాళ్లు దేవదాసు ఒకప్పుడు ఉపాధ్యాయుని అనే ఉద్దేశ్యంతో ఆ బోర్డులో నియమించామని చెప్పినారు. టీచర్స్ రిప్రజంటేటివ్స్‌ను వేయమని ఉంది కాని మాజీ ఉపాధ్యాయులను వేయమని యెక్కడా లేదు. మరి యెందుకు వేశారో మనవిచేస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :— ఇదే మనవిచేశాను. ఇక్కడ టీచర్స్ అనుభవం ఉన్నవారిని వేయాలి. అయినా దీనిని పరిశీలించి వెంటనే వారిని విరమింప చేసి యింకొకరిని నియమించాలని చెప్పడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఈ ప్రశ్న పంపించిన తర్వాత యీ రాజమ్మాళు దేవదాసుగారిని మధ్యలో విరమింప చేసినట్లుగా ఉంది. టరమ్ అఫ్ ఆఫీసు యెంత ? మధ్యలో యీ విధంగా ఉపసంహరించడానికి వీలుందా ?

శ్రీ జె. చొక్కారావు :— ఈ ప్రశ్నలకు విరమింపచేసినట్లు కాదు. దీనిని పరిశీలన చేసి వీరిని విరమింప జేసి యింకొకరిని నియమించడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఇప్పుడు ఇద్దరు ఉపాధ్యాయ ప్రతినిధులే ఉన్నారా ?

శ్రీ జె. చొక్కారావు :— ఉన్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఇప్పుడు రాజమ్మాళ్లు దేవదాసుగారిని వేయడం జరిగిందని, తీసివేయడం జరిగిందని అన్నారు. వారిని యెందుకు తీసివేశారు ? అనే దానికి కారణాలు ఉండాలి కదా. వేసేప్పుడు యే కారణం చేత వేశారు, తీసేసేప్పుడు యే కారణం చేత తీసివేశారు ?

మిస్టర్ స్పీకర్ :— తీసివేయడం పొరబాటు.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఆ పొరబాటుకు కారణభూతులెవరు? ఎవరు చేశారు ఆ పని?

మిస్టర్ స్పీకర్ :— అది మిస్టేక్. 9-10 a.m.

శ్రీ జె. చొక్కారావు :— అనుభవంతో వారిని ఉంచాలనే అనుకున్నాము. మరల దాని పరిస్థితులను బట్టి వీరిని ఉంచాలని అనుకున్నాము.

శ్రీ వంకా సత్యనారాయణ :— అట్లా కాదు. ఇక్కడ వేసేటటువంటి ఆ దేవదాసుగారి యిన్‌ఫ్లూయన్స్ యేమిటని నా పాయింటు.

[No Answer]

SELF IMMOLATION OF SRI PANDURANGA RAO, CLERK IN ELECTRICITY REVENUE OFFICE, GUDUR

414—

*7543 Q.—Sarvasri Nallapareddi Sreenivasul Reddi and B.Rama Sarma:—Will the Minister for Power be pleased to state:

(a) whether Sri Panduranga Rao, Clerk, working in Electricity Revenue Office in Gudur Town of Nellore district committed self immolation on 5-12-75;

(b) if so, the resons therefor; and

(c) whether any amount has been given to the family members of Sri Panduranga Rao by the Electricity Board of Andhra Pradesh?

The Minister for Power (Sri G. Rajaram):—(a) Sri K. Panduranga Rao, L.D.C.. Electrcity Revenue Office, Gudur, Nellore Dist. died by pouring kerosene on his clothes and himself setting fire to them.

(b) owing to extreme financial difficulties.

(c) The A.P. State Electricity Board sanctioned an ex-gratia payment of Rs. 1000 (Rupees One Thousand only) to the family of the late Sri K. Panduranga Rao and the amount was paid on 2-1-1976.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— అతను ఆత్మాహూతి చేసుకున్నాడంటే దానికి వేరే భాషలో రాజారాంగారు నాజూకుగా అతను వంటిమీద కిరసనాయిలు వేసుకుని నిప్పు పెట్టుకొన్నాడని అంటున్నారు. మరి ఆత్మాహూతికి దానికి తేడా యేమిటి? దీనిని వారి భాషలో యేమంటారు? ఈ పాండురంగారావుగారికి ఎరియర్స్ రావలసినవి రానందువల్ల ఎస్. ఇ. గారికి వ్రాసుకున్నారు. అప్పుడు ఎస్.ఇ. గారు నాకు ఎందుకు నేరుగా వ్రాసినావని ఎక్స్‌ప్లనేషన్ అడిగిన మాట వాస్తవమా? అది యెంతవరకు సమంజసంగా ఉంది? యెన్నాళ్ళ నుంచి ఆయనకు ఎరియర్స్ రావాలి?

శ్రీ జి. రాజారాం :— ఆయనకు రావలసిన ఎరియర్స్ పెద్దగా లేవు. ఆయనకు రావలసింది 600 రూపాయల 82 పైసలుమాత్రమే. చివరకు రెగ్యులరైజేషన్ చేసిన

తర్వాత లెక్కలవల్ల తేలింది. ఆయనకు సర్వీసులో ఎప్పుడూ అబ్సెంటు అయ్యే అలవాటు ఉంది. ఆ లీవ్‌లు లెక్కలు వేసి ఆయనకు యెంతవరకు ఎంటైటిల్ ఉంది, యెంతవరకు లేదు అన్నది ఒకటి. రెండవది ఆయనకు రెగ్యులరైజేషన్ ఆఫ్ లీవ్ క్రెడిట్, ప్రీవియస్ డిక్లరేషన్ ఆఫ్ ప్రొబేషన్ యివన్నీ జరిగినప్పటికి 8-11-75 కు ఆయనకు రావలసింది 600 రూపాయలు మాత్రమేనని తేలింది. సక్రమంగా కార్యాయి చేస్తున్నారు. ఆ మధ్యనే 5, 6 రోజులలో యీలాంటి సంఘటన జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— నేను అడిగిన ప్రశ్నకు జవాబు రాలేదు. ఎస్. ఇ. గారికి నేరుగా వ్రాసుకున్నారు. ఎందుచేతనంటే క్రింద అధికారులు సమాధానం చెప్పలేదని, రెండు మూడు సంవత్సరాలైనా ఎరియర్స్ మంజూరు చేయలేదనే ఉద్దేశ్యంతో ఎస్. ఇ. గారికి వ్రాసుకున్నారు. ఎస్. ఇ. గారు తనకు నేరుగా ఎందుకు వ్రాసుకున్నావని అతనిని ఎక్స్‌ప్లనేషన్ అడిగాడా లేదా ? అట్లా యెందుకు అడగవలసి వచ్చింది ? అది యెంతవరకు సమంజసంగా ఉంది? తర్వాత 1000 రూపాయలు ఎక్స్‌గ్రేషియా యీ ఎలక్ట్రిసిటీ బోర్డు పాండురంగారావుగారి కుటుంబీలకు యిచ్చినట్లుగా చెబుతున్నారు. కలక్టరుగారు అక్కడ పరిస్థితులను అర్థం చేసుకొని 3000 రూపాయలు యిచ్చారు. మరి యెందుకు యీ ఎలక్ట్రిసిటీ బోర్డు కూడా సానుభూతి చూపించి వీరి కుటుంబీకులకు హెచ్చుగా యివ్వడానికి ప్రయత్నం చేయరు

శ్రీ జి. రాజారాం :— ఈ విషయం వాస్తవమే. 18-11-75 న ఎస్. ఇ. గారు డైరక్టుగా ఆయనకు లెటర్ వ్రాసి యిది చట్టానికి విరుద్ధం, రూల్సుకు విరుద్ధం నీవు వ్రాయడానికి లేదు కదా అని ఆయనకు ఎక్స్‌ప్లనేషన్ కాల్ చేయడం జరిగింది. దీనికి ఆయన జవాబు వ్రాసినాడు. ఆ జవాబు 4-12-75 నాడు ఆయన గూడూరులో వ్రాసినాడు. ఆ జవాబు 5-12-1975 న 3-30 నిముషాలకు మరల ఎస్.ఇ కి అందింది ఈ మధ్యలోనే ఆయన 11 గంటలకు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్.ఇ. డైరక్టుగా వ్రాసినావు అని అడిగినమాట వాస్తవం. కాని అవి రోజూ జరుగుతూనే ఉంటాయి. దానివల్ల ఆత్మహత్య చేసుకోడానికి-అది పెద్దకారణం కాదు. ఆ ఎంక్వయిరీ డి. ఐ. జి. లెవెల్‌లో చేయించాము.

శ్రీ సి. వి. కె. రావు :— మనుష్యులు యెందుకు బలవంతంగా చచ్చిపోతూ ఉంటారు ? ఎప్పుడో ఒకప్పుడు చచ్చిపోతారు కదా. ఒకవేళ బ్రతికి ప్రజలకు ఏదైనా సేవ చేయవచ్చు కదా. ఈ విషయంలో బహుశః పాండురంగారావుగారు అతని కుటుంబాన్ని ప్రభుత్వం పోషించాలని కోరాడోయేమో. ఆ ఉద్దేశ్యంతో త్వరగా చచ్చిపోయాడు యేమో. . ఆ విషయంలో అతని కుటుంబానికి ప్రత్యేకమైన ఎక్కువ సహాయం చేయడానికి యెందుకు పూనుకోకూడదు ?

శ్రీ జి రాజారాం :— ఏమైనా ఆ మనిషి ఆత్మహత్య చేసుకోవడం దుస్సంఘటనే. అంతకన్నా యేమి చేయగలము. సాధ్యమైనంత ఆ ఫామిలీకి మన సహాయం అందచేస్తున్నాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— కలెక్టరుగారు స్థానిక పరిస్థితులను క్షుణ్ణంగా అర్థం చేసుకొని 3000 రూపాయలు డిస్‌క్రిషనరీ ఫండ్ నుంచి యిచ్చారు. మరి ఎలక్ట్రిసిటీ బోర్డువారు 1000 రూపాయలు మాత్రమే ఆ ఫామిలీకి యివ్వడము యెంతవరకు సమంజసంగా ఉంది ? మరి హెచ్చు యివ్వడానికి ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ జి. రాజారాం :— యూజ్‌వల్‌గా యిచ్చాము. తగిన సహాయం కొరకు ఆలోచిస్తుంది. ఇమ్మీడియట్‌గా ఎలక్ట్రిసిటీ బోర్డు ఆ ఫామిలీకి 1000 రూపాయలు శాంక్షన్ చేసింది.

## MARKET TANK AT KAKINADA

415—

*6690 Q.–Sri M. Nagi Reddy :—Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether the Government are aware of the fact that the water in the Market Tank at Kakinada is emitting bad smell and affecting the health of the public;

(b) whether the Executive Committee of the Jamat-e-Islami has requested the Government to fill-up the market-tank with sand and allot the area to small traders to set up shops; and

(c) if so, the action taken ?

The Minister for Municipal Adminietration (Sri Challa Subbarayudu) :—(a) The water in the market tank at Kakinada is not emitting bad smell and affeeting the health of the people.

(b) No Sir. But the Municipality has constructed 20 shop rooms on the southern bank of the Tank and they were leased out by the Municipality.

(c) Does not arise.

శ్రీ యం. నాగిరెడ్డి:— దీనివల్ల వాసన యేమి లేదని చెబుతున్నారు. ఆ స్థలంలో మార్కెటు కట్టి యీ జమాయిత్తు యిస్లామ్ ముస్లిమ్‌గా ఉన్నటువంటి యిది వరకు అక్కడ ఉంటున్నట్టివారికి మునిసిపాలిటీవారు కట్టేసి 5 కొట్లు అద్దెకు యిచ్చే దానికి కట్టి వారికి అద్దెకు యిస్తున్నారా ? మరి యెవరికి యిస్తున్నారో చెబుతారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— మున్సిపల్ షాప్ రూమ్స్ సంబంధించినంత వరకు కమర్షియల్ కాంప్లెక్స్ కనుక అద్దె యెవరు ఎక్కువ యిస్తే వారికే యిస్తాము. ఆక్షన్ పెడతాము.

శ్రీ సి. వి. కె. రావు :— అద్దె యెక్కువ యిస్తే యిస్తామని అంటున్నారు. కాకినాడ అందంగా ఉండే పట్టణం. ఈ అందంగా ఉండే పట్టణం చూడలేక ఆ చెరువును కప్పెట్టేసి వెస్టెడ్ యింట్రస్ట్‌కొరకు యీ దుకాణాలు కట్టి యివ్వడం జరుగుతోంది. ప్రభుత్వం జాగ్రత్త వహించి యిది ప్రధానమైనటువంటిది కనుక ఈ చెరువులో నీళ్ళు వాసనగా ఉంటే శుభ్రపరచాలి కాని చెరువులు కప్పెట్టకుండా ఉంటామని వాగ్దానం యిస్తుందా ? వేరే ఒక పెళ్ళిపందిరి కడతామని యింకొక చెరువు కప్పెట్టేస్తామని అంటే వేరే పెళ్ళిపందిరి భూమి మీద కట్టవచ్చును. నీళ్ళమీద కట్టవలసిన అవసరం యేమి ఉంది ? అందుచేత కాకినాడ పట్టణం అందవికారం చేయకుండా యీ ప్రభుత్వం పూనుకుంటుంటుందా, లేదా అని అడుగుతున్నాను.

శ్రీ చల్లా సుబ్బారాయుడు:— కాకినాడ పట్టణం మన రాష్ట్రంలో అందమైన పట్టణం అని ప్రఖ్యాతి ఉంది. ఆ ప్రఖ్యాతి పోగొట్టుకోకుండా సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తాము.

### GOPAVARAM TANK IN RAPURU TALUK

416—

*6667 Q.-Sri N. Venkataratnam Naidu (Rapur) :—Will the Minister for Minor Irrigation be pleased to state :

(a) whether it is a fact that the Gopavaram tank in Rapuru taluk, Nellore district has been newly constructed;

(b) whteher it is also a fact that the said tank is getting breached due to light rains since its construction;

(c) the year in which the tank was constructed and the number of times it has breached till now and the present condition of the said tank; and

(d) whether it is also a fact that the work is being entrusted to the same contractor since the construction of the said tank ?

The Minister for Minor Irrigation (Sri A. Venkat Reddy) :— (a) The construction of a tank across Nellavagu near Peddagopavaram (v) was taken up during 4/63 and was completed by 8/65.

(b) The tank breaches during 12/65, 11/66, 67 and 72 due to heavy rains only.

(c) The construction of tank was completed during 8/65 and since then, the tank breached four times (i.e. 12/65. 11/66, 67 and in the year 72). The breaches were closed and water was supplied in the year 1975.

(d) As per rules in vogue and as per G. O. Ms. No. 2322, dt. 29-5-1965, original construction and the breach closing work during 12/65 and the work repairs to S'weir in the year 1967 were entrusted to nominees of Panchayat Samithi, Podalkur. Nominee happened to be the same contractor on 2 occassions only and not all the times.
9-20 a.m. The breach occured during 11/66 was closed departmentally and the closing of breach occured during the year 1972 was entrusted to Sri G. Sreeramulu, Contractor after inviting tenders.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఆ కాంట్రాక్టరుకే రెండు పార్లు కాంట్రాక్టు యిచ్చారని చెప్పారు. గండి పడితే పూడిస్తే మళ్ళి గండి పడింది. మళ్ళి అదే కాంట్రాక్టరుకు ఎందుకు యిచ్చారు ? అనేదానికి సమాధానం చెప్పలేదు. రెండుసార్లు ఒకరికే ఎందుకు యిచ్చారు.

శ్రీ ఎ. వెంకటరెడ్డి :— ఒక సారి గండి పడినప్పుడు గురువారెడ్డి అనే ఆయనకు యిచ్చినారు, దానికి ఆయన తొందరగా పని చేయలేదు. దానిలో 5 అడుగులవరకు క్రిందభాగాన్ని పైన లూజ్‌గా ఉన్న దానిని రిపేర్ చేశారు. ఈ లోపల హెవీ రెయిన్స్‌వచ్చి దానివల్ల కొట్టుకుపోయింది. దానికి ఆయనకు కంపెన్‌సేషన్ పే చేయలేదు. ఆ వర్క్స్ డిపార్టుమెంటల్‌గా చేసారు అదీ కొట్టుకుపోతే మళ్ళీ గురువారెడ్డికి యిచ్చారు. అది బాగానే యున్నది. ఒకేసారి పే చేసినారు. రెండు పార్లు పే చేయలేదు.

VACANT POSTS OF 'MUKHYA SEVIKAS'

417—

* 6201 (B)-Q.—Sarvsri B. Rama Sarma, Vanka Satyanarayana, Mohd. Rajab Ali and P. Sanyasi Rao:—Will the Minister for Women Welfare be pleased to state:

(a) the number of Panchayat Samithis in which posts of 'Mukhya Sevikas' are kept vacant in the State;

(b) the reasons for keeping the said posts vacant;

(c) whether it is a fact that Welfare programmes of Women and Children have been paralysed due to non-filling of those posts; and

(d) the programmes proposed to be taken up in connection with the International Women's Year ?

The Minister for Women Welfare (Smt. M. Laxmi Devi):—

(a) 28.

(b) & (c) The posts are vacant for administrative reasons. The programmes have not been affected as in-charge arrangements were made to look after-work,

(d) A statement is placed on the Table of the House.

The Director of Women's Welfare has proposed the following programmes:—

(a) Cultural Programmes:

(i) To conduct competitions on cultural activities like Burrakathas, Folk Dances, Dramas, Baby Shows, Rangoli, Garment Making and Essay writing.

(ii) To encourage formation of as many Mahila Mandals as possible and to provide buildings for them and to conduct competitions between the Mahila Mandali and to pay incentive awards for best performance.

(iii) To start creches and Balawadies in Panchayat Samithis.

(b) Economic Programmes:

(i) To encourage self employment schemes to individuals, groups of individuals.

(ii) To start Andhra Pradesh Women's Financial Corporotion with a margin money of Rs. 10.00 lakhs.

(iii) To strengthen and diversify the existing trades in the State Homes and Service Homes of the Department of Women and Child Welfare in the State to provide more skills to the inmates.

(c) Programmes on providing Technical Education to Women with back ground of various levels of General Education:

To start a Women's Technical Education Institute to impart training to Educated Women in various trades like Diploma Course, Television Technology, Textile printing wood work, printing etc.

In G. O, Ms. No. 962, Employment and Social Welfare Department, dated 4-11-1975, orders were issued sanctioning the following schemes:—

(1) Inservice Training.

(2) Strengthening of Card Board and Leather Unit of Service Home, Hyderabad.

(3) Strengthening of Stationary units of Service Home, Hyderabad and State Home Rajahmundry.

(4) Strengthening of Units at State Home, Mahabubnagar.

(5) Strengthening of Units at Service Home, Ananthapur.

(6) Strengthening of R. M. G. Unit of State Home, Hydarabad.

(7) Strengthening Glass Ampoules Units of State Homes of Hyderabad and Rnjahmundry.

(8) Starting of Bangles and Mat Weaving Units at State Home, Hyderabad.

(9) Strengthening of Library at Directorate and Home for the Collegiate (destitute) Gtrls at Tirupat and Hyderabad.

(10) Syllabi preparation for the various institutions.

(11) Conducting of Women's Sports.

(12) Starting of anciliary Units of E.C.I.L.

(13) Starting of Pickle and Kitchen Powder Units in State Home, Hyderabad.

(14) Starting of Dairy and Poultry Units in State Home Hyderabad.

శ్రీ వి. శ్రీకృష్ణ :— ఈ ప్రోగ్రామ్స్‌లో గార్మెంట్ మేకింగ్ యిట్లాంటివి యిచ్చారు. యిప్పుడు గార్మెంట్ మాన్యుఫాక్చరింగ్ సెంటర్స్‌లో ఈ మధ్య క్లాత్ వగైరా యితరత్రా ఉపయోగపెట్టుకొని బ్యాగ్స్, పిల్లోకవర్స్ మాన్యుఫాక్చరింగ్ చేసి మార్కెట్‌లో అమ్ముకుంటూ, ఏవైతే ఆర్డర్ వచ్చాయో అవి చేయకుండా పట్టుకోబడి యిన్వెస్టిగేషన్‌లో యున్నదా ?

శ్రీమతి యం. లక్ష్మీదేవి:— స్టేట్ హోమ్ హైదరాబాదులో యున్నది. ప్రాఫిట్ ఏమీలేదు. 22 మంది ట్రెయినింగ్ పొందుతున్నారు 22 మందికి గాను మెషినరీస్ ఎక్కువ పెట్టడం జరిగింది. ఎక్కువమందికి ట్రెయినింగ్ యివ్వడానికి అవకాశం ఉండడానికి మెషినరీస్ ఎక్కువచేయడం జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ :— గార్మెంట్ మాన్యుఫాక్చరింగ్ సెంటర్స్‌లో క్లాత్ వస్త్రంయిచేసి పర్టిక్యులర్ వెరైటీస్ ప్రొడ్యూస్ చేయాలని యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చారు.

ఆ క్లాత్ అందుకు ఉపయోగపెట్టకుండా హాండ్ బాగ్స్,పిల్లోకవర్స్ చేసి అమ్ముకుంటూ ఉంటే వారి మీద కేస్ ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నదా ?

శ్రీమతి యం. లక్ష్మీదేవి :—ఇంతవరకు అటువంటి కేసెస్ ఏమి నోటీస్‌కు రాలేదు.

శ్రీ జి. కోటయ్య :— మంత్రిగారి టేబిల్ మీద స్టేట్ మెంట్ చూశాను. అంతర్జాతీయ మహిళాసంవత్సరంలో స్త్రీలు పురుషులతో సమాన హక్కులు కావాలని అంటున్నారు. స్త్రీలకు బస్‌లు నడిపేదానికి, కండక్టర్ ట్రెయినింగ్ ఎందుకు ప్రవేశ పెట్టలేదు. అలాంటిది ప్రవేశపెడతారా ?

శ్రీమతి యం. లక్ష్మీదేవి :— అలాంటిది ఏమిలేదు. సాధ్యమైనంతవరకు ఎక్కువ అవకాశాలు కల్పించటానికి ప్రయత్నాలు చేస్తాము.

Sri A. Sriramulu : We are told by the Minister that the posts have not been filled on account of administrative reasons. What are those administrative reasons ? How long are they going to hold the field and when will they be got over ?

శ్రీమతి ఎమ్. లక్ష్మీదేవి :—ట్రాన్స్‌ఫర్స్ చేయడం మూలాన 16 ఖాళీలు పడినాయి. డెత్ అండ్ రిటైర్‌మెంట్ మూలాన రెండు ఖాళీలు. అన్ లీవ్ పెండింగ్ జాయినింగ్స్ వల్ల 10 ఖాళీలు పడినాయి. వాటిని భర్తీ చేయడానికి యిమ్మీడియేట్‌గా గవర్నమెంట్ చర్య తీసుకోవడం జరిగింది. 6 పాయింట్ ఫార్ములా నిర్ణయం తీసుకొన్న వెంటనే చర్య తీసుకోబడుతుంది.

శ్రీ ఎ. శ్రీరాములు :—అడ్మినిస్ట్రేటివ్ రీజన్స్ ఏమిటి ? ఎంతకాలం అడ్మినిస్ట్రేటివ్ రీజన్స్ ఫీల్డ్‌లో ఉన్నాయి ? ఎంతకాలం పడుతుంది ?

శ్రీ జె. వెంగళరావు :—6 పాయింట్ ఫార్ములా క్లియర్ కావడం అయింది. అది క్లియర్ అయింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—16 ఖాళీలు ట్రాన్స్‌ఫర్స్ చేసినందువల్ల వచ్చినాయి అన్నారు. ట్రాన్స్‌ఫర్స్ వస్తే ఖాళీలు ఎట్లా వస్తాయి ? వి.డి.ఒ పోస్టులు. వుమెన్ పోస్టులు. చాల ఖాళీ ఉన్నాయి. అడిషనల్ పోస్టులు పెడితే ఆడవాళ్లు తోలేకుండా ఉన్నారు. వెంటనే భర్తీ చేస్తారా ? ట్రాన్స్‌ఫర్స్ వల్ల ఎట్లా ఖాళీలు వచ్చినాయి.

శ్రీ జె. వెంగళరావు :—అన్నీ ఫిలప్ అవుతాయి.

శ్రీ సి. వి. కె. రావు :—స్త్రీల శాఖకు మంత్రిణిగా ఉన్నారు. ముఖ్య సేవిక డిజిగ్నేషన్ విషయంలో సేవిక అనే టట్లయితే వుమన్ సర్వెంట్ అని. అది బాగా లేదు. స్త్రీలకు గౌరవ ప్రదం కాదు.

శ్రీ జె. వెంగళరావు :—మనం ప్రజా సేవకులము. వారు ప్రజా సేవికలు.

శ్రీ సి. వి. కె. రావు :—సేవకులు అని నెత్తిమీద కూర్చుంటున్నారు. ఈ సేవికల విషయంలో ముఖ్య సేవిక అని పెడితే బాగా ఉంటుంది. అది చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—చేస్తారు.

## FIXATION OF PURCHASE AND EXPORT PRICE FOR TOBACCO

418—

*7319 Q.—Sri Nissankararao Venkataratnam :—Will the Minister for Marketing be pleased to state :

(a) the minimum purchase price and export price fixed for tobacco by the Government;

(b) the price at which tobacco was purchased by traders from growers during the last season;

(c) whether it is a fact that big tobacco companies of Guntur colluded and purchased tobacco at a very low price and exported at a very high price during the last season; and

(d) the steps taken by the Government to prevent the above exploitation?

The Minister for Marketing (Sri P. Mahendranath):—(a) & (b) Statements are placed on the table of the House.

(c) No such information is available with the Department.

(d) Does not arise.

## STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

Clause Ia): No minimum purchase price was fixed by Government.

Following is statement showing the minimum export Prices for the year 1975 :—

| Grades | N.R.L. | R.L. | N.R.H. | R.H. | N.R.S. | R.S. |
|---|---|---|---|---|---|---|
| 1. | 1456 | 1601 | 1546 | 1668 | 1978 | 2149 |
| 2. | 1384 | 1523 | 1470 | 1588 | 1882 | 2046 |
| 3. | 1258 | 1388 | 1337 | 1448 | 1714 | 1866 |
| 4. | 1156 | 1278 | 1230 | 1335 | 1578 | 1721 |
| LBY/LG | 969 | 1077 | 1033 | 1127 | 1329 | 1454 |
| LBY2 | 746 | 845 | 806 | 887 | 1041 | 1145 |
| B/IMG | 566 | 644 | 609 | 679 | 791 | 878 |
| MG/DB | 346 | 421 | 384 | 454 | 521 | 588 |
| DG | 263 | 331 | 298 | 362 | 425 | 489 |
| PL/Bitts | 263 | 331 | 298 | 362 | 425 | 489 |
| Stem & Stem bits | — | 235 | — | — | — | — |
| Stem bits | — | 100 | — | — | — | — |
| AF | 1330 | 1465 | 1413 | 1528 | 1810 | 1969 |
| AS | 1300 | 1433 | 1382 | 1495 | 1770 | 1926 |
| AT | 1288 | 1420 | 1369 | 1482 | 1754 | 1909 |
| C | 1270 | 1401 | 1350 | 1462 | 1730 | 1884 |
| F | 1228 | 1356 | 1306 | 1415 | 1674 | 1824 |

| Grades | N.R.L. | R.L. | N.R.H. | R.H. | N.R.S. | R.S |
|---|---|---|---|---|---|---|
| S | 1198 | 1323 | 1274 | 1382 | 1634 | 1781 |
| T | 1168 | 1291 | 1243 | 1348 | 1594 | 1738 |
| 2(C) | 1384 | 1523 | 1470 | 1588 | 1882 | 2046 |
| 3(C) | 1258 | 1388 | 1337 | 1448 | 1714 | 1866 |
| 4(C) | 1126 | 1246 | 1198 | 1302 | 1538 | 1678 |
| LG(C) | 969 | 1077 | 1033 | 1127 | 1329 | 1454 |
| LBY(C) | 988 | 1098 | 1053 | 1254 | 1359 | 1481 |
| LBY2(C) | 753 | 845 | 806 | 887 | 1041 | 1145 |
| LMG(C) | 585 | 664 | 629 | 701 | 817 | 904 |
| B(C) | 585 | 664 | 629 | 701 | 817 | 905 |
| MG(C) | 331 | 405 | 370 | 439 | 505 | 571 |

N. RL :—Non-redried leaf, R. L:—Redried leaf N. R. S, Non-redried strips R.S. :—Redried strips, N..RH. Non-redried Hands R.H· Redried hands.

Footnote :—In the case of tobacco packed in wooden cases of Hogsheads 50 paiae per kilo will be added to the above prices. In the case of card board liners used in tobacco packing 15 paise per kilo will be added to the above prices.

Clause (b) :—Following is the statement showing the price at which tobacco as purchased by traders from growers during last season.

| Sl. No. | Grades | Range of prices per quintal in Rupees. 1973-74 | | 1974-75 | |
|---|---|---|---|---|---|
| | | Minimum | Maximum | Minimum | Maximum |
| 1. | 1v | 530 | 700 | 650 | 850 |
| 2. | 2v | 350 | 500 | 500 | 600 |
| 3. | 3v | 200 | 300 | 220 | 350 |
| 4. | 3/v/c | 530 | 680 | 660 | 820 |
| 5. | 5v | 140 | 320 | 225 | 325 |
| 6. | 6v | 60 | 175 | 130 | 210 |
| 7. | 8v | 4c | 120 | 80 | 175 |

శ్రీ ఎస్. వెంకటరత్నం :—ఈ క్వశ్చన్ వేసి చాలకాలం అయింది. దాదాపు సంవత్సరం కావస్తున్నది. యిన్‌ఫర్మేషన్ ఈజ్ నాట్ ఎవైలబుల్ అన్నారు. ఇది అందరికి తెలిసిన సంగతి. సీజన్ వచ్చేసరికి పెద్ద కంపెనీస్ అన్నీ కలిసి కాన్‌స్పిరెసి చేసి ధర పెరగకుండా చేసేటటువంటిది. గుంటూరులో అందరికి తెలిసిన విషయమే. ఇన్‌ఫర్మేషన్ రాలేదు అంటున్నారు. చెపుతారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ (అచ్చంపేట) :—పెద్ద ట్రేడర్స్ రైతులను దోపిడి చేస్తున్నారా ? చేస్తుంటే ఏమి చర్యలు తీసుకొన్నారని. దీనిలో చెప్పారు. ఎక్స్‌ప్లాయిటేషన్ జరిగినట్లు డిపార్టుమెంట్‌కు ఏమి సమాచారం అందలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మినిమమ్ ప్రైస్ ఏక్స్‌పోర్టర్స్; వారు బైటకు పంపేసుకోడానికి; ఫారెన్ పర్‌చేజర్స్ కొనడానికి ప్రైస్ ఫిక్స్ చేసినది. కాని ఎక్స్‌పోర్టు చేసేవారు ప్రోడ్యూసర్స్ దగ్గర నుంచి కొనడానికి ఏ ప్రైస్ ఫిక్స్ చేయలేదు. ఇక్కడ యిచ్చినటువంటి మినిమమ్ ఎక్స్‌పోర్టు ప్రైస్ రైతుల దగ్గర కొనే ప్రైస్ కంపేరిటివ్‌గా చూచేటట్లయితే మార్జిన్ ఎక్కువ ఉండడానికి అవకాశం కనబడుతున్నది. సెంట్రల్ గవర్నమెంట్ ప్రైస్ ఫిక్స్ చేసినది. మార్జినల్ ప్రైస్ వదలి పెట్టి ప్రొడ్యూసర్స్‌కు మినిమమ్ ప్రైస్ యిచ్చేదానికి స్టేట్ గవర్నమెంట్ టేకప్ చేస్తుందా ?

9-30 a.m. శ్రీ జె. వెంగళరావు:— ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుంది ? కేంద్ర ప్రభుత్వము వారు స్టెప్ ఇన్ కావాలి. వారు టొబాకో మార్కెటింగ్ బోర్డు అని పెట్టారు. అదంతా మూడు కంపెనీల చేతులలో ఉంది — ఇంపీరియల్ టొబాకో కంపెనీ, నవభారత్ ఇట్లా. వారు ప్రైస్ డిక్టేట్ చేస్తున్నారు; కేంద్ర ప్రభుత్వం ఇంటర్ ఫియర్ కావాలి. మనం ఏమి చేస్తాం ?

శ్రీ వి. శ్రీ కృష్ణ:— రాష్ట్ర ప్రభుత్వం సబ్జెక్టు కాదు. నిజమే. కేంద్ర ప్రభుత్వం మినిమం ఎక్స్‌పోర్టు ప్రైస్ ఫిక్స్ చేసారు. దానికి రీజనబుల్ మార్జిన్ వదలి పెట్టి ప్రొడ్యూసర్‌కు ఈ ప్రైస్‌కు తక్కువ కాకుండా ఇవ్వాలని మినిమం ప్రైస్ ఫిక్స్ చేయకపోవడం వల్ల ప్రొడ్యూసర్ ఫ్రీజ్ అవుతున్నాడు. ఆ విషయం రిప్రెజెంటు చేసారా ?

శ్రీ జె. వెంగళరావు:— ప్రభుత్వం ఎస్.టి.సి. ద్వారా కాక డైరెక్టుగా రైతుల నుండి కొనక పోవడంవల్ల ఈ బాధ వస్తున్నది. కేంద్ర ప్రభుత్వానికి వ్రాసాము.

### UN-EMPLOYED VETERINARY GRADUATES AND POST-GRADUATES

419—

*62169-(C) Q. Sarvasri U. A. Suryanarayana Raju and G. Krishnam Naidu :—Will the hon. Minister for Animal Husbandry be pleased to state :

(a) the number of B. V. Sc. and Post-graduates unemployed in the state as on to-day;

(b) the number of them that can be employed during 1975-76 and what are the plans of the Government for absorbing the rest of the unemployeed graduates and post-graduates ;

(c) whether the Government are thinking of reducing the number of seats in veterinary colleges in view of large number of un-employed graduates ; and

(d) whether it is under consideration of the Government to create intermediary posts between Veterinary Assistant Surgeons and and Civil Surgeons ?

The Minister for Handlooms (Sri K. V. Keshavulu) Deputised for the Minister for Animal Husbandry :-(a) Sir, at present 94 Veternary Graduates, including 4 post-graduates, are unemployed in the Andhra region. There are no Veterinary Graduates unemployed in the Telangana Region.

(b) 104 posts of Veterinary Assistant Surgeon have been sanctioned under different Schemes- Consequenton the filling up of certain posts in higher cadres, 58 posts of Veterinary Assistant Surgeon have arisen. Proposals to fill up 43 posts in higher cadres are under consideration of the Government and consequently 43 posts of Veterinary Assistant Surgeon will arise soon, Under the Centrally Sponsored Scheme, 12 posts of Project Officers in the cadre of Assistant Directors and 13 pasts of Assistant Project Officers in the cadre of Livestok Officers are being sanctioned, as a result 25 posts of Veterinary Assistant Surgeon will be available soon. So 162 posts of Veterinary Assistant Surgeon which have arisen are being filled up and 68 posts which will be available soon will also be filled up.

(c) No, Sir,

(d) No, Sir.

### EXTENDING OF INTENSIVE POULTRY DEVELPOMENT PROJECT TO ALL THE DISTRICTS

420—

*5822 Q.—Sri M. Nagi Reddy :— Will the Minister for Animal Husbandry be pleased to state :

(a) whether there is any proposal before the Government to extend the Intensive Poultry Development Project to all the districts in the state, and

(b) if so, whether the details of the scheme will be placed on the Table of the House ?

Sri K.V. Keshavulu :— (a) No, Sir.

(b) Does not arise.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Action taken on the Enquirry Report on Police Firing at Nellimerla Jute Mills.

420A—

S.N.Q. No. 7736-C Sri A. Sreeramulu :— Will the Chief Minister be pleased to state ;

(a) whether the report of Magisterial enquiry into the Police firing at the Nellimerla Jute Mill has been received and if so when ;

(b) the findings of the enquiry : and

(c) the action taken on these findings?

**The Chief Minister** (Sri J. Vengala Rao) :— (a) Yes, Sir. On 2-12-1975.

(b) and (c): The report is under examination.

Sri A Sriramulu :—At least in a nutshell. what are the findings of this Enquiry ?

శ్రీ జె. వెంగళరావు:— ఇంకా ఎగ్జామిన్ చేస్తున్నాం. ఫైనలైజ్ కాకుండా చెప్పలేను.

శ్రీ ఎ. శ్రీరాములు:— ప్రభుత్వం ఎగ్జామిన్ చేసి నిర్ణయం తీసుకోవచ్చును. వారి ఫైండింగ్స్ ఏమిటి ? పోలీసు ఫైరింగ్ జస్టిఫైడ్ అన్నారా ?

శ్రీ జె. వెంగళరావు :— జస్టిఫైడ్ అన్నారు. ఫైనలైజ్ ఐన తరువాత డిటెల్స్ చెబుతాను.

## RETRENCHMENT OF STAFF IN LOWER SILERU PROJECT

420B.—

S.N.Q. No. 7735-K Sri Nallapareddi Sreenivasulreddi :—Will the Minister for Power be pleased to state:

(a) whether it is a fact that about 3500 workers and 200 Ministerial Employees will be retrenched or some of them reverted due to the closure of work in Lower Sileru Projeet : and

(b) whether alternate arrangements will be made to provide jobs to the retrenched persons, if so, when and where?

**The minister for power** (Sri G. Raja Ram) :— (a) The works at Lower Sileru Project are at various stages of execution. The extent to which the existing number of employees in all categores can be retained is being examined.

(b) It will not be possible to absorb all thc existing employees.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— మొదటి దశ పూర్తి ఐనది. 100 మె.వా. యూనిటును కె. సి. పంత్ గారు ప్రారంభించారు. ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యాన మొదటి దశ తరువాత ఎంతమంది వర్కర్లు, ఇంజనీర్లు, మినిస్టీరియల్ సిబ్బందిని రిట్రెంచ్ చేస్తున్నారు? దానికి అంచనా వేసి ఉండాలి కదా. వారికి ఆల్టర్నేట్ ఎరేంజ్‌మెంట్సు ఏమి చేస్తున్నారు.

శ్రీ జి. రాజారాం :— నేను మనవి చేసాను. ఎంతమంది రిట్రెంచ్ అవ్వతారనేది ఇంకా ఎగ్జామినేషనులో ఉంది. ఫైనలైజ్ ఐన తరువాత చెప్పగలుగుతాం. ఆల్టర్నేటు ఎరేంజిమెంటు గురించి—It will not be possible to absorb all th existing employees.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— లోయరు సీలేరులోనే ఎబ్సార్బ్ చేయాలని నేను చెప్పడం లేదు. ఎలక్ట్రిసిటీ బోర్డు క్రింద ఎన్నో ఇతర ప్రాజెక్టులు ఉన్నాయి వేరే ఎక్కడైనా వారిని ఎబ్సార్బ్ చేస్తారా ? 3500 మంది వర్కర్లు నిరుద్యోగులు కాబోతున్నారు. సీలేరులోని మిగతా ఫేజ్ లోనైనా ఎబ్సార్బ్ చేసుకుంటారా?

శ్రీ జి. రాజారాం:—85 శాతం వరకు సివిల్ వర్క్సు పూర్తి ఐనవి. రెండవ దశలో ఎలక్ట్రిక్ వర్క్సు ఉన్నాయి. అంటే ప్లాంటు ఎరక్షన్ మొదలైనవి. వారిని అక్కడనుంచి తీయక తప్పదు. వర్క్ ఛార్జ్డ్ ఉద్యోగుల విషయములో ఒక పద్ధతి ఉంది. వేరే వర్క్సు వచ్చినపుడు వారికి ప్రాధాన్యత ఇచ్చి తీసుకోవడము ఉంటుంది.

Where ever in the other works, we can absorb, we will absorb. If there is no work, we do not absorb.

శ్రీ ఎన్. వెంకటరత్నం:— సివిల్ వర్క్సు ఐపోయాయి అన్నారు. కాన్సిక్వెన్షియల్‌గా కొంతమంది రిట్రెంచ్ అవుతారు కదా. వ్రాత పూర్వకంగా కాక పోయినా ఓరల్‌లుగా చెప్పినట్లున్నారు. వారు ప్రభుత్వాని రిప్రెజెంటు చేసుకున్నారు. 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని వేరే ప్రొవిజన్ చూపించాలని చెప్పుకున్నారు. అవి ప్రభుత్వానికి అందినవా? సివిల్ వర్క్సు ఐ పోవడం మూలంగా ఎంతమందిని రిట్రెంచ్ చేస్తున్నారు?

శ్రీ జి. రాజారాం:— నేను మనవి చేసాను. వారు రిప్రెజెంటు చేస్తున్నారు. నేను అక్కడకు పోయినప్పుడు కూడా చెప్పాము. ఎవరికైనా తెలిసిన విషయమే. పని లేదు కనుక రిట్రెంచ్‌మెంటు వస్తుందని వారికి తెలుసు. అందరికి తెలుసు. ఎంత మందిని తీసివేయవలసి వస్తుందనేది ఎగ్జామినేషనులో ఉంది. వేరే ఎక్కడైనా తీసుకోవలసివస్తే వారికి టాప్ ప్రయారటీ ఇచ్చి తీసుకుంటారు.

శ్రీ వంకా సత్యనారాయణ:— మంత్రిగారు చాలా జనరల్‌గా చెబుతున్నారు.

మిస్టర్ స్పీకరు:— అంతకంటె ఏమి చెబుతారు? He cannot commit himself. He will examine the whole thing.

శ్రీ వంకా సత్యనారాయణ:— స్పెసిఫిక్‌గా అడిగినప్పుడు స్పెసిఫిక్‌గా చెప్పరేమి? ఈ వర్క్సు కంప్లీటైనప్పుడు ఎంత మంది రిట్రెంచ్ అవుతారో వారిని గురించి వేరే స్కీము లేదా? ఉన్నప్పుడు వారిని ఎబ్‌సార్బు చేసే ఆలోచన వస్తుంది. మూకుమ్మడిగా తీసివేస్తే ఆందోళన వస్తుంది. అట్లా కాకుండా ప్లాన్‌గా చేస్తే ఇబ్బంది లేదు. అసలు ప్లానే లేదా?

శ్రీ జి. రాజారాం:— తొందరగా తీసివేస్తే బాధ ఉంటుందనే బాగా ఆలోచన 9-40. a.m. జరుగుతోంది. వీలైనంత మందికి బాధ కలుగకుండా ఉండడానికి ఎంతమందిని ఎబ్‌సార్బు చేయగలమనేది క్షుణ్ణంగా ఆలోచిస్తున్నాం.

## ANNOUNCEMENT

re: Sri P. Ravindra reddy M.L.A. joing the Congress Party.

Mr. Speaker:—I am to announce to the House that Sri P. Ravindra reddy, Member from Gorantla Constituency has joined the Congress.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : The danger of communal riots in Mirsagar village due to the illegal occupation of land in S. No. 134/20.

శ్రీ కె. రంగాదాస్ (కొల్లాపూర్) :—అధ్యక్షా, హైదరాబాదుకి సమీపంగా షైలారు దేవిపల్లి పంచాయతిలో మీరు సాగర్ అనే గ్రామం ఉంది. ఇది అర్బన్ తాలూక హైదరాబాదు జిల్లాకు చెందిన గ్రామం ఇది. ఈ గ్రామంలో ?80 ఎకరాల భూమి సర్వే నంబరు 134/20 సాలారుజంగు భూమి అని వివాదం నడుస్తున్నట్లు విన్నాము. ఆ భూమిని ఒకరు 45 మంది రైతులకు అమ్మిన కారణం చేత దాదాపు 20 సంవత్సరాల నుంచి ఆ రైతులు తమ స్వాధీనంలో ఉంచుకొని వ్యవసాయం చేస్తూ ఉన్నారు. వాళ్లను అక్కడ నుంచి నెట్టేసి అమాంతంగ ఒక మిలటరీ క్యాంపు పెట్టినట్లు ప్రత్యేకం ఒక వర్గానికి చెందినవారు 4,000 గుడిశెలు 8 రోజులలోనే వేశారు. దీనికి సంబంధించిన ఏ పార్టీ వాళ్లు కాకుండా మూడవ వ్యక్తి ఇందులో ఇన్‌వాల్వ్ అయి ఈ సమాచారం తెలుసుకోవడం కొరకు నేను కాల్ అటెన్షన్ నోటీసు ఇచ్చే వరకి 1000 గుడిశెలు, ఆ తరువాత 3000 ఈ రకంగా మార్చి 4వ తేదీనాటికి 4000 టెంపరరీ షెడ్డులు వేయడం జరిగింది. ఆ సందర్భంలో రైతులకు వాళ్లకు దెబ్బలాటలు కూడా కొన్ని జరిగినాయి. అవి తీవ్రతరంగా అయ్యే పరిస్థితిలో ప్రభుత్వ దృష్టికి తీసుకురాగా అలాంటివి జరగకుండా చూడడానికి పోలీసుకి ఉత్తర్వు చేశారు. అయితే ఆ పోలీసు వాళ్లు కూడా దానిని అరికట్టిన పరిస్థితి కనబడ లేదు. పోలీసు అక్కడకు వెళ్లి కూర్చున్న తరువాతనే ఇంకా కొన్ని షెడ్డులు వేసినట్లు సమాచారం అందింది. మరి దానివల్ల పరిస్థితి చేయి దాటక ముందే. మత కలహాలు చెలరేగక ముందే దానిని అదుపులోకి తెచ్చి ఆ టెంపరరీ షెడ్డులను తీసివేసి లీగల్‌గా ఆ భూమికి సంబంధించిన వాళ్లకి ఆ భూమిని స్వాధీనం చేస్తే అర్థం ఉందిగాని లేకపోతే హైదరాబాదులో హట్స్ యూనియన్ అని పేరుపెట్టుకొని స్థలాలు ఆక్యుపై చేసి వివాదాలకు కారణం చేస్తున్న పద్ధతిలోనే హైదరాబాదు సమీపంలో కూడా ఆక్యుపై చేసుకోవచ్చు అనే ఉద్దేశంతో ఇట్లా చేస్తున్నారు. కాబట్టి దానిని అరికట్టి టెంపరరీగా వేసిన షెడ్లను తొలగించి అక్కడ ప్రశాంతత ఏర్పడాలని కోరుతూ ఈ విషయంలో ముఖ్యమంత్రిగారిని ఏదైనా స్టేటుమెంటు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—వేసినవన్నీ ప్రశాంతంగా ఖాళీ చేయబడ్డాయి. ఇప్పుడు అక్కడ ఏమీ గుడిశెలు లేవు. అక్కడ ఆందోళన లేదు. అది ఎవరి జాగీరు భూమీ కాదు. ప్రభుత్వ భూమి. అర్బన్ సీలింగు వస్తుందనే ఉద్దేశంతో కొంత మంది మధ్య దళారీలు ఒక్కొక్కరి దగ్గర 25 నుండి 50 రూపాయలు పుచ్చుకొని ఈ రకమైన కార్యక్రమం చేస్తున్నారు. ఈ దళారీలందరినీ కఠినంగా శిక్షించాలని ప్రత్యేకంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అక్కడ పోలీసు పికెటు కూడా ఒకటి వేయడం జరిగింది.

re : The urgent need to issue the Pattadar pass books to the ryots.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) అధ్యక్షా:—ఆంధ్ర ప్రాంతంలో రైతుల దగ్గర రికార్డ్సు ఆఫ్ రైట్స్ అంటూ ఏమీ లేవు. పట్టాదారులకు పాస్ బుక్సు ఇవ్వమని పదే పదే ఈ సభ దృష్టికి తీసుకు వచ్చాము. పట్టాదారు పాస్ బుక్ అంటే కనీసం ఆ రైతుయొక్క పేరు, గ్రామం పేరు సర్వే నంబరు, విస్తీర్ణం దానియొక్క క్లాసిఫికేషన్, బౌండరీసు తో బాటు ఒక పుస్తకం తయారు చేసి రైతుకి ఇచ్చినట్లయితే అతని ఆస్తి ఎంత విలువ తెలుస్తుంది. దాన్ని ఎక్కడైన జూయల్రీ తాకట్టు పెట్టినట్లుగా బ్యాంకులో పెట్టి డబ్బు తీసుకునే అవకాశాలుంటాయి. ఈ పుస్తకాలు ఇస్తామని ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఎస్యూరెన్సు ఇస్తూనే ఉంది. అవి వెంటనే ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ రెవిన్యూ మినిష్టరుగారిని ఒక హామీ ఇవ్వమని కోరుతున్నాను.

Sri P. Narasa Reddy :— Tha Pettadar Pass Book was evolved and introduced in Andhra Districts to start with, in G. O. Ms. No. 1354, Revenue, dated 2-4-1960. The Government extended the Pattadar Pass Books system to Telangana districts also in G. O. Ms. No. 365, Revenue, dated 6-3-1963. Subsequently in G. O. Ms. No. 893 Revenue dated 19-6-1965, in cancellation of the previous orders, Land Revenue Pass Book was introduced by including some additional columns.

In G. O. Ms. No. 617, Revenue; dt. 6-7-1971 orders were issued that the existing Pattadar Pass Books or Land Revenue Pass Books already printed should be issued to the ryots on provisional basis, and when the record of rights is brought upto-date, final (Statutory) Pass Books will be issued to the ryots then. The implimentation of the Record of Rights Act has been deferred till the Ceiling Law is implemented.

The existing Pattadar Pass Books give details among other things the classification of land (dry or wet) in possession of a Pattadar, total extent held by him and total demand payable by him.

So far, 19.87 lakhs of Pass books have been distributed to the ryots by the Collectors. The Collectors have also been requested to take special steps to see that existing available pass books are issued to the ryots as early as possible and to see that collection of Land Revenue etc., from the Pattadars are recorded therein.

The question of evolving a Pass book on the pattern of Punjab pass book and other pass books is also under consideration of the Government.

శ్రీ డి. వెంకటేశం :—ప్రస్తుతం ఇచ్చినటువంటి పాస్ పుస్తకాలలో డిటెయిల్సు ఏమీ లేవు. రూపాయి తీసుకుని ఇస్తున్నారు. అది డిఫెక్టివ్‌గా ఉన్నదని ఈ సభలో ఒప్పుకున్నారు. ఇప్పటికే కొన్ని పుస్తకాలు అమ్మినారు. కొన్ని అమ్ముడు పోలేదు.

డిఫెక్టులు రెక్టిఫై చేసి వేరే పాస్ బుక్కులు ఇస్తామన్నారు. ఇప్పుడు స్టేట్యూటరీ పాస్ బుక్‌లో ఏమేమి డిటేల్స్ ఉంటాయి. పంజాబు స్టేటులో ఏ విధంగా ఉన్నాయి? ఈ వివరాలు తెలియ చేస్తారా?

శ్రీ పి. నర్సారెడ్డి:— ఫైనలైజ్ చేయలేదు పంజాబు పాసుబుక్‌లో లాండు సర్వే, స్కెచ్ వేల్యుయేషను, తరము అన్ని వ్రాసి ఉన్నాయి. అది పెద్దది. 25 పేజీలు ఉన్నది. అది మేము ఇప్పుడు చూస్తున్నాము. మన పాసు బుక్‌లో 14 కాలములు ఉన్నాయి. పట్టేదారు పేరు, స్టేటస్ ఆఫ్ ది ఎంజాయర్, సర్వే నంబరు, సబ్ డివిజను, క్లాసిఫికేషను, మొత్తం ఎక్స్‌టెంట్ హెల్డ్ బై ది ఎంజాయర్, వాటరు రేటు, టోటల్ ఎసెసుమెంటు ఇవన్నీ ఇందులో ఉన్నాయి. తరువాత గత సంవత్సరం పవరించాము.

To increase some more miles upto 20— in view of the land Ceiling law and Record of Rights Act which was brought in effect in Andhra area also it is deferred for the present for few months.

## PAPER LAID ON THE TABLE

## ANNUAL REPORT & AUDIT REPORT OF THE A.P. STATE POLICE HOUSING CORPORATION LIMITED, HYDERABAD FOR THE YEAR ENDED 30-6-1973

Sri J. Vengal Rao :— Sir, I beg to lay on the Table :

"A copy of the Annual Report on the working of the Andhra Pradesh State Police Housing Corporation Limited, Hyderaqad together with the Audit report for the year ended 30-6-1973 as required under section 619-A of the Companies Act, 1956, as subsequently amended."

Mr. Speaker : — Paper laid on the Table.

## PAPERS PLACED ON THE TABLE

## (1) NOTE ON THE CASES FILED AGAINST SRI THAKUR V. HARI PRASAD

Sri J. Vengala Rao :— Sir, I beg to place on the Table : —

"A copy of the note on the cases filed against Sri Thakur V. Hari Prasad with reference to the assurance given on 6-2-1976 while answering the L. A. Q. No. 6205-0 (Starred)."

Mr. Speaker :— Paper Placed on the Table.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE VIDE L.A.Q. NO. 6205-0* BY SRI VANKA SATYANARAYANA AND OTHERS.

10 Criminal cases, the details of which are furnished below, are pending in the Court of III Metropolitan Magistrate, Hyderabad against Tahkur V. Hari Prasad former Honorary Secretary of Andhra Pradesh Welfare Fund and the co-accused;

(1) C.C.No. 498/75:- It was filed in the Court of VI City Magistrate, Hyderabad against Thakur V. Hari Prasad alone under section 409 I. P. C. It relates to misappropriation of an amount of Rs. 1,87,000 pertaining to 'Viswabharathi Socio, Cultural Service League'.

(2) C.C. 493/75:- It was filed in the Court of the VI City Magistrate, Hyderabad on 3-8-1971 against Thakur V. Hari Prasad alone under section 409 and 477-I.P.C. This case relates to misappropriation of amount of Rs. 37,003 entrusted to him in his capacity as Honorary Secretary of Viswabharathi Socio Cultural Service League, Andhra Pradesh State Council for Child Welfare and Andhra Pradesh Welfare Fund.

(3) C.C. 494/75:- It was filed on 3-8-1971 in the Court of the VI City Magistrate, Hyderabad under section 420, 477-A I. P. C. against Thakur V. Hari Prasad alone. It pertains to submission of false bils and causing wrongful loss, to the Andhra Pradesh State Welfare Fund to a tune of Rs. 10,479-44 and gaining wrongfully to that extent.

(4) C. C. No. 495/75:—It was filed on 3-8-1971 against Thakur V. Hari Prasad alone under section 409, and 477-A I. P. C. in the Court of the VI City Magistrate, Hyderabad. It pertains to falsification of records and misappropriation of a sum of Rs. 51,000 committed during 1969-70.

(5) C.C.No. 496/75:—It was filed on 3-8-1971 in the Court of VI City Magistrate, Hyderabad against Thakur V. Hari Prasad alone under section 420 and 477-A I.P.C. This case relates to falsification of records and cheating to the tune of Rs. 13,184-00 pertaining to the Andhra Pradesh Welfare Fund.

(6) C.C.No. 497/75:—It was filed on 3-8-1971 against Thakur V. Hari Prasad alone under section 409 I. P. C. in the VI City Magistrate Court, Hyderabad. This case pertain to misappropriation of amount of Rs. 11,000 committed between March, 1970 and January, 1971 by the accused who purported to start a college by name Brahmananda Reddy Post Graduate College in Indian Languages.

(7) C.C.No. 499/75:—It was filed on 3-8-1971 in the Court of VI City Magistrate, Hyderabad against Thakur V. Hari Prasad S. Diwakar Chetty, Joint Secretary of Kannada Natya Ranga, Hyderabad, K. Gundu Rao, Vice-President, Kannada Natya Ranga under sections 120-B, 409, 420 I.P.C. r/w 109, 467 and 471 I.P.C. This case relates to misappropriation of amounts totalling to Rs. 7,80,000 collected by selling Raffle tickets in an unauthorised manner and appropriating the commission amounts.

(8) C. C. No. 501/75:—Charge sheet in this case was filed on 8-7-71 in the Court of VI City Magistrate against Thakur V. Hari Prasad alone under sections 409, 467 and 471 I.P.C. This case relates to forgery and misappropriation of funds collected in conection with the 'Film Star Nite' arranged on 22-3-1970 at Fateh Maiden Hyderabad and the alleged amount misappropriated is Rs. 40,318-68 Ps.

(9) C. C. No. 500/75 P—It was filed on 25-9-1971 in the Court of VI City Magistrate, Hyderabad against Thakur V. Hari Prasad alone under sections 420, 467 and 471 I.P.C. This case relates forgery and wrongful loss caused to the Andhra Pradesh Welfare Fund to a tune of Rs. 17,304/-.

(10) C. C. 492/75:—It was filed in the Court of the VI City Magistrate, Hyderabad on 3-8-1971 against Thakur V. Hari Prasad alone under sections 409, 465, 471. 477-A and 201 I.P.C. This case relates to misappropriation and falsification of records of one Raffle ticket pertaining to the Andhra Pradesh Welfare Fund and thus getting a benefit wrongfully of an amount of Rs. 10,000/-

The above 10 cases are posted to 1-3-1976 to 6-3-1976 for examination of witnesses.

The following two Criminal Cases filed against Thakur V. Hari Prasad were discharged by the VI City Magistrate, Hyderabad on 14-4-1972 on the ground that the charges are not maintainable:—

(1) C. C. 2697/71:—It was filed in the Court of the VI City Magistrate, Court, Hyderabad on 19-8-1971 against Thakur V. Hari Prasad alone under sections 409 and 477-A I.P.C. It pertains to falsification of records misappropriation of an amount of Rs. 20,000/-.

(2) C. C. 3367/71:—It was filed in the Court of the VI City Magistrate, Hyderabad on 25-10-1971 against Thakur V. Hari Prasad and Mohanlal Pirmal, a Businessman of Bombay under sections 409, 420 and 477-A I.P.C. This case relates to falsification of records cheating and misappropriation of amount to the tune of Rs. 1,00,000/-.

The revision petition filed against the order of discharge in C. C. No. 2697/71 was rejected by the High Court.

## STATEMNT ON THE SUSPENSION OF THE THREE OFFICERS OF THE ANDHRA PRADESH WELFARE FUND

Sri J. Vengala Rao :— Sir, I beg to place on the Table : "A copy of the statement on the Assurance No. 313 partaining to the suspension of the three officers of the Andhra Pradesh Welfare fund."

Mr. Speaker ;— Paper placed on the Table.

## PAPER PLACED ON THE TABLE OF THE HOUSE (ASSEMBLY) WITH REFERENCE TO (ASSURANCE No.313 ARISING OUT OF) L.A.Q. 2-Y, BY SMT.J.ESHWARI BAI AND OTHER M.L.As.

The three Officers of the Andhra Pradesh Welfare Fund viz., (1) Sri D.B.A.S. Sastry, Accounts Officer, (2) Sri K. Narasa Raju, Public Relations Officer, (3) Sri M. Jayaram, Section officer were suspended after they were taken as witness in the Criminal cases against the then Honorary Secretary of the Andhra Pradesh Welfare Fund.

All the three employes have since been reinstated on 2-5-1973 as the Chairman, Andhra Pradesh Welfare Fund who had kept them under suspension had no power to do so under the constitution of the Andhra Pradesh Welfare Fund.

J. VENGALA RAO
Chief Minister.

## GOVERNMENT BILLS

### The A.P. (Andhra Area) Town Planning (Amendment) Bill, 1976.

Sri Challa Subbarayudu :— Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh (Andhra Area) Town Planning (Amendment) Bill, 1976." 9-50a.m.

Mr. Speaker :— Motion moved.

Mr. Speoker :— The question is :

"That leave be granted to introduce the Andhara Pradesh (Andhra Area) Town Planning (Amendment) Bill, 1976"

The Motion was adopted and the Bill was introduced.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1976-77

### Voting of Demands for Grants

| | | |
|---|---|---|
| Demand No. XXXIII | .. | Co-operation. |
| Demand No. XXXIV | .. | Agrciulture. |
| Demand No. XXXVI | .. | Animal Husbandry. |
| Demand No. XXXVII | .. | Dairy Development. |
| Demand No. XXXvIII | .. | Fisheries. |
| Demand No. XXXIX | .. | Forests. |

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (గూడూరు) :— అధ్యక్షా, మన చేపల మంత్రి గారు, మునుస్వామి గారు, డైరక్టర్ ఆఫ్ ఫిషరీస్‌లో ఒక మంచి స్టాఫు ఏర్పాటు

చేశారు. చేపలు మంచి ఆహారమని ఋజువు చేయడానికి మంత్రిగారు ఆ ఏర్పాటు చేసినందుకు అభినందనీయులు. డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్‌లో ఏర్పాటు చేసినటువంటి కేంటీనే కాకుండా ఈ శాసన సభాప్రాంగణంలో కూడా ఒక స్టాలు ఏర్పాటు చేసినారు కాని ఆ స్టాలు కొ స్త బహిరంగంగా ఉన్నందువల్ల అక్కడపోయి కూర్చొని అక్కడ తినడానికి సిగ్గు పడుతున్నారు. స్పీకరుగారు దాని చుట్టూ ఒక కవరింగు ఇచ్చి ఒక చిన్న ప్లగ్ ఏర్పాటు చేసినట్లయితే హీటరు పెట్టుకోడానికి ఎప్పుడూ వేడిగా చేపలు తినడానికి అవకాశం ఉంటుంది. ఆ ఏర్పాటు చేయాలని నేను అర్థిస్తున్నాను. వారి రేటు యెక్కువ యేమీ లేదు. ఈ రేటు అన్యాయం అయిన రేటు కాదు. అది రుచికరంగా కూడా ఉంది. అందువల్ల సభ్యులందరూ ఒకసారి డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ కేంటీన్‌లో తిని చూడగలిగినట్లయితే నిజంగా చేపలు న్యూట్రిషన్ ఫుడ్ అని, మంచి ఆహారం అని, బాగా జీర్ణం అవుతుందని, రుచికరంగా ఉంటుందని అర్థం అవుతుంది. వీలుంటే ఎమ్. ఎల్. ఏస్ క్వార్టర్స్‌లో కూడా ఫిషరీస్ కేంటీన్ యేర్పాటు చేయగలిగితే బాగుంటుందని సూచిస్తున్నాను. ఇక చేపలకు సంబంధించి దీనిని మనం ఆహారం అని గుర్తించగలిగితే రాష్ట్ర ప్రభుత్వం కూడా దానికి ప్రత్యేక మైన సౌకర్యాలు కల్గించగలిగితే బాగుంటుంది. రాష్ట్రంలో ఫిషరీస్ డెవలప్‌మెంట్‌కు ప్రత్యేకమైన పరిస్థితులు కల్పించగలిగితే బాగుంటుంది. రాష్ట్ర బడ్జెటులో దీనికి ప్రత్యేక మైన కేటాయింపులు చేయగలిగితే బాగుంటుందని సూచిస్తున్నాను. మనకు కోస్టల్ బెల్ట్ యెక్కువగా ఉంది. కేరళ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రాన్స్ కాని ఫిష్ కాని పూర్తిగా పట్టివేసింది. అక్కడ ఉన్న రాష్ట్ర ప్రభుత్వమే. మనకు ఉన్నటువంటి కోస్టల్ బెల్ట్‌లో మన రాష్ట్రప్రభుత్వం అక్కడ ఉన్న చేపలు కాని, రొయ్యలు కాని పట్టలేదని స్పష్టమైన విషయం ముఖ్యంగా పులికాట్ లేక్ అభివృద్ధి చేయడానికి వీలు ఉన్న ప్రాంతం. ఈ ఫిషరీస్ డెవలప్‌మెంట్‌కు చాలా ఉపయోగ పడేటటువంటి ప్రాంతం. మరి డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్, జయరాం గారు ఒక పథకం తయారు చేసి ఉన్నారు. ఆ పథకం యేమిటో రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి అక్కడ ఉన్నటు వంటి స్థానిక శాసన సభ్యులను పిలిచి పరిశీలించి, ఆ పథకాన్ని మంజూరు చేసి ఫిషరీస్ డిపార్టుమెంటు ప్రోగామ్ పులికాట్ లేక్‌లో తీసుకు రాగలిగితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఒకప్పుడు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు రెండూ కూడా జాయింట్ వెంచర్‌గా యేదో ఒక పథకం తీసుకోవాలని ప్రతిపాదనఉంది. ఆ ప్రతి పాదన యిప్పుడేమైనదో తెలియదు. ఇప్పుడున్న ప్రతిపాదన యేమిటోయిక్కడ వున్న స్థానిక సభ్యులతో అయినా చర్చించి వెంటనే ఆపథకాలు తీసుకుంటే బాగుంటుంది. మరి విశాఖపట్టణం నుంచి తడ దాకా ఉన్నటువంటి చేపలు కాని, ప్రాన్స్ కాని వెంటనే పట్టగలిగితే బాగుంటుంది. విదేశాల వారు కూడా మన బోర్డర్స్ లోకి వచ్చి వీటిని పట్టుకొని పోతున్నారని వదంతి కూడా ఉంది అటువంటి పరిస్థితి జరిగితే అది ఘోరమైన విషయం. మనకు ప్రాన్స్‌తో ముఖ్యంగా ఫారిన్ ఎక్స్ చేంజ్ విషయం ఉంది. ఈ రొయ్యలకు ధర కూడా విపరీతంగా పెరిగిపోతోంది. అందువల్ల దీనికి ప్రత్యేకమైన శ్రద్ధను తీసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభు

త్స్యానికి వచ్చే ఆదాయాన్ని పెంచుకోడమే కాకుండా ప్రజలకు న్యూట్రిటిన్ ఫుడ్ సప్లయి చేసే అవకాశాన్ని ప్రసాదించాలని కూడా కోరుతున్నాను. మెరైన్ ఫిషర్ మెన్ కాని, యిన్‌లాండ్ ఫిషర్ మెన్‌కు కాని యింతకు ముందు ఎక్కువగా లాగ్స్ మీద సబ్సిడీ యిచ్చే వారు, నైలాన్ నెట్స్ మీద సబ్సిడీ యిచ్చే వారు. యీ విధంగా బోట్స్‌కు కూడా సబ్సిడీ యిచ్చే వారు. ఇప్పుడా సబ్సిడీలు వారికి తగ్గించేశారు. వారికి సరఫరా చేసే మార్గాలు కూడా తగ్గించేశారు. అట్లా తగ్గించడంవల్ల ముఖ్యంగా మెరైన్ యెక్కువ బాధలకు గురి అవుతున్నారు. బోట్స్ కొనాలన్నా, లాగ్స్ కొనాలన్నా, నైలాన్ నూలు కొనాలన్నా అది చిన్న విషయం. సబ్సిడీ లేకపోతే సబ్సిడీతో కూడుకున్నటువంటి ఋణాలు మంజూరు చేయగలిగితే బాగుంటుంది. లోన్స్ విరివిగా మంజూరుచేసే సౌకర్యాలన్నీ వారికి కల్పించాలని కోరుతున్నాను. ముఖ్యంగా షెడ్యూల్డ్ కాస్ట్ షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు విద్య విషయంలో కాని, ఉద్యోగం విషయంలో కాని, ఎసైన్‌మెంట్ ఆఫ్ లాండ్స్ విషయంలో కాని. స్కాలర్ షిప్ విషయంతో కాని దేనిలో అయినా కాని యే విధంగా సదుపాయం చేస్తున్నామో అట్లాగే యీ బెస్తలు, మెరైన్ ఫిషర్ మెన్‌కు యీ సదుపాయం కలిగేటట్లు చూడవలసిన బాధ్యత మన రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. అవసరమయితే కేంద్రప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి అయినా సరే వాళ్లను షెడ్యూల్డ్ కాస్ట్స్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ జాబితాలో చేర్చుకోగలిగితే బాగుంటుంది. ఒకవేళ వాళ్లను జాబితాలో చేర్చుకోలేకపోయినా ఆ సదుపాయాలనైనా వారికి సమానంగా కల్పించగలిగితే బాగుంటుంది. ఈ కోస్టల్ ఫిషర్ మెన్‌కు రోడ్స్ లేవు. వారు బ్రేక్ వాటర్ దాటిపోవలసిన గ్రామాలు అనేకం ఉన్నాయి. మరియు వారు పడవలలో పోవలసిన గ్రామాలు చాలా ఉన్నాయి. వారికి కొన్ని చోట్ల కూడా బకింగ్‌హామ్ కెనాల్స్ దాటవలసినచోట ఫ్లయోవర్ బ్రిడ్జెస్ కట్టడం, ఆ విలేజెస్‌లో వెంటనే రోడ్స్ ఫారమ్ చేయడం చాలా అవసరం. బాహ్య ప్రపంచంతో సంబంధము లేని యీ గ్రామాలకు బ్రేక్ వాటర్ చుట్టూ ఉన్న గ్రామాలకు రోడ్లు వంతెనలు వెంటనే నిర్మించవలసిందిగా కోరుతున్నాను. ఇంక ఫిష్ క్యూరింగ్ యార్డ్స్ ఉన్నాయి. కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు కల్పించలేక పోతున్నందువల్ల వారు ఎండు చేపలను తయారు చేస్తూ ఉన్నారు. ఈ కోస్టల్ విలేజస్‌లో ఫిషర్ మెన్ యెండు చేపలను తయారు చేయడానికి ఫిష్ క్యూరింగ్ యార్డ్స్ కట్టించేరే కాని అక్కడ వారికి కావలసిన సరైన టెక్నికల్ అసిస్టెంటును యివ్వడం లేదు. వారికి కావలసిన పరికరాలు యివ్వడం లేదు. ఈ ఫిష్ క్యూరింగ్ మైన్‌టెనెన్స్ కూడా సరైన సంఖ్యలో జరగడం లేదు. వెంటనే దీని మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని యీ ఫిష్ క్యూరింగ్ యార్డ్ మైన్‌టెనెన్స్‌లో కాని, వారికి ఎక్విప్‌మెంట్ సరఫరా చేసే విషయంలో కాని సాంకేతిక నిపుణుల సహాయం అందజేసే విషయంలో కాని వారికి సౌకర్యం చేయాలని కోరుతున్నాను. మరియు యీ ఫిషింగ్ యార్డ్స్‌తో పని లేకుండా ఉండాలంటే కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు మనం కల్పించినప్పుడే యీ చేపలు పాడవకుండా రవాణా చేసుకోడానికి వీలుంటుంది. అందువల్ల యీ కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం కల్పించవలసిన అవసరం ఉంది. పట్టిన

చేప వెంటనే మార్కెట్‌లోకి రావాలంటే వారికి రవాణా సౌకర్యం కల్పించాలి. వారికి వెహికల్స్ సప్లయి చేయాలి. ఒకవేళ యీ సౌకర్యం కల్పించలేకపోతే కోల్డ్ స్టోరేజ్ అవకాశాన్ని ప్రసాదించాలి. ఈవిధంగా కొంత కాలం అయినానిల్వ చేసుకోడానికి యీ అవకాశం కల్పిస్తేనే ఈ చేపలు పాడవకుండా ఉంటాయి. అందుచేత కోల్డు స్టోరేజ్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. ఫిష్ క్యూరింగ్ యార్డ్స్ మంచిపంథాలో నడపండని మనవి చేస్తున్నాను. ఇక ఫారెస్టుకు సంబంధించి 1964కు ముందు ఫారెస్టు యేరియాలో సాగు చేసుకుంటున్న వారికి మాత్రమే వీరు పట్టాలు యివ్వడానికి సిద్ధపడ్డారు కాని 1964కు యివతల సాగు చేసుకుంటున్నవారి పరిస్థితి యేమిటో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఈ ఫారెస్టు డిపార్టుమెంటు ఒక ప్రత్యేకమైన నిర్ణయం తీసుకుంది. ఇటీవల యిప్పటిదాకా అనాధీనంగానో పోరంబోకుగానో, స్వాధీనంలో పోరంబోకుగా ఉన్నటువంటి లాండ్స్ అన్నీ ఉన్నట్లుండి వాటిని రిజర్వులిస్టులో కలిపి పంచాయతీలకు అనేక చోట్ల నోటీసులు యిచ్చేశారు. వాటిని రిజర్వ్ ఫారెస్టుగా చేశామని పంచాయతీలకు సంబంధం లేదని అంటున్నారు. పంచాయతీకి సంబంధం లేకుండా కమ్యూనల్ పోరంబోక్సుగా ఉన్నటువంటి అది కాటిల్‌స్టాండ్ పోరంబోకు కాని, గ్రేజింగ్ పోరంబోకు కాని ఉన్నట్లుండి ఫారెస్టు యేరియాలో అయిపోతే పంచాయతీల పరిస్థితి యేమిటో ఆలోచించాలని కోరుతున్నాను. అదీ కాకుండా పంచాయతీ వారి అనుమతితో అనేక మంది యీ లాండ్‌లెస్‌పూర్ ఆ భూములలో సాగుచేసుకుంటూ ఉంటే ఒక్కసారి వాళ్ళను యీడ్చి వేయడం యెంత సమంజసమో ఆలోచించమని కోరుతున్నాను. చెట్టు చేమ లేమ లేని యీ రిజర్వుఫారెస్టు యేరియా అంతా అన్యాయంగా దీని మీద కేబినెట్ డెసిషన్ తీసుకొని లేండ్‌లెస్‌పూర్‌కు యివ్వకూడదని నిర్ణయం చేసినారు. అది న్యాయం కాదు ఇండివిడ్యువల్ కేసెసు మీ దృష్టికి తీసుకురావాలంటే యిది ఒక చిన్న విషయం కాదు. ఒక పాలసీ విషయం తీసుకుంటే యెక్కడయితే ఫారెస్టు యేరియాలో చెట్లు పెంచడానికి అవకాశం లేదో ఆ భూమిని లేండ్‌లెస్‌పూర్‌కు యివ్వాలని ఒక నిర్ణయం తీసుకోండి. క్రొత్తగా ఫారెస్టు యేరియాలో కలప బోకండి. వీలున్నంత వరకు లాండ్‌లెస్‌పూర్‌కు సహాయం చేసి అక్కడ కమ్యూనిటీ యిరిగేషను వెల్స్ త్రవ్వించి ప్రత్యేక సదుపాయం కల్పించండి. కేవలం 1964కు ముందు సాగు చేసుకుంటున్నటువంటి భూములలో కాకుండా 1964కు యివతల సాగు చేసుకుంటున్న భూములకు కూడా పట్టాలిచ్చే మార్గం చేయండి. డీ రిజర్వు చేయండని కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి అగ్రికల్చరల్ మార్కెటింగ్‌కు కూడా ఒక యార్డు ఉండాలని ప్రభుత్వ పాలసీ, నిర్ణయం అనుకుంటాను. కాని ఎక్విజిషను విషయంలో మాత్రం జాప్యం జరుగుతూ ఉంది. అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీ వారు రెవెన్యూ వారికి లాండ్ ఎక్విజిషను చేయమని రిక్విజిషను యిస్తారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కావాలి. ఆ అనుమతిలో కొంత జాప్యం జరుగుతోందేమో. అందుచేత రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకొని అది లభ్యం అయిన తరువాత రెవిన్యూ అధికారుల స్థాయిలో జరిగేటటువంటి జాప్యం తొలగించాలి. ఈ జాప్యం ఒక సంవత్సరమో, రెండు సంవత్సరాలో లాండ్ ఎక్విజిషనులో జరుగుతూ ఉంటే యీ మార్కెటింగ్ యార్డ్సు నిర్మించడానికి

ఎంత కాలం పడుతుందో ఆలోచించండి. వెంటనే యీ లాండ్ ఎక్విజిషను సమస్యను పరిష్కరించి ప్రతి అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీకి కూడా, కనీసం ఆ అగ్రికల్చరలు మార్కెటింగ్ కమిటీ హెడ్‌క్వార్టర్స్‌లో ఒక మార్కెటింగు యార్డు ఉండేటట్లు చూడండి. గ్రామీణ, తాలూకా మార్కెటింగు యార్డు ఉండేటట్లు చూడగల్గితే బాగుంటుందని మనవి చేస్తున్నాను

ఇక వ్యవసాయానికి సంబంధించి హై ఈల్డింగ్ వెరైటీసు విత్తనాలు సరైన క్వాలిటి కాకుండా చెడిపోయివున్నాయనేది నిర్వివాదాంశము, నాలుగైదు సంవత్సరాలుగా విత్తనం వాడుతుంటే కాలక్రమేణా ఆ విత్తనంలో వున్న శక్తి నశించిపోతుంది. మరల రిసెర్చి స్టేషన్ నుండి కొత్త విత్తనం-ఫౌండేషన్ సీడ్ ఇవ్వగల్గితే తప్ప లేకపోతే ప్రొడక్షన్ తగ్గిపోతుంది కనుక ప్రొడక్షన్ తగ్గకుండా చూడవలసిన బాధ్యత వుంది. విత్తనంలో లోటు లేకుండా చూడవలసిన బాధ్యత వుంది. రాష్ట్రంలో సీడ్ ప్రొడక్షను కంపెనీలు-బోగసువి తయారైనాయి. నెల్లూరు జిల్లాలో వాకాడులో మేలు అండ్ ఫిమేలు సీడ్ హై బ్రీడ్ జవార్ సీడ్ ఇచ్చి ఒక కంపెని రైతులకు లక్షలు మోసం చేసింది. జగజీవన్‌రాం గారిచేత నేషనలు సీడ్సు కార్పొరేషను వారికి ఫోను చేయించుకున్నారు. ఫౌండేషను సీడు తెచ్చుకున్నారు. 300 ఎకరాలకు రైతులకు ఇచ్చారు. విత్తనం పండించిన తరువాత తిరిగి ఆ సీడు ప్రొడక్షను కంపెని కొనటానికి నిరాకరించింది. సరుకు తెచ్చుకొని వారికి ధర ఇవ్వటానికి నిరాకరించారు, ఇప్పటికీ డబ్బు ఇవ్వలేదు. వాకాడులోని బోగసు సీడు ప్రొడక్షను కంపెని లక్షల రూపాయలు రైతులకు బాకీ వుంటే ప్రభుత్వం చూస్తూ వూరుకొనడం న్యాయం కాదు. వారు గొప్పవారు కావచ్చు. పార్లమెంటు మెంబరు కావచ్చు. పార్లమెంటు మెంబరు సోదరుడు కావచ్చు ప్రభుత్వం వారిని క్షమిస్తే అది క్షమార్హం కాదని మనవి చేస్తున్నాను. అదే బోగసు సీడు ప్రొడక్షను కంపెని శేరళకు వడ్లు స్మగ్లింగ్ చేసి పంపుతే ఈనాటివరకు ఆ వ్యక్తులను ప్రాసిక్యూట్ చేయకుండా ప్రభుత్వం చూస్తూ వూరుకున్నదంటే ఏంతవరకూ ? న్యాయంగా వుందో లోచించవలసిందిగా కోరుతున్నాను. ఒక సామాన్య మానవుడు స్మగ్లింగ్ చేస్తే మీసా క్రింద అరెస్టు చేస్తారు పార్లమెంటు మెంబరు కుటుంబంలోనివారు స్మగ్లింగ్ చేస్తే మీసా క్రింద అరెస్టు చేయటానికి ఎందుకు భయపడుతున్నారని అడుగుతున్నాను. సాహసోపేతంగా వ్యవహరింపగల దక్షత గలిన వ్యక్తి చొక్కారావుగారు, ఇంకా గుండె ధైర్యం గలిన వ్యక్తి వెంగళరావుగారు వీరిద్దరూ ఎందుకు జంకాల్సి వచ్చిందని అడుగుతున్నాను. స్మగ్లర్లు, బ్లాక్ మార్కెటుదార్లను పార్లమెంటు మెంబరు కుటుంబంలోనివారు అయినంత మాత్రాన ఎందుకు చూస్తూ వూరుకున్నారని అడుగుతున్నాను. సాహసోపేతమైన నిర్ణయం తీసుకోండి. వీరోచితంగా పోట్లాడండి. ఈ స్మగ్లర్లను, బ్లాక్ మార్కెటీర్సును ఎక్కడకు పంపాలో అక్కడకు పంపకపోతే ఘోరమైన పరిస్థితులు ఏర్పడతాయి. వారి వల్ల రాష్ట్రానికి చెడ్డ పేరు తేవద్దని మనవి చేస్తున్నాను. గూడూరు రైల్వే స్టేషను నుండి రైల్వే వ్యాగను బుక్ చేసి కేరళకు, పంపించారు. పార్లమెంట్ మెంబరు సోదరుని ఇంటి మీద రెయిడ్ చేస్తే రికార్డ్ ఎవిడెన్సు దొరికింది. ఎందుకు చూస్తూ వూరుకున్నారని అడుగుతున్నాను హైదరాబాదులో, మద్రాసులో అనేక చోట్ల రాష్ట్ర ప్రభుత్వ అధినేతల ఇండ్లలో ఆ 10-00 a.m.

వ్యక్తులు వచ్చి కూర్చుంటే పోలీసులు ఎందుకు వారిని అరెస్టు చేయలేదని అడుగుతున్నాను. విజిలెన్సు ఆఫీసర్సు రెయిడ్ చేశారు. తెలిసిన మెటీరియలు ఎంతటి ఘోరమైనదో చొక్కారావుగారికి తెలుసు. ఇక ఆలస్యం చేస్తే బాగుండదు. ఇక్కడ ఆఫీసర్సు బాక్సులో వున్న ఆఫీసర్సును అడగండి. పార్లమెంటు మెంబరుకు సంబంధించిన ఇంటిలో దొరికాయో లేదో వారిని కనుక్కోమని కోరుతున్నాను. దీనికి సంబంధించి 11వ తేది షార్టు నోటీసు క్వశ్చను కూడా వస్తున్నది.

కాస్టు ఆఫ్ ప్రొడక్షను పెరిగింది, రైతులు భరించే పరిస్థితిలో లేరు. వారు దివాళా తీస్తున్నారు. ఎరువులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడి ఇవ్వక పోతే ఘోరమైన పరిస్థితి ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను. ప్యాడి రేటు పడి పోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల లాంటి నిత్య అవసర వస్తువులకు సబ్సిడి ఇవ్వక పోతే రైతులు నా నా ఇబ్బందుల పాలౌతారని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం పుట్టి రెండు వేల చిల్లర వున్నది ఇప్పుడు వేయి చిల్లర వుంది. ప్యాడి నెల్లూరులో 680 రూపాయలకు పడిపోయింది. కాస్టు ఆఫ్ ప్రొడక్షను పెరిగి తను పండించిన వస్తువుల ధర పడిపోతే రైతు ఎలా తట్టుకోగలడనేది ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను.

యానిమలు హస్బెండ్రికి సంబంధించి కీ విలేజ్ బ్లాకు కోటలో పెట్టారు. ప్లానింగ్ కమీషను అనుమతితో సిక్సు పాయింట్ ఫార్ములా క్రింద పెట్టారు. 6 సబ్ సెంటర్సు స్టార్టు చేశారు. గత సంవత్సరం ఇచ్చింది కాక ఈ సంవత్సరం 80 లక్షలు సిక్సు పాయింట్ ఫార్ములా క్రింద కేటాయించారు. ఆ డబ్బు ఖర్చు కావడం లేదు. ఎందుకు ఖర్చు కావడంలేదంటే పది సబ్ సెంటర్సులో ఇంకా నాలుగు సబ్ సెంటర్సు ప్రారంభించాలి. డైరెక్టరు ఆఫ్ యానిమలు హస్బెండ్రి విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరిగింది. ప్రభుత్వం ఆ నివేదికను యథా తథంగా ఆమోదించి వెంటనే సబ్ సెంటర్సు ప్రారంభిస్తే తప్ప లేకపోతే డబ్బు ఖర్చు కాని పరిస్థితులు వున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రత్యేక నిధులను కూడా మనం ఉపయోగించుకోక పోవడం ఘోరం, వెంటనే సబ్ సెంటర్సు ప్రారంభించాలని కోరుతున్నాను. వెంకట్రామరెడ్డి గారు అనారోగ్యంగా వున్నారు కనుక కేశవులుగారు ఆ ఫయిల్సు చూసి, అవసరమయితే చీఫ్ మినిష్టరుగారికి కూడా పంపి ఆమోదం లభించేటట్లు చూడాలని కోరుతున్నాను. లాండ్ మార్టిగేజ్ బ్యాంక్సు డెయిరి డెవలప్మెంటుకు లోన్ ఇప్పించే ఏర్పాటు చేయగలిగితే బాగుంటుంది. లాండ్ మార్టిగేజ్ బ్యాంక్ ప్రత్యేకంగా డెయిరీ డెవలప్మెంట్కు, పౌల్ట్రి డెవలప్మెంట్కు షరతులు లేకుండా కేవలం హైపాతికేషన్తో కావలసిన మ్యూరిటీ ఇచ్చినప్పుడు లోన్ ఇస్తే బాగుంటుంది కనుక సెంట్రల్ ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకు అధినేతలతో సంప్రదించి కేశవులు గారు కాని, ముఖ్యమంత్రి గారు కాని నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ఇన్టెన్సివ్ కాటిల్ డెవలప్మెంట్ స్కీము ప్రారంభిస్తే బాగుంటుంది. సిక్సు పాయింట్ ఫార్ములా క్రింద నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేటకు ఒక కీ విలేజ్ బ్లాకు, వింజమూరుకు ఒక కీ విలేజి బ్లాకు కోస్టల్ డెవలప్మెంట్ కమిటీ సిఫార్సు చేస్తే రాష్ట్ర స్థాయిలో దానిని త్రోసివేయడం జరిగింది. స్థానిక రాజకీయాల మూలంగా అక్కడనుంచి కొంతమంది పెద్దలు ఇక్కడనుండి

వచ్చి అర్జీలు పెట్టి ప్రతిబంధకాలు కల్పిస్తున్నారు. అది న్యాయం కాదు. యానిమల్ హస్బెండ్రీని ఎంత అభివృద్ధిచేస్తే రైతు అంత బాగుపడతాడు. కావలిలో మిల్క్ చిల్లింగ్ ప్లాంట్ కట్టాలని కోస్టల్ డెవలప్‌మెంట్ కమిటి నుండి మొదటి సంవత్సరం 3 లక్షలు ఎలాట్‌మెంట్ జరిగి, రెండవ సంవత్సరం 3 లక్షలు సిఫార్సు చేయడం జరిగింది. కాని రాష్ట్ర స్థాయిలో అది తీసివేయడం జరిగింది. దానిని సగంలో ఆపితే ఆ పథకం ఏమి అవుతుందో ఆలోచించాలని కోరుతున్నాను. స్పిల్ ఓవర్ వర్క్స్ కంప్లీట్ చేయటానికి కావలసిన సదుపాయాలు కల్పించవలసిందిగా కోరుతున్నాము. ముర్రాకాఫ్స్ ప్యూర్ బ్రీడ్‌ని సరఫరా చేయలేని పరిస్థితిలో వున్నాము. వాటిని సరఫరా చేయటమే కాకుండా వీటిని కొనటానికి సబ్సిడి ఇవ్వాలని, అలాగే జెర్సి, సింధి కాఫ్స్‌ను కొనటానికి కూడా సబ్సిడి ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా స్విజర్లాండ్ నుండి బ్రీడింగ్ బుల్స్ సెమన్ దిగుమతి చేసుకోటానికి పథకం తయారు చేసుకున్నాము అది శ్రీకాకుళం జిల్లా ప్రాంతాలకే కాకుండా ఆంధ్రప్రదేశ్ అంతటకూ విస్తరణ చేయగల్గితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. స్విజర్లాండు నుండి వచ్చే బ్రీడింగ్ బుల్స్‌కాని, సెమన్ కాని రాష్ట్రంలోని మూడు రీజయన్స్‌కు, 21 జిల్లాకు సరఫరా చేస్తె బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వి. రాజ్యలక్ష్మమ్మ (జగ్గయ్యపేట) :—అధ్యక్షా, వ్యవసాయం, కోపరేషన్, యానిమల్ హస్బెండ్రి మత్స్య పరిశ్రమలకు సంబంధించి ప్రవేశపెట్టిన డిమాండులను బలపరుస్తున్నాను. లిఫ్ట్ ఇరిగేషన్ విషయం చూస్తే చాలా ఘోరంగా వుంది. విద్యుచ్ఛక్తి మాటిమాటికి పోవటం వల్ల నీరు కొంతవరకూ వచ్చి ఆగిపోతున్నది. మరల కరెంటు వచ్చే సమయానికి తడపిన భూమి ఎండి మరల అదే తడపేటం. తడపని ప్రదేశాలకు నీరు వెళ్లకపోవడం జరుగుతున్నది. ఈ సంవత్సరం భగవంతుని దయవల్ల ఇంతవరకూ విద్యుచ్ఛక్తి పరిస్థితి బాగానే వుంది. కంటిన్యూయస్‌గా విద్యుచ్ఛక్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఇప్పించాలని కోరుతున్నాను. 10-10 a.m.
ఎరువుల ధరలు తగ్గించకపోతే చిన్న రైతులు భరించటం కష్టం. కాబట్టి వాటి ధరలు వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పోతే మార్కెటు యార్డు విషయం, స్టోరేజ్‌లో చాలా గిడ్డంగులలో వేస్టేజ్ జరుగుతున్నది, రైతు ఎక్కువగా పండించినా ధర తక్కువ అయినా తన శ్రమనంతా పెట్టినా, ప్రభుత్వ గిడ్డంగులలో ఎలుకలు మొదలైన వాటివల్ల నష్టం జరుగుతున్నది, కాబట్టి గిడ్డంగులలో జాగ్రత్త చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామాల నుండి రైతులు మార్కెటు యార్డులోకి వచ్చినప్పుడు ధాన్యానికి ధర రానప్పుడు తిరిగి యింటికి తీసుకుపోవటం కష్టం, అన్ని మార్కెటులలో గిడ్డంగులు లేవు, అందుకని ఆ సదుపాయం కల్పించి రైతు పది రోజులు అయినా ధాన్యాన్ని అక్కడ పెట్టుకోడానికి అవకాశం కల్పించాలి, యిక సూపరు బజార్లో బియ్యం అమ్మాలంటే బయట ధర తక్కువగా వుంది, లేవీ ధాన్యం కాని సూపరు బజార్లో అమ్మాలంటే సిటీలో తప్ప గ్రామాలలో బయట తక్కువగా వుంటుంది. అందుకని సూపరు బజారు ధరకు అమ్మటం సమంజసం కాదు, రైతుల నుండి డైరెక్ట్‌గా కొని అమ్మడానికి అవకాశం కల్పించాలి. ఇక యానిమల్ హస్బెండ్రీ విషయం, సోదరులు చెప్పినట్లు ఐ.వి.డి.పి. ప్రతి తాలూకాలో కల్పించాలి, చాలా వెనుకబడిన ప్రాంతాలలో పశువులు చస్తూ వుంటే కళ్ల వెంట నీరు వచ్చే

పరిస్థితిగా వుంది, బాగా డెవలప్ అయిన ప్రాంతాలలో గేదెలు బాగా వున్నవి, పాల పరిశ్రమ గాని పశు వృద్ధిగాని జరుగాలంటే ముందు ప్రతి గ్రామములో ఐ.సి.డి.పి. ప్రారంభిస్తే తప్ప లాభంలేదు, ఇక వెటర్నరి హాస్పిటల్స్ విషయం చూస్తే 1950వ సంవత్సరములో ఎలా మందులు సప్లయి చేశారో అలాగే యిప్పటికి 500 వరకే యిస్తున్నారు తప్ప ఎక్కువ యివ్వడం లేదు, వాటిని ఎక్కువచేసి పశుగణాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను. క్రిందటి సంవత్సరము చాలా ప్రదేశాలలో జబ్బులు వచ్చి పశువులు దెబ్బ తిన్నాయి, బ్లాకు మార్కెటులో మందులు కొనుక్కొని వాడుకో వలసి వచ్చింది, అటువంటి పరిస్థితి లేకుండా మందులు ఎక్కువ సప్లయి చేయాలని కోరుతున్నాను. ఇక పౌల్ట్రీకి సంబంధించి మార్కెటు సెంటర్సులో ఆఫీసు స్టాఫ్‌ను ఎక్కువగా పెంచకపోతే టెక్నికల్‌గా రైతులకు హెల్ప్ జరుగదు, విజయవాడలో వున్న పౌల్ట్రి మార్కెటు సెంటరులో స్టాఫ్‌ను ఎక్కువ చేసి గ్రామాలలో పశువుల ఫీడ్‌ను సప్లయి చేసినట్లుగానే పౌల్ట్రి ఫీడ్‌ను సప్లయి చేస్తే బాగుంటుంది. ఇక పిగ్గరీ విషయం, పోర్క్ ప్రొడక్ట్సు యితర దేశాలకు కూడా వెళ్ళే అవకాశాలు వున్నవి, మన పోర్క్ ప్రొడక్ట్సును అన్నివైపుల మెచ్చుకుంటున్నారు, దానికి ఎక్కువ సహాయం చేసి ఫ్యాక్టరీస్‌ను ఫార్మ్సును పెట్టాలి. ఇక మత్స్య పరిశ్రమకు సంబంధించి అన్ని ఏరియాస్‌లో ప్రతి చెరువు గురించి శ్రద్ధ తీసుకోవాలి. కొన్నిచోట్ల సీడ్ యివ్వడం జరుగుతుంది. మా జగ్గయ్యపేట ఏరియాలో కొన్ని చెరువులు వున్నవి, వాటి గురించి శ్రద్ధ తీసుకొని జాలర్లకు కూడా తగు సహాయం యిప్పిస్తే మత్స్య పరిశ్రమ వృద్ధి కాగలదు. వెంటనే సర్వే జరిపించి అన్ని చెరువులకు సీడ్ యిప్పించే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. కృష్ణా మొదలుగాగల ఎక్కువ లోతు గల నదులలో పూర్వం ఎన్నో మొసళ్లు నీటి జంతువులు వుండేవి, యిప్పుడు బరాజ్‌లు ఆనకట్టలు కట్టినందువల్ల అవి రావడానికి లేకుండా పోయింది, వాటి చర్మానికి యితర దేశాలలో ఎంతో విలువ వుంది. డిమాండు వుంది, మొసళ్లను నీటి జంతువులను పెంచే అవకాశం వుంది. అందుకని వాటి విషయములో కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. సత్యనారాయణ (కామారెడ్డి) :— అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన కోఆపరేషను, అగ్రికల్చర్, యానిమల్ హజ్బెండ్రీ, డేరీ డెవలప్‌మెంటు, ఫిషరీస్, ఫారెస్టు డిమాండ్లను బలపరుస్తూ కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేస్తాను. మత్స్య పరిశ్రమకు చాలా తక్కువ కేటాయించడం జరిగింది. దానివల్ల మత్స్య పారిశ్రామికులకు ఎంతవరకూ బాగుపడుతారో ప్రభుత్వానికే తెలియాలి, సబ్సిడి పద్ధతి మీద బోట్సుకు ఎలాట్‌మెంటు యిస్తున్నారు, దానికి గాను 8 లక్షలు కేటాయించారు, ఒక్కొక్క బోటు విలువ లక్ష మంచి రెండు లక్షల వరకు వుంటుంది. 8 లక్షలు ప్రభుత్వం సబ్సిడి క్రింద యిస్తే ఎంతమంది మత్స్య పారిశ్రామికులకు ఎన్ని బోట్లు యివ్వగలుగుతుంది ? అది ఆలోచించాలి. అందువల్ల సబ్సిడి బోట్సు యిండివిడ్యువల్ ట్రేనింగు పొందిన మత్స్య పారిశ్రామికులకు యివ్వడం జరుగుతున్నది, అలా గాకుండా మత్స్య పరిశ్రమ సహకార సంఘాలకు ఇస్తే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వమునకు కోరుతున్నాను. పోతే మత్స్య

పారిశ్రామికులకు స్వంతఆస్తి అన్నదిలేదు, ముఖ్యంగా గ్రామాలలో చెరువులు కుంటలలో విత్తనాలు వేసినప్పుడు వారికి విశ్వాసం లేదు, చేప విత్తనాలు పెద్దవి అయి పట్టే సమయములో గ్రామ పంచాయతీలలో యితర జనం వచ్చి లూట్ చేసే అవకాశా లున్నవి. విత్తనం వేసిన తరువాత ఎవరికి యిస్తారో తెలియకుండా వుంది, అందుకని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు కనీసం పది పదిహేను సంవత్సరాలకు లీజ్‌కు యిచ్చే అవకాశం కల్పించాలి, యీ ప్రతిపాదన సెంట్రల్ గవర్నమెంటులో వున్నట్లు తెలుస్తున్నది, ఒకసారి ఢిల్లీ వెళ్లినప్పుడు అగ్రికల్చర్ మినిస్టర్‌గారు చెప్పారు. వారికి లీజ్‌కు యిస్తే విత్తనము వేసుకుంటారు, దానివల్ల అభివృద్ధి చెందుతారు, కాని మన ప్రభుత్వం ఏ సంవత్సరానికి ఆ సంవత్సరము, మూడు సంవత్సరాలకు ఒకసారి అని నిబంధనలు పెట్టి యివ్వడం జరుగుతున్నది. కాబట్టి మత్స్య శాఖ వారు 10, 15 సంవత్సరాలు స్వంత ఆస్తి కల్పించడానికి లీజుకు యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బేక్‌వర్డు క్లాసెస్ ఫైనాన్స్ కార్పొరేషను మార్జిన్ మనీ క్రింద డిస్ట్రిక్టుకు లక్ష రూపాయలు యిస్తున్నట్లు తెలుస్తున్నది. ఆ డబ్బు మార్చి ఎండింగ్ వరకు వినియోగించుకోకపోతే ల్యాప్స్ అవుతుందని తెలుస్తుంది. అనంతపురం డిస్ట్రిక్టు వెళ్లినప్పుడు తెలిసింది, అసిస్టెంటు డైరక్టరు స్కీము పంపిస్తే యింత వరకు సాంక్షన్ కాలేదు అని. ఎమౌంటు ఎప్పుడు స్పెండు చేస్తారో తెలియకుండా వుంది, యీ విధంగా ఆలస్యము చేస్తే మత్స్య పారిశ్రామికులకు దొరికే సౌకర్యం పోతుంది. మత్స్య పారిశ్రామికులు లాభపడే విధంగా అధికారులు స్కీము తయారు చేసి తొందరగా ఎమౌంటును ఖర్చు చేయాలని కోరుతున్నాను. రాయలసీమలో అనంతపురము జిల్లాలో ట్యాంక్స్ అన్ని లాభసాటిగా వున్నవి. యావత్తు ఆంధ్ర ప్రదేశ్‌లో ఫిషరీస్ డిపార్టుమెంటు క్రింద గాని గ్రామ పంచాయతీల క్రింద గాని అవి వున్నవి. కాని అనంతపురములో ఆ ట్యాంక్స్ రెవిన్యూ డిపార్టుమెంటు క్రింద వున్నవి. అక్కడి మత్స్య పారిశ్రామికులు వారికి యివ్వడం లేదని కంప్లైటు చేస్తున్నారు. అవి మత్స్యశాఖకు యివ్వాలని కోరుతున్నాను, ఇక మత్స్య పారిశ్రామికులకు హౌస్ సైట్సు యివ్వాలని కోరుతున్నాను, మన రాష్ట్రములో వారు హరిజన గిరిజనులకు సమానంగా వున్నారు. వారికి యిచ్చిన విధంగా వీరికి కూడ హౌస్ సైట్సు యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద గత సంవత్సరము అన్ని ప్రాంతాలకు డబ్బు యివ్వడం జరిగింది. ఆ డబ్బును ఎంతవరకు వినియోగించారో తెలియదు. చాలా తక్కువ ఖర్చు చేసినట్లు తెలుస్తుంది. అటువంటి డబ్బును తొందరగా ఖర్చు చేయడానికి కార్య క్రమాలు వేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యు.ఎ.సూర్యనారాయణరాజు(జామి) :—అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన 10-
వ్యవసాయ సహకార పశు సంవర్ధన డిమాండ్సును బలపరుస్తున్నాను. వ్యవసాయానికి సంబంధించి చెప్పాలంటే ధాన్యం ధరలు పడిపోవడం మనకు తెలుసు. ధాన్యం ధర తగ్గినప్పుడు దానికి అవసరమైన యింపుట్స్ ధరలు మాత్రం తగ్గ లేదు. ధాన్యం కొనుగోలు ధర హెచ్చించ డానికి గాని క్రిమికీటకాదుల మందులు అలాగే ఎరువుల ధరలు తగ్గించ డానికి గాని కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి చేయాలి, లేకపోతే సెంట్రల్ పూల్‌కు మనము యిచ్చే ప్యాడి ద్వారా ప్రభుత్వానికి వచ్చే సబ్సిడి ఎరువుల కొనుగోళ్ళ,

సబ్సిడీగా మార్చి సన్నకారు రైతులకు సబ్సిడైజ్డ్ రేట్లు మీద ఎరువులు సప్లయి చేయకపోతే రాబోయే సంవత్సరాలలో ప్రొడక్షన్ దెబ్బ తినే అవకాశం వుందని మనవి చేస్తున్నాను. పోతే హైయీల్డింగు వెరైటీస్ హెచ్చు విస్తీర్ణములో పెట్టినందు వల్ల పేస్ట్సు ఎక్కువ అయినవి, వాటి నివారణకు కావలసిన మందులు సక్రమంగా మార్కెటులో దొరకడం లేదు. అందుచేత ప్రతి సమితిలో అగ్రికల్చర్ డిపార్టుమెంటు తరపున, అక్కడ వుండే క్రాప్ పేటర్న్‌ను బట్టి పంట విస్తీర్ణమును బట్టి అవసరమైన క్రిమికీటకాదుల మందులు వుండేటట్లు చూడాలని కోరుతున్నాను. ఎరువులకు సంబంధించి నంతవరకు—ఎస్యూర్డ్ వాటరు సప్లయి వున్న ప్రాంతాలకు నాన్ ఎస్యూర్డు వాటరు సప్లయి వున్న విశాఖపట్నం శ్రీకాకుళం ప్రాంతాలకు ఒకే విధానం వుంది. ఎస్యూర్డు వాటరు సప్లయి వుండే వారికి బేసిక్‌గా పూడ్పులు జరిగే ముందు ఫర్టిలైజర్సు డోస్ యిస్తారు. అదే డోస్ ఎస్యూర్డు వాటరు సప్లయి లేని చోట చెరువులు నిండి నప్పుడు వుపయోగిస్తారు. దయచేసి అది దృష్టిలో వుంచుకొని సహకార సంఘాల ద్వారా ఫర్టిలైజర్సుగాని బ్యాంకుల ఋణాల ద్వారా వచ్చే ఎరువుల్లో 50 పర్సెంటు వి కాంపొనెంటు కంపల్సరీగా తీసుకునే పద్ధతిలో ఎస్యూర్డు వాటరు సప్లయి లేని ఏరియాలకు మినహాయింపు చేయాలని కోరుతున్నాను. పోతే సహకార బ్యాంకులకు రావలసిన ఋణాలు వసూలు కావడం లేదు. లక్షల రూపాయలు పేరుకొని పోయినవి. ప్రభుత్వం తగిన యంత్రాంగాన్ని బ్యాంకులకు వెంటనే సమకూర్చి ప్రాథమిక సంఘాల నుండి రావలసిన అప్పులను వసూలు చేయడానికి ఏదైనా ఒక క్రాష్ ప్రోగ్రాం చేయక పోతే సహకార బ్యాంకులు అన్నీ స్తంభించిపోయే ప్రమాదం వుంది. అవి అన్నీ దెబ్బ తినే అవకాశముంది. ఇక షార్టు టర్మ్ లాంగ్ టర్మ్ రెండింటిని క్లబ్ చేసి ఒకే పద్ధతిలో చేయాలనే ఆలోచన మన ప్రభుత్వానికి వుంది. అవి ఎంతవరకు చేయగలిగితే అంతవరకువుపయోగమని చెబుతున్నాను. లాంగ్ టర్మ్ క్రెడిట్ యిచ్చేదానికి సెంట్రల్ లాండు మార్టిగేజ్ బ్యాంక్సు యిచ్చే విషయములో విలేజి రెవిన్యూ రికార్డ్సు సెటిల్ మెంటు సరిగా లేనందువల్ల ఎలిజిబుల్ వున్న రైతులకు కూడా సక్రమంగా ఋణాలు తీసుకోడానికి అవకాశం లేదని మనవి చేసున్నాను. ఇక యానిమల్ హజ్బెండ్రీకి సంబంధించి చెప్పాలంటే యింటెన్సివ్ కేటిల్ డెవలప్‌మెంటు బ్లాక్ ఒక డెల్టా ఏరియాస్‌లోనే గాకుండా నాన్ డెల్టా ఏరియాస్‌లో డ్రాట్ ఏరియాస్‌లో వుండే వారికి కొంత సబ్సిడరీ యిన్కం వుండేదానికి యానిమల్ హజ్బెండ్రీకి తగిన సౌకర్యాలు కల్పించి ప్రోత్సాహం యిచ్చి ప్రత్యేకంగా ఏ.పి.డి.పి. లను డ్రై ఏరియాస్‌కు కేటాయించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. రామశర్మ :—అధ్యక్షా, ఈనాడు వ్యవసాయ శాఖ, పశు సంవర్ధన, కో-ఆపరేటివ్ డిమాండ్సు వున్నవి. వీటిలో చూపిన డబ్బును సక్రమంగా రైతాంగానికి వుపయోగ పడే పద్ధతిలో ఖర్చు పెట్టవలసిన అవసరం వుంది. 95 కోట్లు వ్యవసాయానికి యిస్తున్నాము. కాని యీనాడు వ్యవసాయ శాఖ నిర్వహణ సక్రమంగా లేదు. పంచాయతి సమితులలో వున్న ఎక్స్‌టెన్షన్ ఆఫీసుకు సంబంధించిన వరక్కే పరిమితం అయి చేస్తున్నారు తప్ప అనేక రకాల వరి వంగడాలు వచ్చిన తరువాత వాటికి వస్తున్న రోగాలను బాగు చేయడానికి ఎప్పటికప్పుడు రైతాంగానికి

సలహాలు యిచ్చేదానికి ఆ స్టాఫ్ గ్రామాలకు వెళ్లడం గాని తెగుళ్లను చూడడానికి గాని అవకాశం లేకుండా పోతున్నది. రైతాంగం పంటలు పోతున్నవి. అలా గాకుండా వారు రైతాంగానికి తగిన సలహాలు యిచ్చేటట్లు చూడవలసిన బాధ్యత వుంది. ఎరువుల ధరలు పెరిగి వ్యవసాయ దారుడి పరిస్థితి అధ్వానంగా వుంది. పది ఎకరాలు కలిగిన రైతు ఆదాయం పట్టణాలలో వుండే పాన్ డబ్బా వాడి ఆదాయం అంత కూడాలేదు. రెండు క్వింటాల్స్ ధాన్యం అమ్మితేనే గాని ఒక గ్రోమోర్ బస్తా రావడం లేదు. క్వింటాల్ ధాన్యం అమ్మితేనే గాని ఒక యూరియా బస్తా రావడం లేదు. ఎరువుల ధరలు తగ్గించాలి, లేకపోతే రైతులకు సబ్సిడి యిచ్చి అయినా తోడ్పడాలి. రైతాంగానికి ఐ. ఎం. ఎస్ లోన్సు యిస్తున్నారు. కాని అవి సకాలములో రైతాంగానికి అందడం లేదు. వ్యవసాయానికి వుపయోగ పడే సమయములో అందడం లేదు. ఎరువులు వేసుకున్న తరువాత రావడం వల్ల అవి దుర్వినియోగం అయ్యే అవకాశం వుంది. సరైన టైములో యివ్వడానికి చర్యలు తీసుకోవాలి లోన్సు యిచ్చే సమయములో ఆఫీసర్లు అనేక తగాదాలు సృష్టిస్తున్నారు. కంపల్సరీగా లాసొ అనే మందును తీసుకోవాలని చెబుతున్నారు. ఆ కంపెనీ వారికి వ్యవసాయ శాఖ అధికారులకు ఏమైనా సంబంధం వుందో ఏమో గాని యీ మందు గడ్డిని చంపుతుందని తీసుకోవలసిందని చెబుతున్నారు. లీటరు 35 రూపాయలు. అది వుపయోగపడడం లేదు. అయినా రైతాంగానికి అంటకడుతున్నారు. దానివల్ల రైతాంగం మీద భారం పడుతున్నది; ఈ పద్ధతిని అరికట్టాలి. ఆంధ్ర దేశములో వ్యవసాయం ప్రధానంగా పశువుల మీద ఆధార పడి వుంది. ఈ సంవత్సరము అనేక జబ్బులు వచ్చి వేల కొలది పశువులు చనిపోయినవి, ప్రతి చోట కుంటు రోగాలు, గు డెనొప్పి రోగాలు, గాట్లు వచ్చి పశువులు చనిపోయినవి. అవసరమైన హాస్పిటల్ సౌకర్యాలు చాలా తక్కువగా వున్నవి, తాలూకాకు రెండు వందల గ్రామాలు వుంటే సమితికి ఒక డిస్పెన్సరి వుంటుంది. మరొక హాస్పిటల్ వుంటుంది. మొత్తం ప్రాంతానికి యీ రెండు అందుబాటులో లేకుండా వున్నవి, ఒకవేళ హాస్పిటల్ వున్నా మందులు వుండవు. హైదారాబాదు వచ్చి కిరాయలు దండగ పెట్టికొని మందులు తీసుకొని వచ్చేసరికి అక్కడ అవి చనిపోయే పరిస్థితి ఏర్పడుంది. అందుకని ఫిర్కాకు ఒక హాస్పిటల్ ఏర్పాటు చేయాలి. ఇక చిల్లింగ్ సెంటర్సు వ్యవహారం చూస్తే; మూడు సంవత్సరాలకు పూర్వం మల్లెపల్లిలో సహకార రంగములో చిల్లింగ్ సెంటరు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొంత షేరు ఎమౌంటు వసూలు అయింది. ప్రభుత్వం వద్ద జమ అయింది. యింకా మిగతాది వసూలు కాలేదని సెంటరు పెట్టలేదు. అది వెనుక బడిన ప్రాంతం. కాబట్టి రైతాంగం షేర్సు దాఖలు చేయడానికి సుముఖంగా లేదు. అందుకని ప్రభుత్వమే నేరుగా అక్కడ చిల్లింగ్ సెంటరు ఏర్పాటు చేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను.

అట్లాగే గురజాలలో కూడా మిల్క్ చిల్లింగ్ సెంటర్ యొక్క భవనం తయారయింది. కాబట్టి ఆ సెంటర్‌ను ప్రారంభించాలని కోరుతున్నాను. ఇక సహకార రంగంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయనేది మన అసంబ్లీలో యింతకు ముందు అనేకమైనవి వచ్చినాయి. ఈ అక్రమాలు జరుపుతున్న వారి మీద యింకా యితర 10 30 a.m.

సంఘాలలో కో ఆప్ట్ చేస్తున్నారు. ఉదాహరణకు భువనగిరి తాలూకాలో వందనం అనే గ్రామ సహకార సంఘానికి అధ్యక్షుడు 5000 రూపాయలు దిగమ్రింగితే అతనినే యిప్పుడు తాలూకా కోఆపరేటివ్ మార్కెటింగ్ అధ్యక్షునిగా వేశారు. అందువల్ల యీ రకమైన అక్రమాలు చేసేవారికే అవకాశం యివ్వడం వల్ల యింకా వారు యెక్కువ అక్రమాలు చేయడానికి అవకాశం ఉంటోంది. కనుక అటువంటి అక్రమాలు అరికట్టవలసిన అవసరం ఉంది. దేవరకొండలో సూపర్ బజార్ కొరకు 15 వేల రూపాయలు షేర్ అమౌంట్ వసూలు చేసి ఒక అప్లికేషన్ దాఖలు చేశాము. ఇంతవరకు యిక్కడ సూపర్ బజార్ ప్రారంభించడం జరగలేదు. ఈ సూపర్ బజార్ ప్రారంభించడానికి అధికారులు యెందుకు అశ్రద్ధ చేస్తున్నారో తెలియడం లేదు. వెంటనే దానిని అక్కడ యేర్పాటు చేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. విజయలక్ష్మి (తుని) :— అధ్యక్షా. ఈనాడు చర్చకు వచ్చినటువంటి అన్ని డిమాండ్సును హృదయపూర్వకంగా బలపరుస్తూ నేను కొన్ని విషయాలను చెప్పదలచుకున్నాను. ఇప్పుడు మన ప్రధానమంత్రిగారి యొక్క 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికను అమలులో పెట్టడానికి యీ కోఆపరేషన్ యొక్క సహకారం మనకు యెంతైనా అవసరం. ఈ 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికకు క్రియా రంగం గ్రామసీమలలో అయితే దానిని సక్రమంగా నిర్వహించే సంస్థ యీ సహకార సంస్థే. అందుచేత మనము యింకా యీ సహకార సంస్థను బాగా అభివృద్ధి చేసుకొని మారుమూలలలో ఉండే ప్రతివారికి దీనియొక్క సహకారాన్ని అందిస్తేనే తప్ప మన దేశం పురోగమించడానికి యెక్కువ అవకాశాలు లేవు. ఆనాడు శ్రీనివాసుని కళ్యాణానికి కుబేరుని యే విధంగా ఆశ్రయించారో యీ నాడు విశ్వమానవ కళ్యాణానికి యీ కోఆపరేటివ్ సంస్థ యొక్క సహకారం మనకెంతైనా అవసరం. ఈ కోఆపరేటివ్స్ చురుకుగా పని చేయాలంటే ముఖ్యంగా కోఆపరేటివ్ మువ్‌మెంట్ అంటే యేమిటన్న విషయం చాలా మంది ప్రజలకు తెలియదు. దురదృష్టవశాత్తు యిలిటరసీ అసలు కోఆపరేటివ్ మువ్‌మెంట్ అంటే వారికి అర్థం కాదు. వారేమనుకుంటున్నారంటే యిది చీప్ మనీ లెండర్ అనుకుంటున్నారు. అట్లా కాకుండా యీ కోఆపరేటివ్ మువ్‌మెంట్‌ను కరపత్రాల ద్వారా పాపులరైజ్ చేయడానికి ప్రభుత్వం యెక్కువ ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. అంతే కాదు యీ కోఆపరేషన్ ఒక సబ్జక్టుగా స్కూల్ ఫైనల్ విద్యావిధానంలో ప్రవేశపెట్టడం. మరియు చిన్ననాటి నుంచి కూడా విద్యార్థులు కోఆపరేషన్ అండ్ డెమక్రసీ స్పిరిట్ అర్థం చేసుకోవడం వల్ల ఉపయోగాలు ఉన్నాయి కాబట్టి యిటువంటి సబ్జక్టు కంపల్సరీగా ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. ఈనాడు కోఆపరేటివ్ సంస్థలను తాలూకా లెవెల్‌లో, డిస్ట్రిక్టు లెవెల్‌లో నెలకొల్పడమే కాకుండా ప్రతి గ్రామములో కూడా విలేజ్ కోఆపరేటివ్ సొసైటీస్ యింకా యెక్కువగా నెలకొల్పాలి. ఎందుచేతనంటే Each member in the family can become a member in the village co-operative society. అందుచేత దానికి యెక్కువ ప్రాధాన్యం యివ్వాలని కోరుతున్నాను. ఇంటెన్సివ్ స్టాఫ్ ట్రయినింగ్ కూడా చాలా అవసరం. ఎఫిషియంట్‌గా పనిచేయాలంటే వారికి సక్రమమైన శిక్షణ యివ్వడం చాలా అవసరం. అందుచేత యీ యింటెన్సివ్ స్టాఫ్ ట్రయినింగ్ అనేది యెక్కువగా ప్రవేశ పెట్టాలని మనవి చేస్తున్నాను.

ఇకపోతే కోఆపరేటివ్స్ గురించి కాకుండా ఫిషరీష్ గురించి కొన్ని విషయాలు చెప్ప దలచుకున్నాను. మా తాలూకాలో వాస్తు మెజారిటీలో ఫిషర్‌మన్ ఉన్నారు. అక్కడ యీ 16 గ్రామాలలో 15000 మంది జనాభా యీ ఫిషర్‌మన్ నివసిస్తున్నారు. అందులో దానవాయి పేట ఒక మెయిన్ విలేజ్ ఉంది. ఈ 16 గ్రామాలలో కూడా బాహ్య ప్రపంచంతో, నాగరికత ప్రపంచంతో యేమాత్రం సంబంధం లేని పరిస్థితిలో వారు అల్లాడుతూ ఉన్నారు. దానికి కారణం యేమిటంటే అక్కడ కమ్యూనికేషన్స్ కాని, ఎలక్ట్రిసిటీ కాని, విద్యా సౌకర్యాలు కాని వారికి యేమాత్రం లేవు. మరి దానిని బేక్‌వర్డు యేరియాగా డిక్లేర్ చేశాము. ఈ ఫిషరీస్ వారు వీకర్ సెక్షన్స్ క్రింద వస్తున్నారు. అందుచేత ప్రభుత్వం దీనికి యీ అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలని ముఖ్యంగా మనవిచేస్తున్నాను. అక్కడ ఉన్నటువంటి వారు సుమారు 15000 రూపాయలు విరాళం యిచ్చి ఒక స్థలాన్ని కూడా యిస్తామని అక్కడ ఒక చిన్న పి. హెచ్. సి. నెలకొల్పాలని వారు అడుగుతున్నారు. మంత్రిగారు యీ విషయంలో ఆలోచించి వెంటనే అక్కడ ఒక పి. హెచ్. సి. ని యేర్పాటు చేయాలని కోరు తున్నాను. అంతేకాదు అక్కడ వారు చేపలు యెండబెట్టడానికి ఉప్పు చాలా అవసరం. ఈ ఉప్పు బస్తాకు వారికి 2 రూపాయలు సబ్సిడీ క్రింద యిస్తున్నారు. కాని ఫిష్ క్యూరింగ్ యార్డుమీద సేస్ క్రింద 75 పైసలు తిరిగి వసూలు చేస్తున్నారు. అంతే కాకుండా వారు చాలా పేద ప్రజానీకం. కాబట్టి యీ సెస్‌ను పూర్తిగా తొలగించా లని కోరుతున్నాను. ఈ మెకనైజ్డు బోట్ ట్రయినింగ్‌కు ప్రతి సంవత్సరం కూడా యీస్టు గోదావరి జిల్లా నుంచి కొద్దిమంది కేండేట్స్‌ను మాత్రమే సెలక్టు చేస్తున్నారు. ఈ ట్రయినింగ్‌కు కేండేట్స్‌ను అమలాపురం తాలూకా నుంచి తీసుకుంటున్నారు కాని మా తాలూకా నుంచి యెవరినీ కూడా తీసుకోవడం లేదు. అట్లా కాకుండా ఇద్దరు కేండేట్స్‌నైనా మా తుని తాలూకా నుంచి యీ మెకనైజ్డు ట్రయినింగ్‌కు తీసుకోవా లని మనవిచేస్తున్నాను. ఫిష్ క్యూరింగ్ యార్డ్సు కూడా నెలకొల్పుతున్నారు. తరు వాత యీ మధ్య ప్రభుత్వం యీ స్మాల్ ఫార్మర్స్ స్కీమ్ క్రింద సిమ్మెంటు ప్లాట్ ఫారమ్స్ నెలకొల్పుతున్నారు. వారు యింకా యీ చేపలను, యీ ఉప్పు యివన్నీ స్టోరేజ్ చేసుకోవడానికి స్టోరింగ్ హవుస్ నెలకొల్పాలని కోరుతున్నాను. ఈ ఫిషింగ్ చేసే తీర ప్రాంతంలో స్టోరేజ్ షేడ్స్ నెలకొల్పడం చాలా అవసరం ఎందుచేత నంటే యీ ఫిషింగ్-రాడ్స్, యీ చిన్న చిన్న తెప్పలు, నైలాన్ నెట్స్ యిటు వంటివి వారు అక్కడ పెట్టుకోవడానికి వీటిని తీసుకొని వెళ్ళవలసి వస్తోంది. అందు చేత వారికి యీ స్టోరేజ్ షెడ్‌లను నెలకొల్పాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:—అధ్యక్షా, యీ రోజు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తూ ప్రప్రథమంగా మన రాష్ట్రానికి వ్యవసాయం ప్రధానమైనటు వంటిది కాబట్టి యీ వ్యవసాయం విషయంలో ప్రత్యేకమైన ప్రాపర్ ప్లానింగ్, ఒక ప్రాపర్ ఎప్రోచ్‌మెంట్‌తో, రెండు సంవత్సరాల్లో మంచి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుం టున్నటువంటి మంత్రులు చొక్కారావుగారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ముఖ్యంగా లాస్టు కరీఫ్ సీజన్‌కు, యీ రబీ సీజన్‌కు మనకు కావలసిన యిన్‌పుట్స్ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని గతములో యెప్పుడూ లేనంతగా మన రాష్ట్రానికి యీ ఫెర్టిలైజర్స్ యింపోర్టు చేసినందుకు వారిని నేను చాలా అభినంది

న్నున్నాను. కాని వీరిని ఈవేళ అంతగా అభినందించలేక పోతున్నాను. కారణం యేమంటే యే రైతును అయితే అధికంగా పంటలు పండించమని ఎన్‌కరేజ్ చేస్తున్నామో ఆ రైతు పండించిన ధాన్యం వారి దగ్గర నుంచి తీసుకోవడానికి మనము తగు యేర్పాట్లు చేయలేకపోతున్నాము. పండించిన రైతు యొక్క అప్యాయతకు, ప్రేమకు మనము కరువు అయిపోతున్నామని చెబుతున్నాను. కేవలం ఉపన్యాసాలు చెప్పినంత మాత్రాన వారి కడుపు నిండదు. రైతు పరిస్థితి యెట్లా ఉందంటే వాడు ఎఫ్.సి.ఐ. దగ్గరకు పోతే సవాలక్ష కండిషన్స్ పెడుతున్నారు [illegible]ల్లర్స్ దగ్గరకు పోతే ధాన్యం కొంటాము కాని 2,3 నెలలు పోతేకాని డబ్బు [illegible] అని కొందరంటారు. మార్కెటు ధరకన్నా తక్కువ ధరకే కొనడం కాకుండా యీ మిల్లర్స్ కొనే ధాన్యంలో ప్రతి రైతు దగ్గర నుంచి ఒక్కొక్క బస్తా మీద ఆ మిల్లర్స్ తమకు ఖర్చులవుతాయని ఒక కే.జి. రెండు కే.జి. లు చొప్పున ఆ రైతుల దగ్గర నుంచి తీసుకొని బాధపెడుతున్నారు. ఆ రైతుకు ఒక ప్రక్క నుంచి యిన్‌పుట్స్ ధర చాలా పెరిగిపోయింది. కూలి రేట్లు చాలా పెరిగిపోయినాయి ఈ రోజు తూర్పుగోదావరి జిల్లాలో రైతుల దగ్గరకు వెళ్లి అడిగినప్పుడు కనీసం 800 రూపాయలు నుంచి 1400 రూపాయలు వరకు యీ రెండవ పంటకు యిన్‌వెస్టుమెంటు అయిందని రైతులకు చెబుతున్నారు.

0-40 a.m. ఈ పరిస్థితులలో రైతు రాబోయే రాబీ పంటలో కనీసం 20 బస్తాలైనా ధాన్యం అమ్మితే తప్ప పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు. 25, 30 బస్తాలు యావరేజ్ పండితే తప్ప రైతుకు మిగిలే పరిస్థితి లేదు. పశ్చిమగోదావరి జిల్లాలో అక్కడక్కడ కొద్దిగా రెండవ పంట రావడం, వచ్చిన చోట ధర కేవలం బస్తాకు 42, 43 రూపాయలు అడుగుతున్నారని తెలియడం, ఈ విషయం తెలిసిన ఆ జిల్లా రైతాంగం రాబోయే పంటలో వారి యొక్క పరిస్థితి ఎలా ఉంటుందోనని భయపడడమే కాకుండా, నేను వారం రోజుల క్రితం మా తాలూకాలో రైతు మహాసభకు వెడితే అక్కడకు వచ్చిన ప్రతి రైతు ఈ భయాన్ని వ్యక్తపరచడమే కాకుండా, రెండవ పంటలో రైతుకు సక్రమంగా రేటు గిట్టకపోయినట్లయితే అనేక కుటుంబాలు ఆత్మహత్య చేసుకోవలసిన పరిస్థితికి దిగజారుతుందని మనవి చేశారు.

పెస్టు కంట్రోల్‌కు సంబంధించి మనం ఎన్ని తీసుకొన్నప్పటికి ధరలు అధికంగా పెరిగిపోవడం, రైతుకు అనుకొన్న అప్పు బైట పుట్టకపోవడం వల్ల రైతుకు పెస్టు కంట్రోల్‌కు కావలసిన డ్రగ్స్ బైట కొనడానికి అవకాశం దొరకక, టైమ్‌లీ అప్లికేషన్ లేకపోవడం వల్ల పస్తు విరులెంట్‌గా ప్రాకిపోవడం జరుగుతున్నది. డిపార్టుమెంట్ అఫిషియల్స్ డే అండ్ నైట్ కృషి చేస్తున్నప్పటికి దోమకాటు కొన్ని కొన్ని చోట్ల ఐసొలేట్ చేసినప్పటికి విరులెంట్ ఫారమ్‌లోనే వడుతున్నాయని తెలుస్తున్నది. ఈ సందర్భంలో ప్రభుత్వం యిమిడియేట్‌గా తగినటువంటి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ రెడి చేసి, మా ఫుడ్ కార్పొరేషన్‌ను రు. 10 కోట్లు తెచ్చి పెట్టండి అని చెప్పాము అని కాకుండా పట్టుకువచ్చి పెట్టి, రాబోయే 15 రోజులలోగా రెడి చేసి పెట్టకపోయినట్లయితే పంట తెగిన వెంటనే ధాన్యం తీసుకొని డబ్బు అంద చేయక పోయినట్లయితే చాలా రైతాంగం దెబ్బతినడమే కాకుండా ప్రధమ పంటకు కూడా

ఏకరేజ్ తగ్గిపోయే భయం కూడా కనబడుతున్నది. ఈ విషయాలు మాటలలో కాకుండా చేతలలో నిరూపించాల్సిన అవసరం యున్నదని మనవి చేస్తున్నాను. ఈ పెస్టు కంట్రోల్ విషయంలో, యిప్పుడు చాలా చోట్ల పొట్టమీదకు వచ్చి దోమకాటుకు సంబంధించిన యిన్‌సెక్ట్సు వచ్చే అవకాశం యున్నది. వార్ ఫుటింగ్ మీద స్టాఫ్‌ను ఆఫీసర్స్‌ను మొబిలైజ్ చేసి రాత్రింబగళ్లు 15 రోజులు కృషి చేసేందుకు ప్రత్యేకమైన ఏర్పాటు చేయించాలి. తూర్పుగోదావరి జిల్లాలో యిది చాలా చోట్ల వస్తున్నదని మనవి చేస్తున్నాను. క్రాప్ యిన్‌సూరెన్స్ విషయం ముఖ్యంగా మనవి చేయదలచు కొన్నాను. ప్రభుత్వం యిది అసంభవం అని అనుకొన్నప్పటికి యిది సంభవంగా చేయవలసినటువంటి రోజు వస్తుందని మనవి చేస్తున్నాను. ఎక్కడైతే హైబ్రిడ్ వెరైటీస్ రిపార్టు చేస్తున్నామో అక్కడ ఎక్కువగా పెస్ట్సు వస్తున్నాయి. రైతు అధికంగా పెట్టుబడి పెట్టి వేసినప్పుడు రెండు పంటలు వరుసగా నాశనం అయ్యేటట్లయితే వాడు జీవితంలో మరల రికవర్ అయ్యే అవకాశం లేదు. వ్యాపారంలో లాగా అగ్రికల్చర్‌లో లాభాలు వచ్చే అవకాశం లేదు. అగ్రికల్చర్‌లో వచ్చేది స్టాటిక్ యిన్‌కం. ఈ సంవత్సరం వచ్చిన లాస్ వచ్చే సంవత్సరం రికూప్ చేసుకుంటాము అంటే జరిగేటువంటి విషయం కాదు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని కేంద్రప్రభుత్వం మీద ప్రెషర్ తీసుకువచ్చి క్రాప్ యిన్‌సూరెన్స్ పద్ధతి పెడితే తప్ప రైతుకు ఫ్యూచర్‌లో సేఫ్టి కల్పించడం లేదు కాబట్టి యిది ఎంతమాత్రం జాప్యం చేయడానికి వీలు లేదని మనవి చేస్తున్నాను. ఇంటర్ క్రాపింగ్ పాట్రన్‌లో ముఖ్యంగా మారేడుమిల్లి ఫారెస్టు ఏరియాలో కోకో ఫార్మింగ్ బాగా జరుగుతున్నది. అక్కడ ఫారమ్ డెవలప్ చేస్తున్నారు, అక్కడ చేస్తున్నటువంటి శాప్‌లింగ్స్ మా కోనసీమలాంటి ప్రాంతంలో కోకోనట్ గార్డెన్స్ షెడ్స్‌లో వేయడానికి ప్రత్యేకమైన పథకం స్టార్టు చేశారు. దీనికి యిన్‌సెంటివ్‌గా కాంపెయిన్ చేయవలసిన అవసరం యున్నది. వారం రోజుల క్రితం కోకో ఫారమ్ చూడడం జరిగింది. ఆ ఫారమ్‌లో ఉండే స్టాఫ్‌కు, అసిస్టెంట్ డైరక్టర్, మేనేజర్‌కు హౌసింగ్ ఫెసిలిటీ లేదు. ఆ చుట్టుపట్ల ఉండే ప్రదేశంలో వారికి అద్దెకు తాచెడ్ హౌసెస్ కూడా దొరికే పరిస్థితి లేదు. అసిస్టెంట్ డైరక్టర్ ఆఫీసును 10, 15 మైళ్ల అవతల రంపచోడవరంలో పెట్టారు. ఆ విధంగా కాకుండా ఆ ఫారములోనే ఈ ఆఫీసు ఉండి, ఆ ఆఫీస్ సిబ్బందికి కావలసిన హౌసింగ్ ఏర్పాటు చేయవలసిన బాధ్యత యున్నదని మనవి చేస్తున్నాను. కోకోనట్ రిసర్చి ఫారమ్ స్టేషన్‌కు గతంలో చాలా మీగర్ ఫండ్స్ యిస్తూ వచ్చారు. ఇప్పుడు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ రిసర్చివారు కొంత ఫండ్స్ ఎక్కువగా యిస్తారని తెలిసినది. అది కాకుండా అగ్రికల్చర్ యూనివర్శిటీ వారి చేత హెచ్చుగా ఫండ్స్ యిప్పించి ఈ రిసర్చి స్టేషన్స్‌లో వచ్చే ఫలితాలను మనం సర్‌ప్లస్‌గా పొందవలసిన అవకాశం ఎక్కువగా యున్నదని మనవి చేస్తున్నాను. ఫిషర్‌మెన్ కాచ్ చేసినటువంటిది అంతా ఆ ఏరియా నుంచి మొబిలైజ్ చేయాలంటే, సరైన రోడ్ లేకపోవడం వల్ల మీడియేటర్స్ బెనిఫిట్ పొందే అవకాశం యున్నది. యాక్చ్యుయల్ బెనిఫిషియరీ కావలసిన ఫిషర్‌మెన్‌కు మంచి లాభం కలగాలి అంటే రోడ్ సదుపాయం లేనిదే జరగదు. ఫిషరీస్ డిపార్టుమెంట్‌కు చేయవలసిన సేవ ఎంత ఉన్నప్పటికి ఈ సంవత్సరం బడ్జెట్‌లో చూపించిన ఎలాట్‌మెంట్ చాలా

ఫీగర్‌గా కనబడుతోంది. దీనికి యింకా హెచ్చుగా యివ్వవలసిన అవసరం యున్నది. బోట్స్ ఎలాట్‌మెంట్‌లో ఫ్రాడ్ జరగకుండా సక్రమంగా జెన్యూయిన్‌గా ఉండే ఫిషర్‌మెన్‌కు యివ్వవలసిన అవసరం యున్నది. ఈ విషయంలో కొంత మిస్చిఫ్ అక్కడక్కడ జరుగుతున్నట్లుగా తెలుస్తున్నది. కొంతమంది మీడియేటర్స్ బోట్స్ యిప్పిస్తామని, అమాయకులైన ఫిషర్‌మెన్‌ను మోసం చేసి వారు లంచాలు తీసుకొని, డబ్బులు యిచ్చే వారికే బోట్స్ యిప్పించి లేనటువంటి వారికి లేకుండాచేసే యిటువంటి పొరపాట్లు జరుగుతున్నాయని తెలుస్తున్నది. అటువంటిది లేకుండా రెక్టిఫై చేయాలని మనవి చేస్తున్నాను. యనిమల్ హజ్‌బెండరి విషయంలో దూడలకు వచ్చే జబ్బులకు అవసరమైన మందులు కొన్ని యింపోర్టు చేకోవలసి యున్నది. కొన్ని స్పెసిఫిక్ డ్రగ్స్ యింపోర్టు చేయడానికి అవసరమైన ఫారెన్ ఎక్స్‌చేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో ఎరేంజ్ చేసి చేయించాలని మనవి చేస్తున్నాను. పౌల్ట్రి డెవలప్‌మెంట్ విషయంలో తూర్పు గోదావరి జిల్లాలో కోనసీమలో అవకాశం ఉన్నప్పటికి అక్కడ ఎగ్ బ్యాంక్ ఫెసిలిటీగాని, వాటిని పర్‌చేజ్ చేసే ఆర్గనైజేషన్ గాని లేకపోవడం వల్ల ఆ ప్రదేశంలో ఉన్నప్పటికి కూడ సద్వినియోగం చేసుకోలేకపోతున్నాము. తూర్పు గోదావరి జిల్లాలో పౌల్ట్రి డెవలప్‌మెంట్, ఎగ్ బ్యాంకు పెట్టాలని మనవి చేస్తున్నాను. కో ఆపరేటివ్ డిపార్టుమెంట్ విషయంలో ప్రత్యేకంగా ఒక విషయాన్ని డిపార్టుమెంటు వారి దృష్టికి మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. తూర్పు గోదావరి జిల్లాలో రావుల పాలెం ఏరియాలో ఫ్రూట్ గ్రోయర్ సొసైటీ రిజిష్టర్ చేశారు. అది యాక్చుయల్‌గా స్పాన్‌సర్లు చేసే వారికి కాకుండా మధ్య ఉండే దళారీలు కొంతమంది ఆ సంస్థను చేతికి దక్కించుకొని కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ నుంచి లక్షల రూపాయలపైన తీసుకొని దానినంతా వారు వినియోగించుకొని ఆ సొసైటీకి వచ్చే లాండ్ సబ్‌లీజ్‌కు యిచ్చి యాక్చువల్ బెనిఫిషియరీస్ అయిన పూర్-ఫార్మర్స్‌కు దక్కకుండా మధ్య ఉండే దళారీలు దానిని అనుభవించడం జరిగింది. మంత్రిగారి దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినప్పుడు దానిని సూపర్‌సీడ్ చేశారని తెలిసినది. అయినప్పటికి ఇంకా ఆ లంక భూమి అంతా వారే అనుభవిస్తూ బెనిఫిషియరీకి దక్కకుండా చేస్తున్నందుకు ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకమైన చర్య తీసుకొని ఆ ఫ్రూట్ గ్రోయర్స్ సొసైటీవారు; రియల్ బెనిఫిషియరీస్ ఎవరు ఉన్నారో వారు బెనిఫిట్ పొందేలాగా చూడాలని మనవి చేస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. కమలాదేవి (పామర్రు) :— అధ్యక్షా, ఈ దినం ప్రవేశపెట్టిన నాలుగు డిమాండ్స్‌ను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఇందులో అనేక ప్రజా సౌకర్యమైన కార్యక్రమాలు రూపొందించబడినాయి. ఆంధ్రప్రదేశ్‌లో సముద్ర తీరం చాల యున్నది. అయితే ఫిషింగ్ హార్బర్స్ చాల లిమిటెడ్‌గా ఉన్నాయి. కేవలం వైజాగ్, కాకినాడలలో మాత్రమే యున్నాయి. ఇతర రాష్ట్రాలవారు కూడ మన ఆంధ్రప్రదేశానికి రావడంవల్ల ఫిషింగ్ చేయడం చాల రద్దీగా యున్నది. అందువలన కోస్తా జిల్లా, ప్రతి జిల్లాలో ఒక ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. ఫిషింగ్ చాల కష్టమైన జాబ్. అందుచేత షెడ్యూల్డు ట్రైబ్స్‌కు, షెడ్యూల్డు కాస్టులకు యిస్తున్న సౌకర్యాలన్నీ వీరికి కూడ అందచేయాలి.

ఆ ఏరియా నుంచి ఆ ప్రొడక్ట్సును తీసుకురావడానికి రోడ్డు అవకాశాలు లేవు. ఆ ఏరియాలో రహదారి సౌకర్యం కలుగజేయాలని మనవి చేస్తున్నాను. సీ ప్రొడక్ట్సు ఎక్కువగా నిలవ ఉండవు. అందువల్ల ఐస్ అండ్ కోల్డు స్టోరేజ్ ప్లాంట్ ఫిషింగ్ హార్బర్ ఉన్న ప్రతిచోట పెట్టాలి. దూర ప్రాంతాలకు ఎగుమతి చేయడం కోసం ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీస్ కూడ ఏర్పాటు చేయాలి. రిఫ్రిజిరేటర్ వాన్స్, ట్రెయిన్స్‌లో కూడ ఫ్రిజిడేర్ కంపార్టుమెంట్సు నెలకొల్పాలని మనవి చేస్తున్నాను. ఫిషింగ్ ప్రొడక్ట్సు మన ప్రాంతంలో ఎక్కువ ఉన్నవి. అందువల్ల త్రివేండ్రంలో ఉన్నట్లుగా షార్క్ లివర్ ఆయిల్, కాడ్ లివర్ ఆయిల్ ఫాక్టరీస్ మన ఆంధ్ర ప్రదేశ్‌లో నెలకొల్పినట్లయితే ఉద్యోగావకాశాలే కాకుండా ఫిషింగ్ జాగ్రత్తగా సమకూరుస్తాము. దానివల్ల ఫారెన్ ఎక్స్‌చేంజ్ కూడ వస్తుందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఫిష్ క్యూరింగ్ సెంటర్లను నెలకొల్పవలసిందిగా మనవి చేస్తున్నాను. 10-50 a. m. యూనిమల్ హస్బెండ్రీకి సంబంధించి—ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ సెంటర్లు జిల్లా హెడ్ క్వార్టర్సులోనే ఉన్నాయి కాని తాలూకా హెడ్ క్వార్టర్సులో లేవు. తాలూకా హెడ్ క్వార్టర్సులో కూడా ఉంటే చాలా సౌకర్యం ఉంటుంది. జిల్లా నుంచి మెడిసిన్ తెచ్చి తాలూకా హాస్పటలలో ప్రిజర్వ్ చేయడం కష్టం. జిల్లా హెడ్ క్వార్టరు నుంచి తాలూకా హెడ్ క్వార్టరుకు తెచ్చేటప్పుడుపాడై పోయే ప్రమాదం ఉంది తాలూకా హెడ్ క్వార్టరులో కూడా ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషను సెంటర్లు పెట్టాలని కాటిల్ బ్రీడింగ్ కోసం తగు శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామాలలో బీడు భూములు కూడా తీసుకుంటున్నారు కనుక కాటిల్ ఫాడర్ తక్కువై పోయింది. అందువల్ల ఫాడర్ ఫాక్టరీలు కూడా ఎక్కువగా నెలకొల్పాలని మనవి చేస్తున్నాను. వ్యవసాయం విషయంలో సర్వీసు కో ఆపరేటివ్స్ ప్రారంభించడం అవసరం. రెండు మూడు ఎకరాలు చొప్పున ఇస్తున్నాం. అది ఎకనమిక్‌గా ఉండటం కష్టం. దానికి మెకనైజ్డు మోడరన్ ఎక్విప్‌మెంట్ ఉపయోగించడం ఎకనామిక్ కాదు. అందువల్ల సర్వీసు కో ఆపరేటివ్స్ పెడితే బాగుంటుంది. జిల్లాకు ఒక చోటనైనా ఎక్స్‌పెరిమెంటల్‌గా తీసుకుని పెట్టవలసి ఉంది. అట్లా పెట్టినట్లయితే ఎకనమిక్‌గానే కాకుండా లాభాలు కూడా వస్తాయి కనుక ట్రయిల్ బేసిస్ మీదనైనా చేయాలని మనవి చేస్తున్నాను. సహకార రంగానికి సంబంధించి ; జిల్లా హెడ్ క్వార్టర్సులోనే సహకార సంఘాలు ఎక్కువగా ఉంటున్నాయి. ట్రైబల్ ఏరియాలలో కూడా సహకార సంఘాలు, సూపర్ బజార్లు ఉంటే ఆక్కడ ఉండే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. అటవీ శాఖకు సంబంధించి చెప్పాలంటే డిపారెస్టేషను త్వరగా చేయడం చాలా డేంజరస్. ఇప్పటికే పొల్యూషన్ ఎక్కువైనది. డిపారెస్టేషను చేస్తే ఇంకా ఎక్కువ అవుతుంది. ఎక్కడెక్కడ అవసరమో అక్కడ చేసి రాయలసీమ, తెలంగాణా ప్రాంతంలో ఎక్కువ వేస్టు లాండు ఉంది కనుక అక్కడ టీక్ ప్లాంటేషన్స్ వేస్తే బాగుంటుంది. టీక్ అనేది రాక్షస జంతువు వంటిది. ఎంత మొండి జాతి అంటే ఎక్కడ వేసినా పైకి వస్తుంది. అడవులలో సరైన రహదార్లు లేనందున అక్కడ ఉండే ప్రొడక్ట్సు బైటకు తేవడానికి కష్టంగా ఉంది. మధ్య దళారీలు కావలసినంతమంది ఉంటున్నారు. సరైన రోడ్డు అవకాశాలుంటే అడవులలో ఉండే సంపద బైటకు రావడానికి అవకాశం ఉంటుంది.

ఇందుకై ఎక్కువ శ్రద్ధ వహించాలని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెపుతూ లవు తీసుకుంటున్నాను.

శ్రీపాల వెంకటావు (చెయ్యేరు) :— అధ్యక్షా నేడు మన ముందున్న డిమాండ్లను నేను బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు తమద్వారా మనవి చేయ దలచాను. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజానీకానికి వ్యవసాయం ముఖ్యమైన వృత్తి. గత రెండు సంవత్సరాలలో మన ప్రభుత్వం ఈ విషయంలో మంచి అభివృద్ధి సాధించిం దని చెప్పడానికి సందేహంలేదు. ఎరువులు సప్లయి విషయములో కాని పంటలకు వచ్చిన తెగుళ్ళ నివారణ విషయంలో కాని మన రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులను బాగా ఆదుకున్నది. ఐతే ప్రస్తుతం ఉండే ధరలు చూస్తే రైతు చాలా కృంగిపోతున్నాడు. ఇదివరలో రెండవపంటకు నీరు ఇచ్చేరోజులలో ప్రతి గ్రామం వారు ముందుకు వచ్చి మాకు రెండవ పంటకు నీరు ఇవ్వండి అని బ్రతిమలాడేవారు. ఈ నాడు ముఖ్యమంత్రిగారు కావలసినంత నీరు ఉంది కనుక ఎరువులున్నాయి కనుక కావలసినవారికి లేదనకుండా ఇవ్వండి అని చెప్పినప్పటికి, మాకు అక్కరలేదు, మేము ఊడ్చలేము, మాకు గిట్టుబాటు ధర రాదని రైతులు ముందుకు రావడంలేదు. ఎరువుల ధరలు పెరిగిపోయి ధాన్యం ధరలు తగ్గడం ఒకటి. ఈ సంవత్సరం వచ్చిన అధిక వర్షాలవల్ల మొదటి పంట పూర్తి దెబ్బతినడం మరొకటి. దీనిలో గిట్టుబాటు ధర రాక, రెండవ పంటకు పెట్టుబడి పెట్టలేక, పెట్టుబడి పెట్టినా గిట్టుబాటు ధర రాదనే ఉద్దేశంతో రైతువాలా వెనుకంజ వేశాడు; ముమ్ముందు రోజులలో వ్యవసాయం చేయ డానికి రైతు ముందుకు రాడని భయంగా ఉంది. ఎఫ్.సి.ఐ ధాన్యం కొనడంలో ఏ విధంగా ఇబ్బందులు పెడుతున్నది. చాలా మంది చెప్పారు. ఎఫ్.సి.ఐ. వారే డైరెక్టుగా కొనడం కాకుండా ఇక్కడ రాష్ట్రంలో కార్పొరేషను ఉంది కనుక వారి ద్వారా ధాన్యం సేకరించి ఎఫ్.సి.ఐ. వారికి ఇచ్చినట్లయితే, ఆవిధంగా ఛానలైజ్ చేసి నట్లయితే, తీసుకోమని వారు చెప్పినా ఇబ్బంది ఉండదు, రైతుకు అనుకూలంగా ఉంటుంది. మనసిబ్బందితో చెప్పుకొని ఏర్పాటు చేసుకోడానికి వీలుగా ఉంటుంది కనుక దీనిని ఆలోచించాలని కోరుతున్నాను. రైతుకు వ్యవసాయం తరువాత ముఖ్య మైనది పశువులు-పాడి పరిశ్రమ. ముర్రా, జెర్సీ వగైరా మంచి జాతులను తెచ్చి మనం ఇంట్రొడ్యూస్ చేస్తున్నాము. వాటికి సరైన ఆహారం లేనందువల్ల రైతు చాలా ఇబ్బంది పడుతున్నాడు. 1955 నాటి బడ్జెటులో తాలూకా హెడ్ క్వార్టర్సు పశు వుల హాస్పటల్‌కు మూడు వేల రూపాయలు ఇచ్చేవారు అదే మూడు వేల రూపా యిల మొత్తం ఈనాటికి ఇస్తున్నారు. ఎన్నోవిధాల ధరలు పెరిగాయి. 1955 లో యావరేజి అటెండెన్సు 25 ఐతే ఈ రోజున 60వరకు పెరిగింది. ధరలు రెట్టింపు పెరిగినాయి. ఐనప్పటికి మూడు వేల రూపాయలు ఇవ్వడమంటే ఏ విధంగాను సరి పోదు కనుక 15 వేలనుంచి 25 వేలవరకు తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పటల్‌కు పెంచిననాడే రైతులకు ఏమైనా ఉపయోగపడుతుంది. అమలాపురం హాస్పటలులో పెద్దకేసులేవైనా వచ్చినట్లయితే డాక్టరుగారు ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నారు. కావ లసిన ఇన్‌స్ట్రుమెంట్సు కూడా లేకుండా ఉన్నాయి పశువుల-పాడి అనేదిరైతుకు సైడ్ బిజినెస్ వంటిది కనుక పశుపోషణ, పాడి విషయం ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ఇకచేపల పరిశ్రమగురించి, మనకు వెయ్యి కిలోమీటర్ల సముద్ర

తీరం ఉంది. అదీకాక ఇన్‌లాండ్ ఫిషరీస్ క్రింద అనేకవేల చెరువులున్నాయి. చేపలను పట్టి తీసుకురావడానికి అదే వృత్తిగా కలిగిన 10 లక్షలమంది బెస్తవారు న్నారు. వారు చాలా వెనుకబడినవారు. వారు పట్టిన క్యాచ్ బజారుకు తీసుకురావడానికి కూడా లేక క్యాచ్ అంతా పాడైపోతున్నది. క్యూరింగ్ చేసి నిలవ చేయాలంటే దానికి దగిన యార్డులేవు. వీటిని దృష్టిలో పెట్టుకుని అట్టడుగున ఉన్న వీరిని షెడ్యూల్డ్ కులాల మాదిరి ట్రీట్ చేయవలసిన అవసరం ఉంది. వారెంతో కాలంగా ఆందోళన చేస్తున్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం చేయవలసిన పని అయినప్పటికీ కనీసం వారికి సహాయం అందజేస్తే కొంత పైకివస్తారని మనవి చేస్తున్నాను. పౌల్ట్రీఫారమ్స్ విషయమై ప్రభాకరరావుగారు చెప్పారు. చాలాచోట్ల ఈ విషయమై ముందుకు వస్తున్నారు కాని ఎక్స్‌పోర్టుచేసే పరిస్థితి లేనందున వెనుకబడిపోతున్నారు. కొన్ని చోట్ల నష్టం రావడంవల్ల ప్రోత్సాహంగా ముందుకు రావడంలేదు. ఈ సౌకర్యం కలిగిస్తే పౌల్ట్రీలు అభివృద్ధి కావడమేకాక కొంతవరకు ఆహారసమస్య తీర్చడానికి కూడా ఉపయోగపడుతుందని మనవిచేస్తున్నాను. సహకార రంగం తీసుకుంటే ఐదారు సంవత్సరాలుగా ఎన్నోరకాలుగా వటవృక్షం మాదిరిగా అన్నిమూలలకు వ్యాప్తిచెందుతున్నాయి. వీటిద్వారా పేదప్రజలకు బలహీన వర్గాలకు సహాయం అందచేస్తూవచ్చాం

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి (దొమ్మత్):— అధ్యక్షా, నేను చర్చలో ఉన్న అన్ని డిమాండ్లు నేనుబలపరుస్తున్నాను. మనది వ్యవసాయరాష్ట్రం. వ్యవసాయ శాఖ చాలా ముఖ్యమైనది. ఈ శాఖ సమర్థతను పెంచి వ్యవసాయదారులకు దీనిని సన్నిహితంగా తీసుకువెళ్ళి మనరాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి బాగా పెరగడానికి వ్యవసాయశాఖామంత్రి చొక్కారావుగారు తీసుకుంటున్న చొరవ చూపిస్తున్న శ్రద్ధ, చేస్తున్న కృషికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. చాలా ఎడ్వాన్స్‌గా ఖరీఫ్ ప్రోగ్రామ్, రబీ ప్రోగ్రామ్ వేసుకొని ఉత్పత్తులను బాగా 11-00 a. m. పెంచడం కూడా జరిగింది. రసాయనిక ఎరువులు పుష్కలంగా దొరుకుతున్నందుకు నేను మన ముఖ్యమంత్రిగారిని వ్యవసాయ మంత్రిగారిని అభినందిస్తూ ధర మాత్రం చాలా విపరీతంగా పెరిగిపోయిందని ఇతర గౌరవ సభ్యులు చెప్పిన స్టేటుమెంటుతో ఏకీభవిస్తూ దీనికి సబ్సిడీ ఇచ్చి అయినా తక్కువ ధరలకు రైతులకు సప్లయి చేయాలని మనవి చేస్తున్నాను. అందరికి సరిపోయినన్ని విత్తనాలు దొరకడం లేదు. సరి అయిన సమయంలో దొరకడం లేదు. కొన్ని కొన్ని సందర్భాలలో క్వాలిటీ కూడా సరిగా లేదు. దాన్ని గురించి ప్రభుత్వం, ముఖ్యంగా వ్యవసాయ శాఖ తీవ్రంగా ఆలోచించాలి. సీడ్స్ కార్పొరేషన్ చాల తొందరగా ఏర్పాటు చేసి రైతుకు సకాలంలో అవసరం ఉన్నప్పుడు విత్తనాలు అందించడం, క్వాలిటీ మంచిగా ఉండేటట్లు చూడడం అవసరం. సస్యరక్షణకు బజారులలో దొరికే మందులలో చాల కల్తీ ఉన్నది. కల్తీ మందులను పట్టుకొని తీవ్రమైన శిక్షలు ఇచ్చి రైతులను ఆ బాధ నుంచి విముక్తి చేయాలి. వ్యవసాయ శాఖ రైతులకు సాంకేతిక సహాయం అందించవలసిన అవసరం ఉంది. దురదృష్టవశాత్తు క్రింది స్థాయిలో కేవలం రిపోర్టు పంపడానికి టూరు డైరీలు వ్రాయడానికి పరిపాలనా సంబంధమైన కార్యక్రమాలు చేపట్టడానికే సరిపోతుంది. వీరు రైతులకు కావలసిన టెక్నికల్ నో హౌ అందించలేకపోతున్నారు.

ఐ. ఎం. ఎస్. అప్పులు వ్యవసాయ శాఖనుంచి సహకార శాఖకు మార్చినట్లయితే వ్యవసాయ శాఖకు తీరిక దొరుకుతుంది. వీరి సేవలు రైతులకు అందుబాటులోనికి రావడానికి వీలుంటుంది. 1974-75 లో 1,33,710 సోయిల్ శాంపిల్స్ చూస్తే ఈ 75-76 టార్గెట్ 96 వేలకి తగ్గించారు. ఆ 96 వే లో కూడా డిసెంబరు వరకు కేవలం రు. 67,650 మాత్రమే అయినాయి. ఈ లెక్కను చూసుకుంటే 1974-75 లో ఉన్నంత కూడా 75-76 లో ఉండదు అని తెలుస్తుంది. దాన్ని గురించి చాల శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. అనేక నవీన పద్ధతుల వల్ల, క్రొత్త విత్తనాలవల్ల ఈనాడు వ్యవసాయం కూడా ఒక పరిశ్రమగా మారిపోయింది చాల పెట్టుబడి పెట్టవలసివస్తూంది. లాభం అతిగా రాదు. ఒక మోతాదుగా వస్తుంది. కాని నష్టం వస్తే మాత్రం రైతు పూర్తిగా చెడిపోయేంత నష్టం వస్తుంది. అందుచేత ముఖ్యమంత్రిగారు వ్యవసాయదారులకు గిట్టుబాటు ధర ఇప్పించడానికి కృషిచేయాలి. పంటల భీమా పథకం కూడా వెంటనే ప్రవేశపెట్టాలి. చాల చోట్ల మిల్కు చిల్లింగు సెంటర్స్ పెట్టారు. చిన్న చిన్న రైతులకు చాల సహాయం అందిస్తున్నారు. కాని పాల ఉత్పత్తి దారుకు రు 1-40 పైసలు మాత్రమే ఇస్తున్నారు. అది ఏ మాత్రం రెమ్యునరేటివ్‌గా లేదు. కాబట్టి చాల మంది దానిని వదులుకునే ప్రమాదం కూడా ఉంది. దానిని 1-70 పైసలు చేయాలి. సిద్దిపేటలో ఒక చిల్లింగు సెంటరు ఏర్పాటు చేయాలి. స్మాల్‌ఫార్మర్స్ కార్యక్రమం మెదక్ జిల్లాలో 74-75 లో ప్రారంభం అయింది. కాని రెండు సంవత్సరాలు పూర్తి అయినా కూడా మేము చెప్పుకోదగిన విజయాలు సాధించలేక పోయినాము. దానికి కారణం ఏ బ్యాంకు కూడా ముందుకు రావడం లేదు. ముఖ్యంగా ఎల్. ఎం. బి.లు మాత్రం ముందుకు వస్తున్నాయి. కాని అక్కడ కూడ ఓవర్‌డ్యూ పరిస్థితి పెరిగిపోయినందువల్ల వారు కూడా నిస్సహాయ పరిస్థితిలో ఉన్నారు. హరిజనులకు ఇళ్లు కట్టుకోడానికి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ వారి దగ్గర రు. 10 కోట్లు తీసుకుని ఇచ్చినట్లుగా ఈ స్మాల్ ఫార్మర్స్ డెవలెప్‌మెంటు స్కీములకు కూడా బ్యాంకులనుంచి డబ్బు తీసుకుని ఇవ్వాలని నేను సూచిస్తున్నాను. ఫిషరీస్ కి గ్రామాలలో కోపరేటివ్ సొసైటీస్ పెట్టి చెరువులు వారికే ఇవ్వాలి. అడవులలో ఏవో ఒక చెట్లు, చివరకు యూకలిప్టస్ అయినా సరే పెంచాలి. చెట్లు లేకుండా అడవులు ఉన్నాయి. చెట్లు పెంచని పక్షంలో అడవులు పేదవారికి పట్టాలు ఇప్పించమని కోరుతున్నాను.

శ్రీమతి డి. భాను తిలకం (కొత్తపేట) :—అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి డిమేండ్స్ అన్నిటినీ నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ముఖ్యంగా మన దేశంలో ఈనాడు సహకార రంగం అతి ముఖ్యమైనటువంటిది. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఆర్థిక కార్యక్రమం అన్ని వర్గాలవారికి సంపూర్ణంగా ఫలప్రదం కావడానికి సహకార రంగం ఎంతో అవసరం. అన్ని వర్గాలవారికి కల్పవృక్షంగా సహకార రంగం చేయూతనిస్తోంది. ఈనాడు మన రాష్ట్రంలో ప్రతి తాలూకాకు సూపర్ బజార్లు ఏర్పాటు చేయడం ఇంచుమించు దాదాపు పూర్తి అవడం జరిగింది. ఆ సూపర్ బజార్లు అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే లాగ, నిత్య అవసర వస్తువులు ప్రజలకు అందుబాటులో ఉండే లాగ చూడవలసిన బాధ్యత కేవలం సహకార రంగం మీదే ఆధారపడి ఉంది. తరువాత సూపర్ బజార్లు పనిచేసే తీరు

పరిశీలించడానికి రాష్ట్రం తరపున గాని జిల్లాలవారీగా గాని నిఘా శాఖలను ఏర్పాటు చేస్తే బాగుంటుందేమో నని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. సూపర్ బజారులో పని చేసేందుకు 75 పర్సెంటు అయినా ఆడవారికి ఛాన్సు ఇచ్చి ఆడవారిని ఎంప్లాయీస్‌గా చేర్చుకుంటే బాగుంటుంది వెనుకబడిన వర్గాలకు, హరిజనులకు ప్రభుత్వం ఇళ్ళస్థలాలు మంజూరు చేస్తోంది. వారికి ఇళ్ళు కట్టుకునేందుకు ధనాభావం ఏర్పడుతోంది. కనుక సంఘాల ద్వారా హరిజనులకు, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక సహాయం చేసి ఇల్లు కట్టుకోడానికి ఏర్పాటు చేయమని ప్రభుత్వానికి మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

11-10 a.m.

కుమారి కమలమ్మ (నకిరేకల్):— అధ్యక్షా, సభవారి ముందు చర్చలో ఉన్న డిమాండ్లను నేను బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. అనావృష్టి ప్రాంతాలలోనే కాకుండా మిగతా ప్రాంతాలలో కూడా ఈనాడు ఆర్థికాభివృద్ధికై జరుగుతున్న కార్యక్రమాలు గురించి చెప్పదలచుకున్నాను. గొర్రెల పెంపకం విషయం తీసుకుంటాను. మనది భారతదేశంలో రెండవ రాష్ట్రం. ఐనప్పటికి ఇక్కడనుండి ఉన్ని ఉత్తరప్రదేశ్‌కు వెళ్ళి అక్కడ నేయబడుతున్నది. మనరాష్ట్రంలో 80 లక్షల గొర్రెలున్నాయి. వాటినుంచి వచ్చే ఉన్నిని ఉపయోగపరచుకోడానికి ఒక్క చోటనైనా ఉన్ని మిల్లు లేకుండా పోయింది. మనరాష్ట్రంలో ఉన్ని మిల్లు పెట్టినట్లయితే ఆర్థికంగా ముందుకుపోవడమే కాకుండా ఇక్కడ లేబరుకు ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతున్నాయి. అట్లాగే కోళ్ల పెంపకం, పందుల పెంపకం. వెనుకబడిన ప్రాంతాలకు వెనుకబడిన తరగతులకు ఇది బాగా ఉపయోగపడుతుంది. గ్రామాలలో పందులను ఎరుకల వారు, వడ్డెర వారు పెంచుతారు. ఐనా వారికి ఇది చెందడంలేదు. అట్లాగే కోళ్ళ పెంపకం వచ్చేసరికి, హైదరాబాదులో ఎక్కడచూచినా కోళ్ల పెంపకం పెద్దవారి చేతులలో ఉంది. పేదవారికి అట్టడుగున ఉన్నవారికి సహాయం చేయాలి అనుకుని ఏ కార్యక్రమం ప్రారంభించినా ఉన్నవారే తీసుకువెళ్లి పోతున్నారు. మిగిలింది ఎక్కడ? పాడి అభివృద్ధి అనేది స్త్రీలకు శ్రద్ధ ఉండే విషయం. వ్యవసాయ కూలీలుగా ఉండే స్త్రీలకు రెండు బర్రెల చొప్పున ఇవ్వాలి. పాడిని అభివృద్ధి చేస్తే వారు ముందుకురావడానికి వీలుంది. ఒక ఇంట్లో కనీసం 25 కోళ్లు ఐనా ఉండాలి. అటువంటి అభిప్రాయన్ని గ్రామాలలో తీసుకువచ్చిననాడు గ్రామంలో ఉన్న వారికి సరైన ఆహారం కూడా ఉంటుంది. ఆర్థికంగా ముందుకు రావడానికి వీలుంటుంది. ఆ విధముగా చేయవలసిన అవసరం ఉంది. ఇక సహకార సంఘాల విషయం. చాలా గట్టిగా సహకారం చేస్తున్నాము. క్రొత్తగా నేను సి. సి. బాంకు మెంబరు అయినాను. ఎప్పటినుంచో డిపాజిట్లు రైతులు కట్టారు. 10 శాతం వరకు రైతులనుంచి డిపాజిట్లు తీసుకున్నారు దానిపై ఒక్క రూపాయి కూడా వడ్డీ ఇవ్వలేదు. ఆంధ్ర బాంకు, కెనరా బాంకు వారైతే డిపాజిటు మీద కొంతశాతం వడ్డీ తప్పనిసరిగా ఇస్తారు. ఒక రూపాయి ఐనా వడ్డీ ఇవ్వడానికి వారు శ్రద్ధ చూపలేదు. వడ్డీ కూడా ఇచ్చే పద్ధతి ఉంటే తప్పని సరిగా డిపాజిట్లు పెరుగుతాయి. మల్టీపర్పస్ సంఘాలున్నాయి. అక్కడ దొంగ సంతకాలు పెట్టి డబ్బులు తినేవారు. రైతుల సంతకాలు పెట్టి తినేవారు సె. 51 ఇంక్వైరీ పెట్టారు. ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదు. గ్రామాలలో పన్నులు ఇవ్వకపోతే చెంబులు, గిన్నెలు అమ్మి తీసుకుంటారు. ఈ

విధంగా వేలు, లక్షలు తినేసిన తరువాత ఏ విధమైన శిక్ష పడకుండా ఉంటే ఇంకా తినడానికి అవకాశం దొరుకుతుంది. తొందరగా పె. 51 ఇంక్వైరీ పూర్తి అయ్యేట్లు చూడాలి. వ్యవసాయ పంట పండించిన వారికి ఒక ధర, కొనేవారికి ఒక ధర, వినియోగదారుకు ఒక ధర, ఇందులో మధ్య దళారీ తినేస్తున్నారు. పండించే వానికి సరైన ధర దొరకడం లేదు. వినియోగదారుకు సరైన ధరకు దొరకడం లేదు. మధ్య ఉన్నవారు బాగుపడుతున్నారు. ఈ విషయం ప్రభుత్వం చూడాలి. సహకార సంఘాలు, సూపరు బజార్లు ఏర్పాటు చేస్తున్నారు. కొంతమంది పది వేలు, ఇరవై వేలు వసూలుచేసి కడుతున్నారు. చివరకు వారు మెంబరుగా లేకుండా పోతున్నారు. డబ్బు వసూలుచేసి సూపరు బజారు పెట్టాలి అనుకున్నవారు లేకుండాపోయి మరొకరు వస్తున్నారు. కనుక ఎవరు మొదటినుంచి శ్రద్ధ తీసుకుంటున్నారో వారినే సభ్యులుగా వేయాలని చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబాలీ (ఖమ్మం) :— అధ్యక్షా, నాలుగు డిమాండ్లు మన ముందున్నాయి. సహకార డిమాండుకు సంబంధించి కొన్ని విషయాలు మనవిచేయ దలచినాను. గ్రామీణ పరపతి ఎందుకు పెరగడం లేదనేది ప్రశ్న వేసుకుని చూడ వలసి ఉంది. ముఖ్యమంత్రిగారు దీనికి సమాధానం ఇస్తున్నారు కనుక కొంత పాలసీ మాటరు కూడా ఇన్‌వాల్వ్ అయి ఉంది. గ్రామాలలో విస్తృతంగా ప్రజలకు అందుబాటులోనికి రావడం లేదంటే ప్రధానమైన కారణం భూకేంద్రీకరణ తగ్గక పోవడం. భూసంస్కరణలు నత్తనడక నడుస్తున్నాయనేది మనకు తెలుసు. ఇంత వరకు భూములను తీసుకోడం కాని పంపకం కాని జరుగలేదు. ఈ నత్త నడకను సమీక్ష చేసుకున్నప్పుడు అర్థమయ్యే విషయాలు ఇవన్నీ. భూకేంద్రీకరణ తగ్గించా లంటే వెంటనే పంపకానికి ప్రయత్నం చేయాలి. తరువాత వారికి పరపతి విస్తరించి నట్లయితే వారికిఆర్థిక సహకారం లభించినట్లయితే కాస్తో కూస్తో ఉత్పత్తులు పెరగడానికి వీలు కలుగుతుందని మనవిచేస్తున్నాను. ఇటీవలనే దేశ వ్యాపితంగా రివ్యూ చేసినప్పుడు ప్రపంచ వ్యాపితంగా అనేకమంది శాస్త్రజ్ఞులు ఇది ఒక ప్రధాన కారణంగా చెప్పారు. గ్రామాలపై గుత్తాధిపత్యం చెలాయిస్తూ భూస్వామ్య వర్గాలు, ధనాఢ్య వర్గాలు చేతు లలో పరపతి వ్యవహారం ఉందని వేరుగా చెప్పనవసరం లేదు. ఇప్పటివరకు మన దేశంలో 150 వేల సహకార పరపతి సంఘాలున్నాయి. 1969-75 మధ్య ఇచ్చిన ఋణాలు రు. 700 కోట్ల నుంచి 997 కోట్ల వరకు పెరిగాయి. రెండు కోట్లు మంది ఉండే సభ్యులు 340 లక్షలకు పెరిగారు. ఐతే ఇందులో అప్పులు పొందినవారు 110 లక్షలు మాత్రమే ఉన్నారంటే మొత్తం దేశ జనాభాలో వీరు నామ మాత్రంగానే ఉన్నట్లు కనిపిస్తుంది. గ్రామాలలోని అధిక సంఖ్యాకులైన ప్రజలకు వీటివల్ల ఏ మాత్రం లాభం జరగడంలేదని మనవిచేస్తున్నాను. నేను గ్రుడ్డిగా విమర్శించడం లేదు. ఒకటి రెండు సంవత్సరాలుగా కొద్దో గొప్పో మార్పు వచ్చింది. అత్యవసర పరిస్థితి వచ్చిన తరువాత, బాంకుల జాతీయకరణ వచ్చిన తరువాత, బాంకుల ద్వారా పేదవారికి కాస్తో కూస్తో లాభం చేయడానికి తీసుకునే కార్యక్రమం కొంత అమలు జరి గింది. జరుగవలసింది పూర్తిగా జరగడం లేదు. ధనాఢ్యవర్గాల పెత్తనం రూపు మాపడానికి తగు మోతాదులో కార్యక్రమం జరగడం లేదని మనవిచేస్తున్నాను మన రాష్ట్రంలో 26 జిల్లా కేంద్రాలున్నాయి. గ్రామ స్థాయిలో 15 వేలమంది సహకార

సంఘాలతో ప్రాథమిక సభ్యులుగా ఉన్నారని చెబుతున్నారు. అంటే నాలుగున్నర కోట్ల మంది ప్రజలకు ఏ స్థాయిలో రిప్రజెంట్ చేస్తున్నామో సహకార శాఖ ఎంత నిర్వీర్యమైన ప్రాతిపదికమీద ఉంటున్నదో చెప్పడానికి ఇది తార్కాణం. ఈ వ్యవస్థను రూపుమాపడానికి కావలసిన రాడికల్ ఛేంజి తీసుకురావాలి. ఎంత చెప్పుకున్నా, ముందుకు పోవడానికి రాజకీయ అడ్డంకులు ఏమి ఉన్నాయో అర్థం కావడం లేదు. దీనిని తొలగించివోవడానికి హితవు చెబుతున్నారు కాని ప్రతిఘటించి వెళ్ల లేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వాలున్నాయి అనడంలో సందేహం లేదు మన రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో మినహాయింపు కాదని చెప్పక తప్పదు. 1976 అక్టోబరు అంతం నాటికి ఖరీఫ్ పంటకు ఇచ్చిన లోన్స్ ఐదు కోట్ల రికార్డు స్థాయి చేరుకున్నదని చెప్పారు. ప్రస్తుతం రాబీ కాలంలో 15 కోట్లు మేరకు పెంచినట్లు చెప్పారు. అది మంచిదే. ఇంత చేసినప్పటికి గ్రామీణ ప్రజలకు అవసరమైన దానిలో 30 శాతం మాత్రమే వచ్చింది మిగతా 70 శాతం వడ్డీ వ్యాపారస్థులుగా ఉంటున్న ధనాఢ్య వర్గాల వలయంలోనికి పంపే కార్యక్రమాలుగానే ఉంటున్నాయి. వీటిలో రాడికల్ ఛేంజి ఎంతమాత్రం కనిపించడంలేదని మనవిచేస్తున్నాను. జాతీయం చేయబడిన బాంకులు అదే కాలంలో గ్రామీణ ప్రాంతాలకు ఇచ్చిన అప్పులు 55 కోట్లు వరకు ఉన్నాయని అనవచ్చు. యధార్థమే. కాని 30 శాతం వరకే బెనిఫిట్ అందుతున్నది తప్ప మిగతా 70 శాతానికి పరిష్కారం చూపకుండా వదిలి వేయడం సరైనది కాదు. వారికి పరిష్కారం చూపడంలో ఎంతమాత్రం విళంబన కూడదని మనవిచేస్తున్నాను. జాతీయం చేయబడిన బ్యాంకుల నుండి, సహకార సంఘాల నుండి భూస్వాములు ధనిక వర్గాలు లాభం పొందుతున్నారు. ఇది లేకుండా చేయడానికి ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోవడంలేదు, భూమి కేంద్రీకరణను తగ్గిస్తేనే అది సాధ్యమవుతుంది. అందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసి అమలు జరపాలి. రాజకీయ నిర్ణయాలకు లోబడివుండాలి. రాజకీయ నిర్ణయాలు అమలు చేయడంలో తటపటాయింపులు జరుగుతూవున్నాయి. వాటిని అధిగమించి చేయవలసిన కర్తవ్యం వుంది. సహకార సంఘాలలోవున్న అవినీతి గురించి అనేకసార్లు ఇక్కడ చర్చకు వచ్చింది. దాదాపు రు. 30 నుండి 46 కోట్ల వరకూ దిగమింగిన స్వాములవార్లు వున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రిగారికి అది నేను ఆపాదించను. ఎందుకంటే ఇది ఎప్పుడో గత కాలం నుండి పేరుకుని వుంది. 10 సంవత్సరాల నుండి ఇక్కడ వుంటున్నాము కనుక మాకు ఈ విషయాలు తెలుసు, 30, 40 కోట్లు అవినీతితో దుర్వినియోగంతో తిన్నవారు వున్నారు. ప్రజారాజ్యంగా సుస్థిరరాజ్యంగా చేస్తామని చెబుతున్న మాటలను సార్థకంచేసుకోవాలంటే వాటిని ఎందుకు త్వరగా రికవర్ చేయటానికి పూనుకోవడం లేదని అడుగుతున్నాను. సి. ఐ. డి. అన్నారు. సూపరింటెండెంట్‌ను వేశారు. స్టాఫ్, ఇచ్చారు. ఈ డబ్బును ఎలాగైనా రాబట్టి తీరాలి అనే కృతనిశ్చయం వుంటే తప్ప ఈ డబ్బురాదు. దీనిలో సాధకబాధలు చాలా వున్నాయి. ఈ మిస్ ఎప్రొప్రియేషన్‌లో ఎన్ని మజిలీలు, ఎంత మంది వున్నారు, ఎన్ని రాజకీయాలు వున్నాయి. చెప్పాలంటే చాలా వున్నాయి. చంపదలుచుకుంటే కత్తితో పొడవాల్సిందే కాని కత్తిచూపి చంపుతాము చంపుతాము అని బెదిరిస్తే ప్రయోజనంలేదు. పబ్లిక్ పర్పస్ అనే పేరుతో కొన్నికార్యక్రమాలు ఇప్పుడు అమలు జరపకపోతే ఎప్పుడూచేయ 11.20 p.m.

లేము. 40 కోట్ల రూపాయలు డి. సి. యం. నుండి, సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు నుండి, ఖాది బోర్డు నుండి సొమ్ముతిన్న దొంగలను హంతకులను ఇట్లా వదిలేస్తే ప్రయోజనం వుండదు. ఇటీవల కొన్ని చర్యలు తీసుకున్నారు, దీనిని అవకాశంగా తీసుకుని కొందరు నామినేషన్స్ కోర్సులో వచ్చారు. అవినీతితో, అక్రమంగా ప్రజాధనాన్ని దోచుకుని ఈ సంస్థలద్వారా కోట్లు గడించిన దొంగలను వదలివేయడానికి వీలులేదు. అటువంటి వారిని నామినేట్ చేయడం కూడా సరైనది కాదు. ఇందుకు సరైన సమాధానం మంత్రిగారు ఇవ్వాలి. సహకార సంఘం ద్వారా ఏ వ్యవస్థను బాగుచేయాలని అనుకుంటున్నామో వ్యవస్థకు ఆ సహాయం అందకుండా, ఆ వ్యవస్థ బాగుపడకుండా మధ్య పందికొక్కుల్లాగా హరించే వారిని చూసి చూడకుండా వూరుకుంటే అది ప్రజాద్రోహం అవుతుంది. ఇది రాజకీయ చదరంగం కోసం కాదు. దేశంలో సుస్థిరపాలన, క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ నెలకొల్పుతామన్న ప్రభుత్వ ఆశయం ఆచరణలో ద్యోతకం కావాలి. అందుకు అవసరమైన కార్యక్రమాలను తీసుకోటానికి వెనుకాడ కూడదు. కాని మీరు డిమాండులో చెప్పిన చర్యలు ఇందుకు దోహదం చేయవు, సమస్యలు పరిష్కారం కావు అని మనవి చేస్తున్నాను. అప్పులు ఇస్తున్న పద్ధతి చూస్తే కాస్త లైసెన్ చేశారు. అది ప్రస్తుతదశలో హర్షించవలసిన విషయమే. తెలంగాణా ప్రాంతంలో క్రయవిక్రయాలు పోయిన తరువాత సరళవడ్డీతో రైతులకు సులభంగా అప్పులు దొరుకుతాయని చాలా మంది రైతులు పరపతి సంఘాల చుట్టూ తిరుగుతున్నారు. తాలూకాకు ఒక సూపర్‌వైజర్‌ను వేస్తున్నారు. ఆయన దయాదాక్షిణ్యాలపైన ఆధారపడవలసివస్తున్నది. కేవలం ప్రాథమిక మెంబర్‌షిప్‌ను తేలిక చేసినంతమాత్రాన ప్రయోజనం లేదు. అప్పులు తీసుకొనే ప్రొసీజర్‌ను సులువు చేయాలని మనవిచేస్తున్నాను. సహకార రంగాన్ని గురించి చెప్పాలంటే ఎన్నో వున్నాయి. నిన్న జరిగిన అర్ధగంట చర్చలో ఎన్నోవిషయాలు వచ్చాయి. సహకార రంగాన్ని బాగుచేయకపోతే గ్రామీణ పరపతి సంఘాలకు ఏమాత్రం లాభంలేదు. వీకర్ సెక్షన్‌కు ఏ మాత్రం లాభంలేదు.

ఇక అడవుల గురించి చెప్పాలంటే-అడవులు మనకు జాతీయసంపద. అడవులను రక్షించడం మనందరి కర్తవ్యం. ప్రపంచంలో ఎక్కడ చూసినా అడవులను నిర్లక్ష్యం చేస్తున్న దేశాలులేవు. అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల వెంబడిచూడండి. కెనడా, న్యూజిలాండ్ లలో చూడండి. సైబీరియా ప్రాంతం చూడండి. వారు 7 కోట్ల 50 ఎకరాల అడవులను పోషిస్తున్నారు. అడవులవల్ల ఎన్నో ప్రయోజనాలు వున్నాయి. వర్షాలు కురవటమే గాక, మంచివాతావరణ పరిస్థితులు వుంటాయి. ప్రకృతి సంపద పెరుగుతుంది. వీటిని రక్షించుకోవడం మనందరి కర్తవ్యం. అడవులు అగ్నిప్రమాదానికిలోనైనప్పుడు పూర్తిగా కాలిపోయే ప్రమాదం వుంది. ఈ అడవులు ముఖ్యంగా ఫారెస్టు డిపార్టుమెంటు కంట్రాక్టర్లు పాడు చేస్తున్నారు.

శ్రీ జె. వెంగళరావు :— అందుకే నాలుగు జిల్లాలలో కంట్రాక్టర్లను తీసేశాను.

శ్రీ మహమ్మద్ రజబాలి :— తునికాకు నేషనలైజ్ చేసిన తరువాత పరిస్థితి మనకందరకూ తెలుసు. అడవులవల్ల నిత్య అవసరాల వస్తువులు ఎన్నో

మనకు లభిస్తాయి. ఇండ్లకు అవసరమైన కర్ర వంటచెరకు లభిస్తాయి. వీటిని దొంగతనంగా అమ్ముకుని కోట్ల రూపాయలు గడిస్తున్నారు.

అసలు యీ ఫారెస్టులలో దొంగతనాలకు పొలిటికల్ లీడర్సు కొందరు వెనుక ఉన్నారు. వీరు యీ ఫారెస్టు డిపార్టుమెంటు ఆఫీసర్లతో కొల్యూజన్ అయి ఆస్తులు సంపాదించిన వారున్నారు. ఫారెస్టులలో బంగారం ఆణిముత్యాలు లాంటి సహజ సంపద ఉంది. దానిని దొంగతనముగా చేరవేసుకుంటే అడిగే నాధుడే లేడు. కాబట్టి వీనిని కాపాడవలసిన అవసరము ఉన్నది. అక్కడ ఉన్న అవకతవకలను వెలు వలకు తీసుకురావలసిన అవసరము చాలా ఉన్నది. అడవులను అభివృద్ధి చేయవలసిన అవసరము చాలా ఉన్నది. అక్కడ అడవులలో కొందరు బీద ప్రజానీకము కోయలు, హరిజనులు, గిరిజనులు అన్ని జాతులవారు కూడ ఖాళీగా ఉన్న బంజరు భూములను సాగు చేసుకుంటుంటే వారికి యీ ఫారెస్టు అధికారులు వెడలగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వారిని ఆ బంజరు భూములనుండి తొలగించకుండా కాపాడవలసిన అవసరము ఉన్నదని మనవి చేస్తున్నాను. ఇక ఎలక్షన్ వైఖరిలో సడలింపు లేదు. దీని విషయములో మన మంత్రిగారు ఇబ్రహీం అలీ అన్సారీగారు ఒక సారి స్టే యిస్తారు. మరి అయిదు రోజులు కాకుండానే మరల దానిని వెకేట్ చేస్తూ ఆర్డర్సు యిష్యూ చేస్తారు. ఈ కోయలు దున్నుకునే భూములలో చెట్లు ఉన్నాయి, ఇళ్ళు ఉన్నాయి, చాలా రకాలుగా యీ బంజరు భూములున్నాయి. ఇల్లెందు తాలూకాలో రెండు మూడు విషయాలలో నేను చెప్పాను. స్టే యిచ్చినా, రెండు మూడు రోజుల తరువాత దానిని వెంటనే వెకేట్ చేయడము జరిగింది. అది అన్యాయమని అక్రమ మని లెటరు మినిష్టరుగారికి పంపాను. 11-30 a.m

శ్రీ జె. వెంగళరావు :— మీరు చెప్పారని మినిష్టరుగారు స్టే యిచ్చి ఉంటారు. కాని తరువాత యిది అన్యాయం, అక్రమమని పిటీషన్లు మహాజర్లు పంపడం, పత్రికలలో వేయడము జరిగిన తరువాత మంత్రిగారు స్టేను వెకేట్ చేసి ఉండవచ్చును.

శ్రీ మహమ్మద్ రజబాలి :— సరే పోనీ మల్లెలమడుగు విషయము ఏమంటారు ? అక్కడ ఎపుడయినా యీ వీకర్ సెక్షన్సు దున్నుకుంటున్న భూముల విషయములో ఏపుడయినా ఒక కేసు వస్తే దానిని ఆపివేయడం అవసరం ఉందా ? అట్లాంటి చిన్న విషయాలలో, పేదవారి విషయాలలో మీరు నిర్ణయానికి వస్తే మీరు యీ వీకర్ సెక్షన్సుకు ఎట్లాంటి సెక్యూరిటీ యిస్తారు ?

చిన్నచిన్న విషయాలలో యీ బీద ప్రజానీకాన్ని కాపాడకపోతే వారికి జీవనో పాధి ఎట్లాగ అనేది ఆలోచించాలి. ఇక పాల పరిశ్రమ విషయములో జరుగుతున్న అక్రమాలు చాలా ఉన్నాయి. ఈ అక్రమాలు చాలా ఉన్నాయి. ముఖ్యముగా విజయవాడలో ఉన్న పాల కేంద్రం విషయములో కొన్ని ఆరోపణలు ఉన్నవి. ఆయన చేస్తున్న మాల్ ప్రాక్టీసులు యింతా అంతా కాదు. ఒక లేలాండు లారీ టైర్లు 86,000 రూపాయలు ఖరీదు చేసేటటువంటివి పోయినవి. ఆయన డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ చేయలేదు చేయకుండానే 86,000 రూపాయలు టైర్లు దొంగిలించ

బడినవని చెప్పి పోలీసులచేత వ్రాయించడము జరిగింది. అంటే ఆయన చేసిన దారుణాలకు యిది ఒక్క ఉదాహరణ మాత్రమే. ఇలాంటివారిని డిస్మిస్ చేసి డిపార్టుమెంటులను బాగు చేయాలని కోరుతున్నాను. ఇక మత్స్య పారిశ్రామికుల విషయంలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవారు చాలామందితో రెండు మూడు నెలలు తిన దానికి ఆధారములేనివారు కో-ఆపరేటివ్ సంఘాలలో చేర్చుకోమని అడిగారు. ఈ చేపలు పట్టేవారిలో హరిజనులు, గిరిజనులు, అఖరుకు సాయిబులు కూడా యీ చేపలు పట్టుకోనడము వృత్తిగా పెట్టుకొని జీవనోపాధి చేస్తున్నారు. అటువంటి వారిని అందరినీ యీ మత్స్య పారిశ్రామిక సంఘములలో చేర్చుకోవాలని వారికి తగినటువంటి ఆర్థిక సహాయము అందజేసి వారిని అభివృద్ధిలోనికి తీసుకురావాలని కోరుతున్నాను. వారికి ప్రభుత్వమువారు తగిన రక్షణ కలిగించాలని కోరుతున్నాను. కాని యీ పారిశ్రామిక సంఘాలలో పెద్ద పెద్ద పెట్టుబడిదారులు కూడా చేరి యీ పేద ప్రజానీకానికి ధన సహాయము అందకుండా చేస్తున్నారు. కాబట్టి పరపతి ఉన్నవారినే యీ సంఘములలో చేర్చుకొని ధన సహాయాన్ని అందజేస్తున్నారు. ముఖ్యమంత్రిగారికి, మత్స్య శాఖామాత్యులకు కూడా యీ విషయములు తెలుసు చేపలు పట్టేవారినందరినీ కూడా సంఘాలలో చేర్చుకునేటట్లు చేసి వారికి పెద్ద పెద్ద బోట్లు కాకపోయినా చిన్న చిన్న పడవలు అయినా వారికి అందజేసి వారిని అభివృద్ధిలోనికి తీసుకురావాలని కోరుతున్నాను. వారు అనేక రకాలయిన చేపలు ముద్రాలు, మొదలగునవి యీ బోటుల మీద సముద్రములోకి పోయి పట్టుకుంటారు. తరువాత పెద్ద పెద్ద జలాశయములలో యీ మేలురకము జాతులకు చెందిన చేపలు విత్తనాలు వేసి పెంచుకుంటున్నారు. వాటి రక్షణ విషయములో ప్రభుత్వమువారు తగు రక్షణ కల్పించకపోతే వారు వేసుకున్న వాటికి రక్షణలేక యీ చేపలు ఉత్పత్తి అభివృద్ధికుంటుపడుతున్నది. ఈ జలాశయాలకు రక్షణ విషయములో పంచాయతీ సమితులు సర్పంచ్‌లతో జాగ్రత్తగా చూచుకునేటట్లు చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా యీ కో-ఆపరేటివ్ డిమాండుమీద ఆ శాఖకు సంబంధించిన శ్రీ సుబ్బారావు గారు కొద్దిగా అస్వస్థులుగా ఉన్నందున యీ పద్దుల విషయములో నేను సమాదానము యిస్తే గౌరవ సభ్యులకు సంతృప్తికరముగా ఉంటుందని నేను సమాధానము యిస్తున్నాను. కొంత మంది గౌరవ సభ్యులు ఇండివిడ్యువల్ కేసుల విషయములో మాట్లాడారు. కొంత మంది డి.సి.ఎమ్.ఎస్ గురించి మాట్లాడారు. కొంతమంది మిస్ అప్రాప్రియేషన్ గురించి మాట్లాడారు. కొంత మంది క్రెడిట్ పాలసీ గురించి మాట్లాడారు. ఈ అన్ని విషయాలలో స్థూలముగా యీ నాడు కో-ఆపరేటివ్ విధానము చాలా ప్రముఖపాత్ర వహిస్తోంది. వెనుకటి కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు చరిత్ర వేరు అది పాత చరిత్ర కాని యిప్పుడు యీ కో-ఆపరేటివ్ సంస్థలు దేశముయొక్క అభివృద్ధి కార్యక్రమాలలో ప్రముఖపాత్ర వహించవలసే ఉంది. దేశముయొక్క యీ అత్యవసర పరిస్థితులలో యీ కో-ఆపరేటివ్ సంస్థల పాత్ర చాలా పెరిగింది. దీని మీద నూతన అధ్యాయము ప్రారంభము కాబోతున్నది. మన ప్రధానమంత్రి ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాలలో చాలా భాగం యీ కో-ఆపరేటివ్ సంస్థలమీద అవి బాగా పనిచేయడం మీద ఆధారపడి ఉన్నాయి. అవి బాగా పనిచేయకపోతే ఈ ఆర్థిక కార్యక్రమాలు

విజయవంతంకావు. ఎందుచేతనంటే ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని యీ సంస్థల మూల సిద్ధాంతాలను, మూల సూత్రాలను మార్పులు చేస్తున్నాము. ఈ విషయములో ప్రభుత్వము అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఈ క్రెడిట్ విధానములో ఎవరి విషయాలను వారు చెప్పారు. ఈ క్రెడిట్ విధానము మీద రెండు మూడు రోజులు క్రితము దీని విషయము డిస్కస్ చేసాము. ఆర్థిక మంత్రి కూడా ఉన్నారు. ప్రధాన మంత్రి గారు కూడా ఉన్నారు ఫైనాన్స్ మినిష్టరుగారు ఉన్నారు. మారటోరియం ప్రకటించారు. మీరు అంతా కలసి యిదివరకు మారటోరియం ప్రకటించలేదు. మిగతా రాష్ట్రాలు అన్నీ కూడా ప్రకటించాయి అంటున్నారు. మారటోరియంను ప్రకటించడము అనేది అయిదు నిమిషముల పని. కాని దీనిమీద ప్రత్యామ్నాయ మయిన పరిపాలనా కార్యక్రమాలు చూడుకోవాలి. అలా చేయకపోతే మనీ లెండర్స్ మరల మార్కెటులోనికి వస్తారు. మరల వారు 50 రూపాయలు యిచ్చి 500 రూపాయలకు వ్రాయించుకుంటారు. కాబట్టి యీ బీద ప్రజానీకమునకు సహాయము చేసే విషయములో కొన్ని మార్పులు తీసుకురావలసి ఉంటుంది. మరి రాష్ట్రములో మనకు ఉన్న సర్వే ప్రకారము సుమారు గ్రామీణ ప్రాంతాలలో 450 కోట్ల జనాభా ఉన్నారు. వీరికి అందరికీ పరపతి సౌకర్యాలు కల్పింపవలసి ఉంటుంది. ఈ ఎమర్జన్సీ వచ్చిన తరువాత పరపతి సౌకర్యాలు కలుగజేయడము విషయములో రు. 70 కోట్లు కేటాయించిన కో-ఆపరేటివ్ సెక్టారునుంచి 40, 50 కోట్లు యీ షెడ్యూల్డ్ కమ్యూనిటీ వారికి క్రెడిట్‌గా యివ్వడానికి చూస్తున్నాము. అంటే 1/4 వంతులు జనాభాకు 30 శాతము చొప్పున క్రెడిట్ యిస్తున్నాము అన్నమాట. మిగతా 70 శాతము జనాభాను గాలిలో వదలి పెడుతున్నాము. యీ 70 పర్సెంటు క్రెడిట్ కలిగించండే వుపన్యాసాలు చెబితే లాభం లేదు, మీరు ఏమి

11-40 a. m.

మాట్లాడినారో అంతకంటే గట్టిగా నేను చీఫ్ మినిష్టర్సు కాన్ఫరెన్సులో మాట్లాడాను. రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదు, కేంద్ర ప్రభుత్వం, ఫైనాన్సు డిపార్టుమెంటు. రిజర్వు బ్యాంకు, బ్యాంకింగ్ డిపార్టుమెంటు వీరంతా దీనిలో కలసి కదలకపోతే లాభం లేదనే మాట ప్రధాన మంత్రిగారు అక్కడ చెప్పారు, అందరు కదలాలి, కో ఆపరేటివ్ సెక్టరు ద్వారా, షెడ్యూల్డు బ్యాంక్సు ద్వారా బీదవారికి యింకా ఎక్కువ పరపతి అందజేయాలి. ప్రొడక్షన్ స్కీమ్సును తీసుకురావాలి, వాటి కొరకు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, ప్రధాన మంత్రిగారు దీని గురించి సబ్ కమిటీ వేశారు, పది రోజులలో రిపోర్టు యివ్వాలి, యింకా ఎక్కువ పరపతిని కలుగజేయడానికి పూనుకోవాలని చెప్పిన మాటను మనవిచేస్తున్నాను. రజబ్‌అలీ గారిని ప్రశ్నిస్తున్నాను. ఖమ్మంలో కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకువుంది గత మూడు సంవత్సరాలలో అప్పు ఎంత యిచ్చింది, గత సంవత్సరం అప్పు ఎంతయిచ్చింది, యీ సంవత్సరం ఎంత యిచ్చిందో చెప్పుమనండి, 140 పర్సెంటు యింక్రీజ్ వచ్చింది. దాని వల్ల ఎంతమందికి లాభం కలిగింది, 80 పర్సెంటుకు లాభం కలిగింది చాలా మంది సభ్యులకు తెలుసు నిజంగా షెడ్యూల్డు బ్యాంక్సు-ఆంధ్ర బ్యాంకు మూవ్ అయినవి, వారిలో మార్పు వచ్చింది, పదిమైళ్ళ దూరములోకన్నా ఎక్కువ వెళ్ళి అప్పులు యివ్వలేమని చెబుతున్నారు. అది వారి పాలసీమేటరు అందువల్ల ముఖ్యమంత్రుల సమావేశములో చెప్పాము అవసరమైతే పది మైళ్ళలో యీ బ్యాంకులు

బ్రాంచీలు ఓపెన్ చేయాలి. లీడ్ బ్యాంక్సు అయినా ఓపెన్ చేయాలి అలా పరపతి సౌకర్యాలు కలగజేస్తేనే బీదవారికి ఏదైనా లాభం చేయచేయగలుగుతాము ప్రభుత్వంయిచ్చే కార్యక్రమాలు గాని ప్రధాన మంత్రిగారు తలపెట్టిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు పరచడానికి యిదొక మార్గం అని చెప్పాము. ఆ రకంగా చేయాలి కో ఆప రేటివ్ సెంట్రల్ బ్యాంక్సు బ్రాంచీలు ఓపెన్ చేస్తున్నాయి. బూర్గంపాడు తాలూకాలో మన్ననూరులో బ్రాంచి ఓపెన్‌చేశారు. భద్రాచలములో చేశారు ట్రైబల్ ఏరియాలో చేశారు అయితే కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్సులో డిపాజిట్లు ఎట్రాక్టు చేయవలసిన అవసరం వుంది. వట్టి వుపన్యాసాలుగాకు ఎం. ఎల్. ఏ ల మీద కూడా బాధ్యత వుంది. కోఆపరేటివ్ సెక్టరులో లాంగ్ టర్మ్ షార్టు టర్మ్ లోన్స్ ఒకేచోట నుండి యివ్వాలనే ఆలోచన వుంది. అవసరమైతే రెవిన్యూ ఫిర్కా బ్యాంకుపెట్టి డిపాజిట్సు రేజ్ చేయడానికి ముందుకు రావాలని మనవిచేస్తున్నాను. ప్రతిచోట లాంగ్ టర్మ్ షార్టు టర్మ్‌కు కావలసినటువంటివి పెట్టి రిజర్వు బ్యాంకు సహాయంకూడా తీసుకొని బీదవారికి పరపతి సౌకర్యాలు కల్పించాలి. కేరళ ముఖ్యమంత్రిగారు చెప్పారు ప్రతి చోట నాలుగైదు గ్రామాలకు పయలట్ యూనిటు పెట్టి నాలుగైదు లక్షల డిపాజిట్లు చేస్తూ మిగతా డిపాజిట్లు తీసుకునే ప్రోగ్రాం అక్కడ పెట్టారు మనం కూడా చేయ వలసిన అవసరం వుంది. వూరకనే ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి మీద డిపార్టుమెంటు మీద ఏమి చేస్తున్నారని వుపన్యాసాలు చెబితే లాభంలేదు ప్రతివారు ముందుకు వచ్చి చేయాలి. అప్పుడే యింకా ఎక్కువ క్రెడిటు యివ్వడానికి అవకాశం వుంటుంది. కోఆపరేటివ్ సెక్టరులో పెద్ద మార్పులు తీసుకువచ్చింది మన రాష్ట్రం ఒక్కటే. కోఆపరేటివ్ యాక్టును అమెండు చేసి ప్రతివారికి మెంబర్‌షిప్ అవకాశం కల్పించబడింది. క్రెడిటు 75 పర్సెంటు బలహీన వర్గాలకు అందజేయాలని. మేనేజ్‌మెంటు బోర్డులో 50 పర్సెంటు వారికి వుండాలని ప్రోగ్రెసివ్ యాక్టు చేసింది ఒక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమే ఇతర రాష్ట్రాలు దీనిని పాలో కావాలి, ఇదివరకు కోఆపరేటివ్ సెక్టరుమీద కొంత మందికే గుత్తాధిపత్యం వుండినది, మినిట్ బుక్ ఎవరి చేతిలో వుంటే, శాశ్వతంగా బ్యాంకు గాని ఫెడరేషను గాని వారి చేతిలోనే వుండేది. చాలా మంది నన్ను విమర్శన చేసినవారు వున్నారు. అందరిని తీసివేసి పర్సన్స్ యించార్జిని వేశారని విమర్శన చేసినవారు వున్నారు. అయినా పర్వాలేదు. ఎందుకంటే ఆ ఎలక్షన్స్‌కు వెడితే అదెంత ప్రజాస్వామ్యమో యీ పర్సన్ యించార్జి దానితో పాటు సమానం, యింతకన్న ప్రజాస్వామ్యం లేదనే నమ్మకముతో చేశాను....

శ్రీ సి. వి. కె. రావు :— చాలా బాధ్యత వుంది.

శ్రీ జె. వెంగళరావు :— నేను బాధ్యతతోనే చెబుతున్నాను. కొంత మందికి వీటిలో గుత్తాధిపత్యం వుండి ఎవరిని మెంబర్సుగా చేరనివ్వడం లేదు. దానిలో మార్పు తీసుకు రావలసిందే, ర్యాడికల్ ఛేంజెస్ తీసుకురావలసిందే. నిష్పక్షపాతంగా ఒకసారి ఆలోచన చేయండి. ఎప్పుడు కోఆపరేటివ్ సెక్టరులో ట్రైబల్స్ పది మంది ల్యాండు మార్టిగేజ్ బ్యాంక్సు ప్రెసిడెంట్సుగా ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో వున్నారు ? ఇద్దరు హరిజనులు రెండు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్సు అధ్యక్షులుగా ఎప్పుడు వున్నారు ? యీ పాతిక ముప్పది సంవత్సరాలలో. ఈనాడు ఎంత మంది

బేక్‌వర్డు క్లాసెస్‌కు చెందినవారు కోఆపరేటివ్ సెక్టరులో ఎన్నిసంస్థలకు ప్రెసిడెంట్లుగా వున్నారు. ఈ రకమైన మార్పులు తీసుకు వచ్చి పేద బలహీన వర్గాల వారి చేతుల్లో వాటిని పెట్టకపోతే నడవదని మనవి చేస్తున్నాను. ల్యాండు మార్టిగేజ్ బ్యాంకులకు మహిళలు యిద్దరు ప్రెసిడెంట్సుగా వున్నారు యింకా తీసుకురావలసిన అవసరం వుంది. యిదొక గుడ్ బిగినింగ్, మంచి కోఆపరేటివ్ యాక్టును పాసు చేశాము, యిదివరకు వున్న యాక్టు ప్రకారం మేనేజ్‌మెంటు బోర్డు యిష్టం లేకుండా, రిజిస్ట్రారు ఆర్డరు వేసినా, ఎవరు కూడా మెంబరు కావాలంటే అయ్యేదిగాదు. ఎవరైనా కావాలంటే వాడి తాత తరం అయ్యేదిగాదు. యీ నాడు ఒక దానిలో మెంబరుగా చేరాలంటే ఒక అప్లికేషన్ పెట్టుకుంటే ఆటోమేటిక్‌గా మెంబరు అయి తీరాలి, గుత్తాధిపత్యం పగులగొట్టాలి, అందుకనే ప్రోగ్రెసివ్ యాక్టుపెట్టాము యిదివరకు ఎన్నో లోపాలు వున్నవి. మిస్ ఎప్రోప్రియేషను జరిగిన మాట యదార్థం. చర్య తీసుకోవలసిందే, చాలా కాలంగా పెండింగ్‌లో వున్నవి కొన్ని వున్నవి, ఈ నాడు దేశములో కోఆపరేటివ్ సెక్టరు తప్ప మరొకటి లాభం లేదు, అత్యవసర పరిస్థితి వచ్చింది, ధరలను అదుపులో పెట్టాలి. అవసరమైతే ప్రొక్యూర్‌మెంటు చేయడానికి, పంపిణీ విధానం సక్రమంగా అమలు చేయడానికి, రైతుకు పరపతి సౌకర్యాలు కల్పించడానికి కోఆపరేటివ్ సెక్టరును స్ట్రెంథన్ చేసుకోకపోతే లాభం లేదనే వుద్దేశముతో బేసిక్‌గా బెగిన్ చేశాము. ఎన్నో లోపాలున్నప్పటికి నార్తు యిండియా కంటే సౌత్ ఇండియాలోనే కోఆపరేటివ్ సెక్టరు బాగా నడుస్తుందని చెబుతున్నాను. అయితే వున్న లోపాలను సరిదిద్దుకొని కోఆపరేటివ్ సెక్టరును స్ట్రెంథన్ చేసుకోవలసిన అవసరము వుంది. ఈ కార్యక్రమం చేస్తామని మనవి చేస్తున్నాను. ఎమర్జన్సీ వచ్చిన తరువాత పంచాయతిరాజ్ రజితోత్సవాలు ప్రతి గ్రామములో ఎంతో వుత్సాహంగా జరిగినవి. ఎల్.ఎం,బి,లు బాగా చేశాయనే మాటను మనవి చేస్తున్నాను, చిన్న విషయం చెబితే సరిపోతుంది. యింతవరకు రు. 25 కోట్లు యిచ్చే సెంట్రల్ బ్యాంకు యీ నాడు ఖరీఫ్ రబీ కాంపేన్‌లో రు. 80 కోట్లు క్రిడిటు యిచ్చింది, ఎల్ ఎం బి లు రు. 12 కోట్లు యిదివరకు యిస్తే యీనాడు రు. 26 కోట్లు క్రిడిటు ఇవ్వడం జరిగింది, యింకా ఎక్కువ చేయవలసిన అవసరం ఉంది. ల్యాండు మార్టిగేజ్ అని ఇదివరకు వున్న పేరును అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంకు అని పెట్టాము. యిదివరకు భూమి తాకట్టు పెట్టుకొని అప్పులు ఇవ్వడం తప్ప పని జరగడం లేదనే ఆలోచన వుండేది, యీనాడు భూమి కాదు, పాడి పశువులు కొనుక్కోడానికి, బాతులు పెంచడానికి, ఫిషరీస్ ట్యాంక్స్ కొరకు ఫిష్ బ్రీడింగు కొరకు అనేక కార్యక్రమాలకు అప్పులు యిచ్చే కార్యక్రమం వుంది. ఇదివరకు వున్న యిల్లు తాకట్టు పెట్టుకొని అప్పు తీసుకోవాలనే మూల సిద్ధాంతములో మార్పు తీసుకువచ్చాము, యింకా ఎక్కువ చేయవలసిన అవసరం వుంది, అగ్రికల్చరల్ ప్రొడక్షన్ విషయములో గత రెండు సంవత్సరాలలో మన రాష్ట్రములో కోఆపరేటివ్ సెక్టరులో సెంట్రల్ బ్యాంక్సు ప్రముఖ పాత్ర వహించినది. రైతుకు కావలసిన పరపతిని సమకూర్చిందని చెప్పడానికి సంతోషంగా వుంది, యింకా ఎక్కువ బ్రాంచీలు ఓపెన్ చేయాలి. రూరల్ బ్యాంకు ఓపెన్ చేయాలని నిర్ణయం జరిగింది, నాగార్జునసాగరు ఆయకట్టు డెవలప్‌మెంటు ప్రాంతములో రైతులకు లాభం కలగచేయడానికి 50 బ్రాంచీలను ప్రారంభం

చేయాలని ఆలోచన వుంది, కోఆపరేటివ్ సెక్టరులో డిపాజిట్లు పెరుగలేదు. ప్రభుత్వం కూడా కొంత అశ్రద్ధ చేసింది. అందువల్ల ప్రభుత్వం జి. ఓ. యిష్యూ చేసింది. ప్రభుత్వ సంస్థలు వున్నవి, మార్కెటు కమిటీస్, దేవాలయాలు, ప్రభుత్వ కార్పొరేషన్సు వీటి డిపాజిట్సు కోఆపరేటివ్ సెక్టరు బ్యాంకులలో 30 పర్సెంటు వుండి తీరాలని చెప్పాము, డిపాజిట్సు పెంచితే తప్ప రిజర్వు బ్యాంకు ఋణం యివ్వదు. ఇప్పుడు వారందరు ప్రైవేటు బ్యాంకుల్లో పెడుతున్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డు, ప్రభుత్వం యిచ్చే డబ్బులో 30 పర్సెంటు యిందులో డిపాజిటు చేయాలని నిర్ణయం యిప్పుడు తీసుకుంది. యిప్పుడు పొజిషను బాగా వుంది, యింకా ఎక్కువ క్రెడిటు తెచ్చే అవకాశం వుంది. అలాగే జిల్లాలలో వున్న సెంట్రల్ బ్యాంకుల్లో కూడా మార్కెటు కమిటీలు, దేవాలయాలనుండి కొంత డిపాజిటు చేసి తీరాలని నిర్ణయం తీసుకున్నాం, యీ రకంగా డిపాజిట్లు పెంచాలని నిర్ణయం తీసుకున్నాం. అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంకు గ్రౌండు వాటరు ఎక్స్‌ప్లాయిటేషనకు లిఫ్ట్ యిరిగేషనుకు కావలసిన సహాయం చేయడానికి ముందుకు వస్తున్నది. గ్రౌండు వాటరు గురించి మన వద్ద 10,11 జిల్లాలలో సర్వే చేస్తున్నాం బోర్‌వెల్స్, ఓపెన్‌వెల్స్, త్రవ్వకోడానికి అప్పులు యివ్వడము జరుగుతున్నది. కృష్ణా గోదావరి కెనాల్స్ మీద లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్సు కొరకు కూడా యివ్వడం జరుగుతున్నది. రైతులు 18,19 లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్సు తీసుకుంటే, మిర్యాలగూడ ప్రాంతములో నాగార్జున సాగరు కెనాల్ మీద, వాటికి కూడా ఋణాలు యివ్వడం జరిగింది.

11-50 a.m. మీకు తెలుసు 18, 19 స్కీమ్స్ మిరియాలగూడా ప్రాంతంలో ఉన్న నాగార్జున సాగర్ కెనాల్‌మీద పెడితే వాటికి ఋణాలు ఇవ్వడం జరిగింది. ఇంకా అటువంటి స్కీమ్స్‌ను సపోర్టు చేయాలనే ఉద్దేశ్యం కూడా ఉంది. వెస్టుగోదావరి, కృష్ణాజిల్లా నుంచి వచ్చినవారికి కూడా తెలుసు-అక్కడ కొల్లేరు సరస్సు ఉంది. అక్కడ చాలా కాలంగా ఉన్నటువంటి సంపదను వృధాగా పాడుచేస్తున్నామనే ఉద్దేశ్యంతో అక్కడ నిర్ణయం చేసుకొని సుమారు 80 లక్షల రూపాయలు పెట్టి కొల్లేరులో ఉండే పల్లెకారులకు చెరువులు త్రవ్వడానికి, అక్కడ నివశించే వడ్డేకారులకు ఒక్కొక్క గ్రామములో ఉన్నవారికి 40 యెకరముల భూమిని పట్టాలిచ్చాము. ఆ 40 యకరముల భూమిలో 2 లక్షల రూపాయలు పెట్టి చెరువులు త్రవ్వకోడానికి, 50 వేల రూపాయలు మైన్‌టెనెన్స్ కోసం యిచ్చి ఆ రకంగా 34 చెరువులకు యీ లాండ్ మార్టుగేజ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంకులో అప్పులు యిచ్చాము. ఆ అప్పు ద్వారా ఒక్కొక్క చెరువు వల్ల చేపల మీద లక్ష రూపాయలు ఆదాయం వస్తోంది. ఆ రకమైన స్కీము ప్రకారం నిరుడు సంవత్సరం రెండు చెరువులు పూర్తి అయినాయి. ఈ సంవత్సరం 34 చెరువులు పూర్తి అవుతున్నాయి. ఈ రకమైన అభివృద్ధి కోసం కొల్లేరులో సుమారు ఒక లక్ష యకరముల భూమి ఉంది. ఈ లక్ష యకరములు వృధా కాకుండా అక్కడ పేదవారికి పట్టాలిచ్చి అక్కడ నుంచి ఫిషరీస్ బ్యాంకు డెవలప్ చేయడానికి అక్కడ కొల్లేరులో సుమారు యిప్పటికి 30, 40 వేల బాతులు కో-ఆపరేటివ్ సెక్టారు ద్వారా కొని యివ్వడానికి లోన్స్ యివ్వడం జరిగింది. రెండు లక్షల మందికి, మూడు లక్షల మందికి బాతులు కొని యిస్తే ఎక్కొక్క కుటుంబానికి 50 బాతులు, 100 బాతులు కొని యిస్తే విశరాదాయం ఆ గ్రుడ్లుమీద

నెలకు 300 రూపాయలు వస్తుంది. ఆ రకంగా వారికి ఆదాయం కలుగచేయాలనే ఉద్దేశ్యంతో అప్పుడే ఆ కార్యక్రమం మొదలైంది. మీరందరూ కూడా యీ స్కీమ్స్ చూసి రావాలనే యీ బస్ పాస్‌లు ట్రయిన్ పాస్‌లు యిచ్చాము. ఎందుచేతనంటే వాటిని చూస్తే ప్రభుత్వం యేమి చేస్తుందో అర్థం అవుతుంది. ఊరికే యిక్కడ కూర్చుని విమర్శ చేయడం కాకుండా మీరందరూ కాస్త దయచేసి శ్రమ తీసుకొని యివన్నీ చూసిరమ్మని మనవి చేస్తున్నాను. తమందరికీ తెలుసు యీ లాంగ్‌టరమ్ అండ్ షార్ట్ టరమ్ లోన్స్ మన రాష్ట్రంలో స్మాల్ ఫార్మర్స్ స్కీము, మార్జినల్ ఫారమ్ స్కీము, డ్రౌటు ప్రోన్ యేరియా స్కీము అని సుమారు 16, 17 జిల్లాలలో రాష్ట్రంలో యీ నాడు వ్యాపించి ఉన్నాయి. ఈ స్మాల్ ఫార్మర్స్ స్కీములలో 25 పర్సెంటు మనము సబ్సిడీ యిస్తున్నాము. వాడు బాని ప్రభుత్వకంటే 25 పర్సెంటు గవర్నమెంటు సబ్సిడీ యిచ్చి మిగిలింది 75 పర్సెంటు లాండ్ మార్టుగేజ్ బ్యాంకు ద్వారానో కో-ఆపరేటివ్ సెక్టార్ ద్వారానో యిప్పించి-దీనివల్ల యీ నాడు మన రాష్ట్రంలో సుమారు 40 కోట్ల రూపాయలు యీ రకంగా యీ స్మాల్ ఫార్మర్స్‌కు, మార్జినల్ ఫార్మర్స్‌కు, డ్రౌట్ ప్రోన్ యేరియాసుకు అప్పుగా యివ్వగలిగామని చెబుతున్నాను. దీనిలో లాండ్ మార్టిగేజ్ బాంక్స్, అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సెక్టార్స్ ప్రముఖ పాత్ర వహించినవి. ఇంకా మనము చేయవలసినవి చాలా యెక్కువ ఉన్నాయని మనవి చేస్తున్నాను. దీనిలో కూడా ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటుందని చెబుతున్నాను. ఇప్పుడే చాలా మంది చెప్పారు. ఈ డి.సి ఎమ్.ఎస్.లు యేవో ఏరువుల మీద కోట్ల రూపాయలు తినేశారని ఆరోపణ చేస్తున్నారు. వారందరిని కాంగ్రెసు పార్టీ వారైనా సరే యెవరినీ వదలిపెట్టడానికి వీలులేదు. వారికి ప్రత్యేకమైన పోలీసు సిబ్బందిని కూడా శాంక్షన్ చేయడం జరిగింది. వారందరినీ యెవరైతే తిన్నారో వాళ్లు తిన్నది కక్కేదాక వారి మీద కేసు పెట్టడం జరగుతుంది. వారిని వదలి పెడతామని అనుకోవద్దు. అందులో మొహమాటం లేదని చెబుతున్నాను. మీకు తెలుసు రంగదాస్‌గారు వీకర్ సెక్షన్స్‌కు యివేమీ పని చేయడం లేదని చెప్పినారు. అది పాత కాలం మాట. ఇవి వీకర్ సెక్షన్స్‌కు యెక్కువగా పనిచేస్తోందని మనవి చేస్తున్నాను. యాక్టు కూడా పెట్టాము.

శ్రీ కె. రంగదాస్ :— మా తాలూకాలో డెవలప్‌మెంట్ గురించి మీరు ఎంక్వయిరీ చేయించి చూడండి.......

శ్రీ జె. వెంగళరావు:— మీ టోటి పార్టీ లీడర్స్ ఒక తాలూకా గురించి మాట్లాడుతారా ? రాష్ట్రం అంతా చూసి మాట్లాడాలి కావి ..

శ్రీ కె. రంగదాసు :— నేను ఒక తాలూకాను గురించి ఉదాహరణగా చూపిస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు:— దీనిని కూడా డెవలప్ చేద్దాము. మీరు పార్టీ లీడరు యిండివిడ్యువల్ తాలూకా గురించి మాట్లాడతారా ?

శ్రీ కె. రంగదాస్ :— మీకు స్పెసిఫిక్‌గా చూపించకపోతే అది అబద్ధం అంటారు.

శ్రీ జె. వెంగళరావు:— నేను అబద్ధం అంటానా ? అబద్ధం అనలేదు. మీ తాలూకా గత మూడు సంవత్సరాల కన్న యిప్పుడు మెరుగైంది. మీకు రోడ్డు, వంతెన వచ్చింది. ఇంకా యెన్నో వస్తాయి. ఇదివరకున్న పరిస్థితికి ఒకేసారి మార్పు వస్తుందా ? అట్లా కాకుండా స్టేట్ మార్కెటింగు ఫెడరేషన్‌కు కూడా 1973-74లో 51 లక్షల రూపాయలు లాభం వచ్చింది. నష్టం రాలేదు. అట్లాగే 1974-75లో 21 లక్షల రూపాయలు లాభం వచ్చింది. మిగిలినవి డి.సి.ఎమ్.ఎస్.లు బాగా దివాళా అయిన పరిస్థితిలో ఉన్నాయి. దీనికి బాధ్యులైనవారి మీద చర్య ప్రభుత్వం తీసుకుంటుంది. వారిని వదిలిపెట్టే సమస్య లేదని మనవి చేస్తున్నాను. అట్లాగే యీ సూపర్ బజార్ విషయంలో కూడా చెప్పారు. ఈ సూపర్ బజార్లు ప్రతి హెడ్ క్వార్టర్సులో పెట్టాలనే నిర్ణయం తీసుకున్నాము. మహిళా సూపర్ బజార్లు పెట్టింది కూడా మన రాష్ట్రమే. ఈ మహిళా సూపర్ బజార్లు మొత్తం మన రాష్ట్రంలో 11 పెట్టాము. అవి బాగా నడుస్తున్నాయి. దానికి కేంద్ర ప్రభుత్వం వారు సహాయం చేయడానికి డబ్బు యిచ్చారు. కొంత కేపిటల్ యిన్వెస్టుమెంట్ అది కూడా చేస్తున్నామని మనవి చేస్తున్నాను. టోటల్‌గా సూపర్ బజార్లు అన్ని చోట్ల ఓపెన్ చేయవలసిన అవసరం ఉంది. ఇప్పుడు సుమారు మన రాష్ట్రంలో 162 సూపర్ బజార్లు ఓపెన్ అయి ఉన్నాయి. వీటిని ప్రతి తాలూకాలో ఓపెన్ చేయడానికి ప్రయత్నం జరుగుతోందని చెబుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు:— సూపర్ బజార్లో ఆడవాళ్ళే కొనుక్కోవాలా ?

శ్రీ జె. వెంగళరావు:—మగవాళ్లు కూడా కొనుక్కోవచ్చు. ఆడవాళ్లు లేకుండా మగవాళ్లు యెక్కడనుంచి వచ్చారు ? సి. వి. కె. రావు గారూ .... ఈ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నది యెప్పుడూ బాగా ఉండాలని, మనము యీ సూపర్ బజార్స్ పెట్టి బాగు చేయాలనే ఉద్దేశ్యం. ఈ కో ఆపరేటివ్ సెక్టార్స్ యీ వీకర్ సెక్షన్స్‌కు సహాయం యిస్తున్నారని మీకు తెలుసు. రంగదాసుగారు, తమరు వినాలి. ఈ కో ఆపరేటివ్ సెక్టార్ రిజిస్ట్రారు చేతికి గవర్నమెంటు సంవత్సరానికి సుమారు 70, 80 లక్షల రూ.లు డబ్బుయిచ్చి లారీ కో ఆపరేటివ్స్‌కు, రిక్షాల వారికి, బార్బర్స్‌కు, వాషర్ మన్‌కు యిటువంటి వృత్తులు చేసుకొనేవారికి దీనినుంచి కొని యివ్వాలనే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలు చేశాము. గత సంవత్సరము 75 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాము. రేపు రాబోయే సంవత్సరంలో యింకా యెక్కువ ఖర్చు పెట్టబోతున్నాము. రాబోయే సంవత్సరంలో రిక్షా లైసెన్సులు తీసివేసిన తర్వాత ఒక కోటి రూపాయలైనా సరే ఖర్చుపెట్టి లక్షల మందికి రిక్షాలు కొనిపెట్టాలని యీ కో ఆపరేటివ్ సెక్టార్ నుంచి తీసుకోబోతున్నాము. అది కో ఆపరేటివ్ ద్వారా జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇవన్నీ చాలా చేస్తున్నాము. మీరు స్టేట్ అంతా తిరిగి చూడాలి. మీరు యెక్కడో ఆక్కడ హైదరాబాదు జిల్లా తిరిగి చూసిరండి. హైదరాబాదు జిల్లాల్లో అన్ని జిల్లాలు వికారాబాద్ అన్నీ కూడా చూస్తే కో ఆపరేటివ్ సెక్టార్ నుంచి యెడ్లు బండ్లు, వారికి కావలసినటువంటి పాడి పశువులు కుదిర్చాము. కోళ్ల పరిశ్రమ పెట్టుకోవడం గురించి యిప్పుడే కమలమ్మగారు చెప్పారు. ఆమె అప్పుడు యిక్కడ ఉన్నారో లేరో కాని యీ కోళ్ల పరిశ్రమ పెద్దవాళ్ళ చేతిలో

పోతున్నాయన్నారు. మనము ఊరికే ఉపన్యాసములు చెబుతూ ఉంటే యీ కోళ్ళ పరిశ్రమ పెద్ద వాళ్ళ చేతిలో పోకుండా యేమవుతాయి. మనము కూడా వెళ్ళి అక్కడ చిన్నవాళ్ల చేత ఆ పరిశ్రమ పెట్టించాలి. మీరు వెళ్ళి కృష్ణా జిల్లాలో గుడ్లవల్లేరు అనే గ్రామము చూసిరండి. అక్కడ వాళ్ల కోళ్ల పరిశ్రమ యెట్లా ఉపయోగించుకుంటున్నారో తెలుస్తుంది. ఈనాడు గుడ్లవల్లేరులో 2 లక్షల కోళ్లు ఉన్నాయి. ప్రతిరోజు వారు ఒక లక్ష కోడిగ్రుడ్లు యెగుమతి చేస్తున్నారు. ఒక స్త్రీ 500 రూపాయలు ఐ. ఏ. ఎస్. ఆఫీసరు కన్నా ఎక్కువ సంపాదిస్తోంది. ఇది మనము చేస్తున్నది. దీనికి వెటర్నరీ డిపార్టుమెంటు సహాయం చేస్తుంది. అక్కడ మహబూబ్‌నగర్ జిల్లాలో సుబ్రమణ్యం గారు యెన్ని వేల బర్డ్స్ పెట్టినారో చూడండి— రంగదాస్ గారు. ఆయన ఆ పౌల్‌ట్రీ ఫారమ్ పెట్టడం చూసి ఆ చుట్టుప్రక్కల గ్రామాలలో ఉన్నటువంటి హరిజనులు యెన్ని పౌల్‌ట్రీస్ పెట్టినారో చూడండి. అట్లాగే మీ జిల్లాలో జరిగింది చూడండి. అందువల్ల యీ స్త్రీలు కూడా వృత్తులు చేసుకోవడానికి యీ కార్పొరేషన్ బాగా పని చేస్తోంది. ఇంకా జరగవలసింది చాలా ఉంది. మనము చేసింది తక్కువే. అంతా చేసినారని గర్వంగా చెబుతున్నానని అనుకోవద్దు. ఇంకా చేయవలసింది చాలా ఉంది. దీనికి పరపతి సౌకర్యం కావాలి. దీనికోసం ప్రయత్నం చేస్తున్నాము. మనము పాత విధానాలను మరచిపోయి కోఆపరేటివ్ సెక్టార్‌లో కూర్చుని తినివేసే విధానాలను మరచిపోయి యీ నాడు క్రొత్త అధ్యాయాన్ని ప్రారంభించి బలహీన వర్గాలకు యీ సంస్థ బాగా పనిచేస్తోందని చెప్పడానికి యీ ఉదాహరణ చెప్పాను. అంతేకాని మీకు కోపం వచ్చేట్లుగా చెప్పలేదు. మిసప్రాప్రియేషన్ విషయంలో స్ట్రిక్టుగా యాక్షన్ తీసుకుంటాము. వెంకటరత్నం గారికి తెలుసు గుంటూరులో మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రసిడెంటు మీద క్రిమినల్ కేసు పెట్టాము. ఆ కేసు నడుస్తోంది. ఇప్పుడే రజబాలీగారు అట్లాంటిది గవర్నమెంటు చర్య తీసుకోకూడదా అన్నారు. మనమెట్లా తీసుకుంటాము. దీనికి కోర్టు ఉంది. కోర్టులో కేసు పెట్టాలి. ఆ కోర్టు వారు ఆ కేసు కొట్టేస్తారో శిక్ష వేస్తారో, అది కోర్టు యిష్టం కాని గవర్నమెంటు యిష్టం యెట్లా ఉంది? మాకు ఎంత పట్టుదల ఉన్నా అది కోర్టుమీద ఆధారపడి ఉంటుంది.

ఇప్పుడు యీ లేబర్ కాంట్రాక్టు సొసైటీ మీద, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీము క్రింద కోఆపరేటివ్ సెక్టార్ బాగానే పని చేస్తోంది. మీరు చెప్పినట్లు యింకా ముందు బాగా చేయాలి. నేను చెప్పినట్లు క్రొత్తగా యీ సంస్థలు ప్రతి ఫిర్కాకు కూడా అవసరం. ఒక చిన్న డెవలప్‌మెంట్ బ్యాంకు మాదిరిగా మనము యిచ్చి— వంకా సత్యనారాయణగారు తలచు కుంటే ఒక గంటలో 4 లక్షల రూపాయలు డిపాజిట్ చేయించ గలరు. అందులో అటువంటివి చేసుకుంటూ మనము దానిని బాగుచేయడానికి

మన మీద పెద్ద బాధ్యత ఉంది. అందువల్ల బాగా రిచ్ డిస్ట్రిక్ట్సులో ప్రొడక్షన్ యెక్కువగా ఉన్న జిల్లాలలో ఆ డబ్బును కోఆపరేటివ్ సెక్టారులో డిపాజిట్ స్కీము తీసుకరావాలి. అట్లా తీసుకువస్తే ఆ డిపాజిట్లు పేర మన పేదవాళ్లకు ఆర్థికంగా సహాయం చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తూ మీరు చెప్పిన డిఫెక్ట్సు సరిచేయడానికి ప్రభుత్వం దీనిని ముందుగా పేదవారికి పని చేసే సంస్థగా తయారు చేయడానికి ప్రభుత్వం పట్టుదలగా ఉందని మనవి చేస్తూ యీ కట్ మోషన్సు విత్‌డ్రా చేసుకుంటారని, నేను అంతా బాగా చెప్పిన తర్వాత మీరు దీనిని ప్రెస్ చేయరని తెలుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రంగదాస్ :—డి. సి. ఎమ్. ఎస్. లు ఇంతకు ముందు ఎవరి చేతిలో
12-oo non ఉన్నాయో వారు డబ్బు అక్రమించినప్పుడు తొలగించిన తరువాత యిటువంటి వారిని మళ్ళీ పర్సన్ యిన్‌చార్జెస్ చేయడానికి ఉద్దేశ్యం ఏమిటి? చెడ్డ రికార్డ్సు ఉన్న వారిని పర్సన్ యిన్‌చార్జు చేశారు.

శ్రీ జె. వెంగళరావు :—ఇటువంటివి జరుగుతూ ఉంటే మా దృష్టికి తీసుకు రండి. తీసి వేస్తారు. ఖమ్మంలో జరగ లేదు.

శ్రీ జె. చొక్కారావు :—అధ్యక్షా, వ్యవసాయ పద్దు మీద గౌరవనీయులగు రంగదాస్‌గారు చర్చ ప్రారంభిస్తూ రజబలిగారు ముగించే వరకు కాంగ్రెస్ పక్ష సభ్యులు ప్రతిపక్ష సభ్యులు కూడా మన రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెరిగినదానికి హర్షం వెలిబుచ్చుతూ యిక్కా వ్యవసాయ శాఖ చేయవలసిన మంచి పనులు, ఇంకా ఆ శాఖలో ఏదైనా పొరపాట్లు ఉంటే వాటిని సవరించుకొనేందుకు సలహాలు యిచ్చినందుకు నేను గౌరవ సభ్యులందరికి కృతజ్ఞత తెలుపుతూ వారు యిచ్చిన సలహాలను ప్రభుత్వం మంచి దృక్పథంతో తీసుకొని వ్యవసాయ రంగంలో యింకా ఎక్కువ అభివృద్ధి సాధించడానికి ప్రయత్నం చేస్తుందని నేను మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుంచి 1973–74, 74–75, 75–76 లలో ప్రతి సంవత్సరము కూడ మన ఉత్పత్తులను ఎక్కువగా పెంచుకొని వ్యవసాయ రంగంలో గ్రామీణ ఆర్థిక వనరులను అభివృద్ధి పరచేందుకు దోహదం చేసి ముఖ్యమైన రంగంలో ఉత్పత్తి పెంచే వాతావరణాన్ని కల్గించ గలిగింది. ఇది మన రాష్ట్రంలోనే కాదు, మన రాష్ట్రం గురించి దేశంలో మంచి పేరు ప్రఖ్యాతి సంపాదించుకొనే అవకాశం కలిగిందని మనవి చేస్తున్నాను. 1,2 మాటలలో మనం సాధించిన అభివృద్ధిని మీ ద్వారా మనవి చేయదలచుకొన్నాను. 1973–74లో మనం ఆహార పంటలకు సంబంధించినంతవరకు 86 లక్షల టన్నుల ఉత్పత్తిని మనం సాధించ గలిగాము. గత సంవత్సరంలో రికార్డు స్థాయిని ఉత్పత్తిని సాధించ గలిగినందుకు అప్పుడు ఆనందం కలిగింది. 1974–75లో 91 లక్షల టన్నుల వరకు ఉత్పత్తిని పెంచ గలిగాము. 75–76లో కూడ ఈ ఉత్పత్తి 95 లక్షల టన్నుల వరకు గమ్యానికి చేరుతుందని అంచనా మనకు దృఢంగా కనబడు తున్నది. వచ్చే సంవత్సరం 1976–77లో 100 లక్షల టన్నులు 10 మిలియన్ టన్నులు సాధించుకొనే అవకాశం ఈనాడు మనకు కలగుతున్నది. ఇది పంచవర్ష ప్రణాళిక యొక్క మన టార్గెట్. 1978–79 ముగిసేవరకు మన

టార్గెట్ 95 లక్షల టన్నులు అంటే యిప్పుడే మనం ఆ అయిదవ ప్రణాళికయొక్క టార్గెట్‌ను పూర్తిచేసుకొని యింకా ఎక్కువగా ఉత్పత్తి సాధించే అవకాశం మనకు కలగడం సంతోషించవలసిన విషయం. ఉత్పత్తి పెరిగే విధంగా వాతావరణం కలిగినప్పుడే దీనికి ఫలితాలు వస్తాయి మొదట ఒక వాతావరణం కలిగించాలి. ఆ వాతావరణం కలిగించే కొరకు రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులు పెంచడానికి సంబంధం ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలతో అంటే–నీటి పారుదల శాఖ, సహకార సంఘ శాఖ మొదలైన అన్ని శాఖలలో కో ఆర్డినేషన్ ఏర్పాటు చేసి ప్రతిసారి సీజన్ కన్న ముందు అడ్వాన్స్‌డ్ ప్లాన్‌వేసి నీరు ఎప్పుడు విడవాలి, నీరు ఎట్లా సక్రమంగా వినియోగించాలి అని, ముఖ్యంగా ఎరువులు, విత్తనాలు, రైతులకు కావలసిన యిన్‌పుట్స్ అన్నీ సమయం మీద కలిగించాలి అనే ఆ అడ్వాన్స్‌డ్ ప్లానింగ్ దీనికి దోహదం చేసినది మనం యిన్ని ప్లాన్స్ వేసినా రైతులకు ఉత్సాహం ఉండాలి, ఉత్సాహం ఉన్నప్పుడే దీనికి ఫలితాలు వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ యిన్‌పుట్స్ యివన్నీ సక్రమమైన పద్ధతిలో ఏర్పాటు చేసినప్పుడు. దానిని సద్వినియోగం చేసుకొనడానికి రైతాంగం ముందుకువచ్చి నడుం కట్టుకొన్న దానివల్లనే గత మూడు సంవత్సరాలుగా వాతావరణం ఎంత తలక్రిందులు చేసినా కొన్ని యిబ్బందులు కలిగించే పరిస్థితులు ఏర్పడినా దానిని ఎదుర్కొని ఉత్పత్తిని ఎక్కువగా మనం సాధించగలిగాము. మొట్టమొదటగా క్రెడిట్ విషయంలో ముఖ్యంగా కో ఆపరేషన్ గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఈ సంవత్సరం షార్టుటరమ్, లాంగ్ టరమ్, లాంగ్ టరమ్ లోన్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ద్వారా 80 లక్షలు యివ్వగలిగినాము అని చెప్పారు. మన డిపార్టుమెంట్ కేంద్ర ప్రభుత్వం నుంచి షార్టు టరమ్ లోన్ రు. 16 కోట్లు తీసుకొన్నదే గాదు. రు. 5 కోట్ల మన దగ్గరఉన్న ఎరువులు యివ్వాలనే దానిమీద కూడ. ఈ రు. 21 కోట్లే కాకుండా షెడ్యూల్ బ్యాంక్ కాకుండా రు. 80 కోట్లు ఈరకంగా సహకార సంఘాల ద్వారా యివ్వడం జరిగింది. ఇది వచ్చే సంవత్సరం రు. 100 కోట్లకు మించాలి అనే దృక్పధంగా ఈ షార్టుటరమ్ లోన్స్ విషయంలో ధ్యేయంగా పెట్టుకొన్నామని మనవిచేస్తున్నాము. 1976-77 లో క్రెడిట్ సమయం మీద అందే కొంత చేయాలి అని అనుకొన్నాము. గత సంవత్సరాల కన్న ఈ సంవత్సరంలో కో ఆపరేటివ్ రంగంలో గాని, షార్టుటరమ్ క్రెడిట్ గాని చాల అడ్వాన్స్‌డ్‌గా అన్ని జిల్లాలకు యివ్వడం, రబీ పంటకు రెండువ పంటకు–సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ అక్కడక్కడ కొన్ని జిల్లాలలో ఆలస్యం జరగడం, వెంటనే దానికి ఎంత శ్రద్ధ తీసుకోవాలో అంత శ్రద్ధ తీసుకోవడం జరిగింది గాని సమయంమీద జరగలేదనే మాటకు తావులేదు. అక్కడక్కడ లోపాలు ఉంటే ఉండవచ్చు. అట్లాగే ఎరువుల విషయం చూస్తున్నాము. ఎరువుల విషయంలో 12-10 p.m. కూడ 1973-74 లో 4.59 లక్షల టన్నుల నైట్రోజన్ ఎరువులు వినియోగించు కున్నాము: 1974-75లో 1.89 లక్షల టన్నులు వినియోగించుకున్నాం. 1975-76లో 2,5 లక్షల టన్నులు వినియోగించుకున్నాం. 1973-74 కంటే ఈ సంవత్సరం, అంటే 1975-76 లో 64 శాతం ఎక్కువగా పెరిగింది. గత సంవత్సరం ఎక్కువగా పెరిగింది గత సంవత్సరం 1974-75 లో ఎరువుల కొరత లేదు.

ప్రతి రైతుకు ఎరువులు దొరికాయి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 33 శాతం ఎరువుల వినియోగం ఎక్కువ చేసుకోగలిగాము. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ధరలు విపరీతంగా పెరిగి రైతులపై చాలా భారం పడిన మీదట కొంత వ్యవసాయోత్పత్తి దెబ్బ తిన్నది. మనమే కాదు, ఇతర రాష్ట్రాల వారు కూడా ఒప్పుకుంటున్న విషయం. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం వారు ఈ మధ్య కొంత ధరలు తగ్గించారు. ఇంకా ఎక్కువగా తగ్గించాలని కేంద్ర వ్యవసాయ మంత్రిగారు పార్లమెంటులో స్టేటుమెంటు ఇచ్చి కమిటీ ఏర్పాటు చేశారు. ఇంకా తగ్గించాలి. లేకపోతే అధికోత్పత్తికి ఏర్పడిన మంచి వాతావరణం చెడిపోయి చాలా నష్టం వస్తుంది. ఈ విధంగా ధరలు పెరగడం వల్ల దేశంలో అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువగా ఎరువులు కన్‌స్యూమ్ చేసే పంజాబు, హర్యానాలలో గత సంవత్సరం కంటే ఎరువుల వాడకం తగ్గింది మనరాష్ట్రంలోమాత్రం ఎడ్వాన్స్ ప్లానింగ్‌వల్ల చిన్న రైతులు ఎక్కువఉత్పత్తి చేయడానికి మనం తీసుకున్న కార్యక్రమాల ఫలితంగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 33 శాతం ఎరువుల వినియోగం అధికం చేసుకోగలిగాము. అంటే ఎరువుల ధరల పెరుగుదల ప్రభావం మనమీద పడలేదని కాదు. తప్పకుండా పడింది. ఐతే మన ప్రభుత్వం ఎక్కువగా విపరీతంగా ఎరువులు వాడడం కాక తక్కువ ఎరువులు వాడి ఎక్కువ దిగుబడి చేయాలనే బెస్టు మేనేజిమెంటు పద్ధతుల ద్వారా రెండు సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్న విధానం వల్ల జిల్లాలలో పంచాయతీ సమితులలో డిమాన్‌స్ట్రేషన్ చేసినందువల్ల తక్కువ ఎరువులు వాడి ఎక్కువ ఉత్పత్తి చేసే అవకాశానికి కొంతవరకు దోహదం చేయగలిగాము. ఇంకా ఎక్కువగా కేంద్రీకరించ వలసిన అవసరం వుంది ఇంకా ఎక్కువ ఎరువు అనేది కాదు సూత్రప్రాయంగా చూస్తే ఒకరూపాయి ఎరువు వాడితే రెండున్నర రూపాయి లైనా అదనంగా రూపంగా మిగలాలి. ఆ రకంగా మిగలలేకపోతే లాభం లేదు. ఆ దృష్టితో వ్యవసాయ శాఖ మన రాష్ట్రంలో ఎరువుల విషయంలో ప్రయత్నం చేస్తున్నదని మనవి చేస్తున్నాను ఎకరానికి దిగుబడివిషయంలో కూడా మంచి అభివృద్ధిని సాధించాం. 1969–70 లో హెక్టారుకు 1248 కె. జి యావరేజి దిగుబడి ఉంటే ఈ నాడు 1653 కె. జి ల వరకు పెరిగింది అంటే ఐదు సంవత్సరాలలో యావరేజి ఈల్డ్ పర్ హెక్టార్ 33 శాతం పెంచుకోగలిగాము. పంజాబు, హర్యానాలతో మనకంటె ఎక్కువగా ఉన్నప్పటికి గత మూడు నాలుగు సంవత్సరాలుగా లెక్క తీసుకుంటే మన పరిస్థితి చాలా తృప్తికరంగా ఉందని చెప్పవలసి ఉంది. ఇంకా ఎక్కువ ఈల్డ్ సాధించడమనేది మన గమ్యం. కొన్ని పంటలలో బాగా పండడం కాదు. మన రాష్ట్రంలోని విస్తీర్ణం లెక్కలోనికి తీసుకున్నప్పుడు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితం రావాలి అన్నప్పుడు చిన్న కమతాలు వారు ఎక్కువ ఉత్పత్తి సాధించే వాతావరణం వచ్చినప్పుడే యావరేజి ఈల్డ్ ఎక్కువ సాధించగలుగుతాము. దీనిని ఇంకా ఎక్కువగా సాధించాలి అంటే శ్రద్ధతో ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాము ఎరువుల పంపకంలో ఎక్కువగా లోపాలు లేవు. గౌరవ సభ్యులు కూడా ఆ విషయం అంగీకరించారు. పెస్టిసైడ్స్ విషయం చూస్తూనే ఉన్నారు. ఏ జిల్లాలో కూడా స్టాకు లేదనే మాటలేదు. సప్లయి జరగలేదని తంగదాళ్లు గారంటే ఒప్పుకుంటాము. మన బడ్జెటులో లేదు.

ఇంకా సబ్సిడీ ఇవ్వాలి, అందుకు డబ్బు కేటాయించండి అంటే ఆ సూచనను నేను హర్షిస్తాను. ప్రభుత్వ గొడవున్లలో కాని ప్రవేటు డీలర్ల వద్ద కాని పెస్టిసైడ్స్ లేదనేది లేదు. అవసరానికి ముందే ఇవ్వడం జరిగింది

శ్రీ కె. రంగదాసు :— లేదన్న సంగతి మీ దృష్టికి తేవడం తప్పు ఐతే మేము మాట్లాడవలసిన అవసరం లేదు రైతులు బాధ పడుతున్న సంగతి మంత్రి గారికి దృష్టికి తెస్తే అది నిజమేనా అంటే మేము ఎందుకు మాట్లాడాలి ? అది అబద్ధమైతే ఖండించండి. యధార్థం అవునో కాదో పరిశీలన చేయడానికి ఎందుకు ప్రయత్నం చేయరు ?

శ్రీ జె. చొక్కారావు :— తప్పకుండా చేయాలి. జిల్లాలలో నిలవ పెట్టిఉంటే కాదు. గ్రామంలో దొరక్కుండా ఉంటే తప్పకుండా చూడాలి. లోపం సరిదిద్దాలి. మహబూబ్‌నగరు జిల్లాలో రాబీ పంట కంటే ముందే పెస్టిసైడ్స్ విషయమై ఎడ్వాన్స్ ప్లానింగ్ జరుగుతోంది. రెండు సార్లు రాబీ కాంపేన్‌కు నేను వెళ్లాను. శాసన సభ్యులు కూడా చాలామంది ఉన్నారు. ప్రారంభించకముందే ఎంత పెస్టిసైడ్స్ అవసరమో రివ్యూ చేశాను. కాగితాల మీద నడవడం కాదు. వ్యవసాయ శాఖ సెక్రటరీ నెలకు నాలుగు జిల్లాలు వెళ్లి చూసి వస్తున్నాడు ఫైల్సు మీద డైరక్షన్స్ ఇవ్వడం కాదు. ఇంకా దీనిని ఇంప్రూవ్ చేయాలి సబ్సిడీ ఇవ్వడం అవసరమా అనేది చూడవలసి ఉంది. దైవానుగ్రహం వల్ల ఈ సంవత్సరం తూర్పు గోదావరి జిల్లాలో దోమ కాటు వచ్చిందని ప్రభాకరరావుగారు అన్నారు. పంట ఎక్కువగా పండి ఎక్కువ గుంభనంగా ఉంటే గాడ్పు కూడా పోలేని పరిస్థితి వచ్చినప్పుడు దోమ రావచ్చును. అది వచ్చిన తరువాత అరికట్టడం చాలా కష్టం. గత సంవత్సరం కొన్ని గ్రామాలలో వచ్చినప్పుడు జిల్లా కలెక్టర్లు నిద్రపోకుండా రాత్రింబగళ్లు పని చేశారు. ఈ సంవత్సరం ఒక్క జిల్లా ఎడ్మినిస్ట్రేషన్ మీదనే నమ్మకముని మేము కూర్చోలేదు. రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ఎక్స్‌పర్ట్సుతో డైరెక్టరేట్ నుంచి కొంత మందితో వేర్వేరు ప్రాంతాలు వెళ్ళే ఏర్పాటు చేసాం. కలెక్టర్ల మీద బాధ్యత ఉంది. వారిని నమ్మడమే కాకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ మాదిరి రోడ్లు మీదకు వీరందరూ వెళ్ళి—చాలా వరకు చెప్పకుండా వెళ్లి—పరిశీలన చేసి ఏదైనా ఉంటే వెంటనే చర్య తీసుకునే ప్రయత్నం జరుగుతోంది. ఇంత పెద్ద రాష్ట్రంలో అన్ని జిల్లాలలో చేస్తున్న పని చెబుతున్నాను. అక్కడ క్కడ కనబడుతున్న సంగతి ప్రభాకరరావుగారు చెప్పారు. దాని విషయంలో జాగరూకతతోనే ఉన్నాం. ఇంకా జాగరూకత అవసరం అన్న విషయం నేను కూడా సంపూర్ణంగా అంగీకరిస్తున్నాను. వచ్చే నెల మొదటివారంలో పంట రాబోతుంది కనుక ఈ 15 రోజులూ ఇంకా జాగరూకతతో ఉండాలి. డిపార్టుమెంటు జాగ్రత్తగా చూస్తోంది. ప్రభాకరరావుగారు దోమకాటు విషయం చెప్పారు. ఈ విషయంలో మేము ఎంత జాగ్రత్త చూపాలో అంత జాగ్రత్త చూపుతున్నాము. డిపార్టుమెంటు రీ ఆర్గనైజ్ చేస్తున్నాము. ఎరువులు, విత్తనాలు పంపకం వేరు చేసి, ఎక్స్‌టెన్షన్ స్టాఫ్ రైతులకు ఎక్కువ ఉపయోగపడేట్లు చేస్తున్నాము. ఎక్కువ డిపోలు పెట్టి విత్తనాలు గాని, ఎరువులుగాని రైతుకు 12-20 p.m.

అందేటట్లు చేయమని జిల్లా కలెక్టర్లకు అధికారం ఇవ్వడం జరిగింది. స్టాఫ్ తక్కువ ఉన్నా జిల్లా కలెక్టరు మంచి శ్రద్ధ తీసుకుని బాగా నడిపారు. ఆయకట్టు డెవలప్‌మెంటులానూ వాటిలోనూ, వి. ఎల్. డబ్లు సిస్టెమ్‌ను దెన్ చేయాలనికూడా ఆలోచిస్తున్నాము. వెంకట రత్నంగారు, ఫీల్డు అసిస్టెంటు, సబ్ అసిస్టెంటూ వీరిద్దరినీ విలీనం చేయాలని సూచించారు. ప్రభుత్వం దానిని తీవ్రంగానే ఆలోచిస్తోంది. కొద్ది రోజులలోనే అది నిర్ణయం అవుతోంది. మనలందరనూ కలవర పరుస్తున్న గిట్టుబాటు ధర విషయం చాల ముఖ్య సమస్య అయింది. గత సంవత్సరంలో ధరలు విపరీతంగా ఉన్నాయి. ఇప్పుడు కూడా అట్లా ఉండాలని ఊహించడం సరి అయినది కాదు. అంత విపరీత ధరలు మళ్లీ రాకుండా చూడాలి. కాని వ్యవసాయక రంగంలో ధరలు బాగా పడిపోయినాయి. ఇతర ఇండస్ట్రియల్ రంగంలో పడలేదు. అది యదార్థం. వ్యవసాయ రంగానికి కావలిసిన ఇన్‌పుట్స్ ధరలు తగ్గలేదు. ఇవి తగ్గాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆ దృక్పథం తోనే పనిచేస్తోంది. కాని ఈనాడు ఉత్పత్తికి అయ్యే ఖర్చుకూడా రాకపోవచ్చు. ఇది రైతుకు కష్టమయిన సమస్య. ఈ సమస్యను పరిష్కారం చేసేందుకు ప్రొక్యూర్‌మెంటు ధర పెంచవలసిన అవసరం ఉన్నదా లేదా అని కేంద్రప్రభుత్వం పునఃపరిశీలించ వలసిన అవసరం ఉంది. ప్రొక్యూర్‌మెంటు ధర పెంచడం ఒక విషయం. ప్రొక్యూర్‌మెంటు ధరకన్న తగ్గకుండా చూడాలి. వంకా సత్యనారాయణగారు, కుడుపూడి ప్రభాకరరావుగారు గోదావరి జిల్లాలలో క్రొత్తగా వచ్చిన ధాన్యానికి ధర తగ్గుతోంది అన్నారు. ప్రొక్యూర్‌మెంటు ధరకన్నా తగ్గకుండా రైతులకు ఫుడ్ కార్పొరేషన్ ద్వారా ప్రొక్యూర్‌మెంటు చేయించాలి. మిల్లర్లు మధ్య దళారీలు దానిని మధ్యలో కట్ చేయడం జరుగుతోంది. గత సంవత్సరం ఖరీఫ్‌లో అధిక వర్షాలవల్ల ధాన్యం తడిసి కొంత నాణ్యత తగ్గినపుడు కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఎన్నడు ఇవ్వనంత రిలాక్సేషన్ తీసుకు వచ్చాము. రిలాక్సేషన్ తీసుకు వచ్చినా అక్కడక్కడ రైతులకు కొంచెం కట్ చేయడం జరుగుతోంది. దానిని ఫుడ్ కార్పొరేషన్ సీనియర్ ఆఫీసర్లు చాలా జాగ్రత్తగా చూస్తూవున్నారు. ప్రొక్యూర్‌మెంటు ధర రు. 74 ఉంటే ఈ సంవత్సరం మొదటిలో 4, 5 రూపాయలు ప్రొక్యూర్‌మెంటుకన్నా ధర తగ్గింది. నాణ్యంగా లేదు తీసు కోడానికి వీలు లేదు అన్నారు. దానితో ఇంకా ధర తగ్గింది. ఫుడ్ కార్పొ రేషన్ సీనియర్ ఆఫీసర్లు నేనూ జిల్లాలకు వెళ్ళి శాంపుల్సు తీసుకు వచ్చి వాళ్ళ లేబరేటరీలో వాళ్ళను టెస్టు చేయమన్నాను. ఆ టెస్టులో నాణ్యత తక్కువ ఉన్నదని ఇదివరకు చెప్పిన మాట తప్పు అని తేలింది. అవి ఫుడ్ కార్పొరేషన్ క్కొన్న తరువాత కొంత ధర పెరిగింది. ఈ 5, 6 రోజుల నుంచి ప్రొక్యూర్‌మెంటు ధరకన్నా తగుతోంది. కాబట్టి ఫుడ్ కార్పొరేషన్ ఎక్కువగా సెంటర్ను పెట్టాలి. మార్కెటులో కన్స్యూమర్‌కి నాణ్యమైన సరుకు దొరకాలి అనే ఉద్దేశ్యంతో క్వాలిటీ కంట్రోలు ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం రెండవ పంటలో ప్రొక్యూరుమెంటుకి 100 కాదు 1000 సెంటర్సు గాని ఫుడ్ కార్పొరేషన్‌తో పెట్టించడానికి సిద్ధంగా ఉంది. 24 గంటలల్లో మీరు ఎక్కడెక్కడ సెంటర్సు పెట్టమంటే అక్కడ పెట్టడానికి, ధర పడిపోతే మాకు టెలిగ్రామ్ ఇవ్వండి. ఫుడ్ కార్పొరేషన్ మేనేజింగు డైరెక్టర్

మాకు టెలిగ్రామ్ ఇవ్వండి. ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కడికి వెళ్ళి రైతు ఇంటి దగ్గరే తీసుకోమని చెబుతాము. మనము ఈ బాధ్యతలు కొంతవరకు నిర్వహించక పోతే ట్రేడ్ దీనిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తుంది. దానికి శాశ్వతమైన పరిష్కారం ఏమిటంటే మార్కెటింగు మనమే చేసుకోవాలి. మనం సహకారం ఏక్టు అంతా మార్చుకున్నాము. గ్రామంలో ఒక లీడర్‌సిప్ క్రియేటు కావాలి. ఈనాడు గ్రామంలో ఉన్నది అంతా లీడ తనం. ప్రధానమంత్రి చేయదలచిన 20 సూత్రాల కార్యక్రమం అంతా గ్రామాలలోనే. ఈనాడు దేశాన్ని కలవరపరుస్తున్న ఆర్థిక విధానం నుంచి బలహీన వర్గాల సంక్షేమాన్ని తొందరగా సాధించాలి అనేదే ధ్యేయం. గౌరవ సభ్యులను సి. వి. కె. రావు గారిని, సంకుచిత భావం వదలమని ఈ వాతావరణంలో భుజం భుజం కలిపి మనం ఈ ఛాలంజీలు ఎదుర్కోవాలని ప్రత్యేకంగా నేను వారికి మనవి చేస్తూ ఉన్నాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— ప్రొక్యూర్‌మెంటు ధరకి చాల తేడా ఉంటోంది. ఆ తేడా తగ్గించి పండించిన రైతులకు సరియైన ధర రావడానికి ప్రభుత్వం ఏమి చేస్తోంది ?

శ్రీ జె చొక్కారావు :— ఇదివరకు రేషనింగు ఇచ్చేదానికి ఇతర డెఫిసెట్ స్టేట్స్‌కు అవసరమైనదానికి మనం ప్రొక్యూర్ చేశాము. కాని ఈనాడు మనం కేరళకు బియ్యం ఇవ్వాలన్నా వారు తీసుకోవడం లేదు. అందుచేత ఈ వాతావరణాన్ని సద్వినియోగం చేసుకుని ఈ నాడు ఫుడ్ కార్పొరేషన్ భవిష్యత్తు కొరకు బఫర్ స్టాక్స్‌ని నిల్వ చేసుకోవాలి. గ్రామాలలో మార్కెట్ కమిటీలు గాని కోఆపరేటివ్ సొసైటీలు గాని ఏర్పాటుచేసి మధ్య దళారీలను తొలగించి రైతుకు వచ్చే ధర వస్తూ కన్స్యూమర్‌కి ధర పెరగకుండా చూడాలి. మార్జిన్ తగ్గించాలి. నేను నాన్ అఫిషియల్ తీర్మానం వచ్చినప్పుడు కూడా ఈ సభలో మనవి చేశాను. మనం నలుగురం కూర్చుని మార్జిన్ ఎట్లా తగ్గించాలో ఆలోచిద్దామని చెప్పాను. మనం అంతా కలిసి ఈ మార్జిన్ తగ్గించ డానికి ప్రయత్నించాలి. మనందరం కలిపి ఆలోచిస్తే దీనికి మార్గం కనుక్కో గలుగుతాము. దానికి కొంత మేలు చేయగలుగుతాము. ఇప్పుడు మనం ఉత్పత్తి ఎట్లా అయితే పెంచుకున్నామో, దానికి అవసరమైన మార్కెటింగు సంస్థను కూడా మనం అట్లా బాగు చేసుకోవాలి. కోపరేటివ్ సెక్టారులో మార్కెటింగు వ్యవస్థను మనం బాగా ఏర్పాటు చేసుకోవలిసిన అవసరం ఉన్నది. ఏరియా డెవలప్‌మెంటుకి పోచెంపాడులో తీసుకున్న కార్యక్రమంలాగానే నాగార్జున సాగర్ తుంగభద్ర ఏరియాలో కూడా ప్రారంభం చేయబోతున్నాము. వాటర్ మేనేజి మెంటు ద్వారా ఎక్కువగా నీళ్లను ఉపయోగించుకునేట్లుగా కూడా ఆలోచించ బోతున్నాము. స్మాల్ ఫార్మర్స్ డ్రౌట్‌ప్రాన్ ఏరియాల విషయం ముఖ్యమంత్రి గారు చెప్పారు, అండర్ గ్రౌండు వాటరు కూడా ఉంది. ఈ విషయాలు అన్నీ సమన్వయం చేసి ఆలోచించాలి. కడప ప్రాంతంలో ఎక్కడైతే గ్రౌండు వాటర్‌కి వీలున్నదని కనుక్కున్నామో అటువంటి చోట్ల బ్యాంకులుగాని సెంట్రల్ గవర్నమెంటు గాని, స్టేటు గవర్నమెంటుగాని అన్నిటినీ కూడా కోఆర్డినేటు చేసి ఎక్కువగా ఫుడ్ ప్రొడక్షన్ తెచ్చే స్కీములు పెద్ద పెట్టున రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతోంది.

ఆదిలాబాదు లాంటి నీటి వనరులు లేని ప్రాంతాలలోనూ, ప్రతి ఏరియాలోనూ, డ్రై ఫార్మింగులో ప్రొడక్షన్ పెంచాలనే కార్య క్రమాలు చేపడుతున్నాము. వచ్చే ఖరీఫ్ కన్నా ఈసంవత్సరం ఖరీఫ్ కన్నా పెద్ద పెట్టున ఫలితాలు రావాలని ప్రయత్నం చేస్తూఉన్నాము. ధరలు విపరీతంగా పెరిగినందుకు మీకు కోపం ఉంది బయట రైతులకు కోపం ఉంది. దానిని ఈ నాడు పరిష్కారం చేయాలి. మీరు ఆ కోపం మీద వ్యవసాయ డిమాండు నూరు రూపాయలకు తగ్గిస్తామంటే ఎట్లా? ఇది మీరు ఎక్కువగా పెంచి వ్యవసాయశాఖ నుంచి బాగా పటిష్టం చేసి తక్కువ ఖర్చులతో ఎకరానికి దిగుబడి ఎక్కువగా తెచ్చి ఈ చాలెంజిని ఎదుర్కోవాలే గాని దగ్గు పడిశం పట్టిందని ముక్కు కోసుకుంటే ఎట్లా. అందుచేత కట్ మోషన్ ఉప సంహరించుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రంగదాస్ :—మీ ఉపన్యాసానికి ముగ్ధులం అయిపోయాము గాని, ధరలు మీరు ఎట్లాగో స్థిరంగా ఉంచలేరు. అది అయ్యే మాట కాదు. ఎరువుల రేట్లు అయినా తగ్గించి రైతులకు సౌకర్యం చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చాము. న్యాయంగా ఎరువుల ధరలు తగ్గించాలని వాళ్లకు కూడా గట్టిగా చెబుతున్నాము.

శ్రీ డి. వెంకటేశం :—క్రాప్ ఇన్స్యూరెన్సు ప్రపోజల్ ఏమైంది?

శ్రీ జె చొక్కారావు :—డెల్టా ఏరియలో క్రాప్ ఇన్స్యూరెన్సు తెచ్చినా ఒకటే తేకున్నా ఒకటే. దాని అవసరం ఎష్యూర్డు వాటర్ లేక క్రాప్ నమ్మకం లేని చోట. అక్కడ ప్రొడక్షన్ ప్రోగ్రామ్ ఇంప్రూవ్ చేయనిదే ఇది ఇప్పుడు సాధ్యం కాదు దీనిని కేంద్ర ప్రభుత్వమూ రాష్ట్ర ప్రభుత్వమూ కూడా బాగా ఆలోచిస్తున్నాయి. ప్రొడక్షన్ ప్రోగ్రాముని బాగా పెంచి దాని ద్వారా దీనిని తేవాలని దీర్ఘంగా ఆలోచిస్తున్నాము. త్వరగా తేవడం సాధ్యం కాదు.

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు :—ట్రెడిషనల్ వెరైటీసుకి పెట్ట వద్దు. హైబ్రీడ్ వెరైటీస్ కైనా తీసుకు రావడానికి ప్రయత్నం చేయండి. ముఖ్యంగా హైబ్రీడ్ రకాలకు ఎక్కువగా పెస్టు వస్తుంది. దానికైనా ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె చొక్కారావు :—ఈస్టు గోదావరి, వెస్టు గోదావరి జిల్లాలలో వీటికి ఇన్సూరెన్సు పెడితే ప్రీమియమ్సు కట్టరు. 4 సంవత్సరాలకు ఒకసారి ఎక్కడో చెరువు క్రింద పంట పండించే వాడు ప్రీమియమ్ కట్ట మంటే కట్టడు.

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు :— మా రైతులంత సత్యవంతులు అఖండ దేశంలోనే లేరు.

శ్రీ జె. చొక్కారావు :—అక్కడ అంత ఇబ్బంది లేదు. క్రాప్ ఇన్స్యూరెన్సు పెట్టడానికి కొంత కాలం పడుతుంది.

Sri Md. Ibrahimali Ansari :—Sir, I am grateful to the Hon. Members for their valuable suggestions Many of the Hon. Members have suggested to take up plantation on a very large scale. It is really a valuable suggestion. They have realised the importance of Forests in keeping and maintaining the ecological balance and suggested for taking up afforestation; on the other hand some of the

12-50 p.m.

"That the Government be granted a sum not exceeding Rs. 94,85,78,000 under Demand No. XXXIV-Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs. 11,08,43,000 under Demand No. XXXIX-Forests,"

"That the Government be granted a sum not exceeding Rs. 14,31,30,800 under Demand No. XXXIII-Co-operation.

"That the Government be granted a sum not exceeding Rs. 1,98,83,000 under Demand No. XXXVIII-Fisheries"

"That the Government be granted a sum not exceeding Rs. 10,89,96,000 under Demand No. XXXVI-Animal Husbandry."

"That the Government be granted a sum not exceeding Rs. 2,05,74,000 under Demand No. XXXVII-Dairy Development."

The motions were adopted and the Demands were granted.

Mr. Speaker :—Now the House stands adjourned to meet again at 8-30 a.m, tomorrow,

(The House then adjourned to meet again at 8–30 a. m. on 10th March 1976.) 1–30 p.m.